www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 53 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆశ్వీయుజ శుద్ధ నవమి

23-29 అక్టోబర్ 2023

వెల : ₹20/-



అందరికీ
విజయదశమి
శుభాకాంక్షలు...

## అపరాజితా!
## పాహి పాహి..




## హమాస్ దాడితోనైనా
## జిహాద్ ముప్పు అర్థం కావాలి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

75 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# ఇది 'జాగృతి' అమృతోత్సవం



## ఇది 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్ర

- స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర దశాబ్దాల తరువాత ఈ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన పరిణామం- అత్యవసర పరిస్థితి విధింపు (1975).
- మరోసారి ఆర్ఎస్ఎస్‌ను నిషేధించారు. పత్రికలన్నింటికి సంకెళ్లు పడ్డాయి.
- 1948 నాటి పరిస్థితి మరొకసారి వచ్చింది. ఈ నేపథ్యంలో జాగృతి ఏం చేసింది?
- జనతా పార్టీ ఆవిర్భావం దేశ రాజకీయాలను ఎటు మలిచింది?
- బీజేపీ ఆవిర్భావం ఎలా జరిగింది?
- మళ్లీ ఇందిర ఎందుకు గెలిచారు? ఆపరేషన్ బ్లూస్టార్ దేనికి దారి తీసింది?
- ఇందిర హత్యకు దారి తీసిన పరిస్థితులు ఏమిటి?
- రాజీవ్‌గాంధీ నాయకత్వం దేశానికి ఏమిచ్చింది?
- జనతాదళ్, మండల్ కమిషన్, అయోధ్య రథయాత్ర నాటి దేశ పరిస్థితులు ఏమిటి?

## త్వరపడండి!

**2023 నవంబర్ 13-19 దీపావళి ప్రత్యేక సంచికలో!!**

గమనిక : ఈ సంచిక చందాదారులకు విధిగా పంపిస్తాము.


అదనపు కాపీల కోసం పాఠకులు, ఏజెంట్లు అక్టోబర్ 31లోగా జాగృతి కార్యాలయానికి 9959997013 నంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్‌లో సంప్రదించవచ్చు.

**పేజీలు : 250**
**వెల : 125/-**

- ➡ 10 నుంచి 25 కాపీలు ఆర్డరు చేసిన వారికి 30 శాతం
- ➡ 26 నుంచి 99 కాపీలు ఆర్డరు పెట్టుకున్న వారికి 35 శాతం
- ➡ 100, ఆ పైన కాపీలకు 40 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.
- ✿ పార్శిల్ ఖర్చులు అదనం

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.


హిందూ బంధువులందరికి...
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
AMRUTHA
Children's hospital
24 HOURS EMERGENCY SERVICES AVAILABLE
R.T.C. Bus Stand Back Side, R.B. Nagar, Shamshabad, Ranga Reddy Dist. T.S. - 501218.
Contact : 08413-222967 | 78939 00706 | Email: amruthachildrenshospital7@gmail.com


దసరా, దీపావళి శుభాకాంక్షలతో
SAHADEVA REDDY
SWEET & SNACKS - HYDERABAD
Dilsukhnagar : 040 - 40061516, Ganga Theatre Road Gaddiannaram
Ph.No : 040 - 40171516, E-mail : srsweetsonline@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## చందాదారులకు విన్నపం

జాగృతి వారపత్రికలను క్రమంతప్పకుండా అందజేయుటకు తపాలశాఖ వారు ఈ మధ్యనే **'మ్యాగజైన్ పోస్ట్'** అనే పేరుతో **'ట్రాకింగ్ సిస్టం'** ప్రవేశ పెట్టారు. ట్రాకింగ్ ఉంటుంది కాబట్టి పత్రిక తప్పనిసరిగా అందుతుంది. చందాదారునికి పత్రిక పోస్ట్ చేసిన తేదీ, పత్రిక అందజేసిన విషయం ఎస్ఎంఎస్ ద్వారా తపాలా శాఖవారు తెలియజేస్తారు. జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు అదనంగా సంవత్సరానికి **రూ. 624/-** (వారానికి రూ. 12/-) తపాలాశాఖకు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ సదుపాయం పాఠకులు వినియోగించుకోవాలని విన్నపం. అందుకోసం జాగృతి అకౌంట్‌కు అదనంగా రూ. 624/- చెల్లించగలరు. ప్రస్తుత చందా దారులు రాబోయే వారాలకు తగిన మొత్తం (వారానికి రూ. 12/- చొప్పున) పంపిన వివరాలతోపాటు తమ చందా నెంబరు వివరాలు, పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెంబరు తెలుపగలరు. ఈ వివరాలు అందిన 15 రోజుల నుండి **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పత్రిక పంపే ప్రక్రియ మొదలవుతుంది.

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

**మరిన్ని వివరాలకు**

**040-27561453/9959997013** నెంబర్లలో సంప్రదించవచ్చు.

– సర్క్యులేషన్ మేనేజర్

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**చందా పంపవలసిన చిరునామా :**
✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్ **9959991304**


డిజైనర్ : సిహెచ్. కుమార్

ఎంత చిన్న యుద్ధమైనా ఇప్పుడు ప్రపంచ సమస్య. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రపంచం నెత్తిన కొరివిలా మండుతున్నది. ఇప్పుడు ఇజ్రాయెల్, ముస్లిం ఉగ్రవాద సంస్థ హమాస్ మధ్య నెలకొన్న ఘర్షణ యుద్ధ వాతావరణాన్ని తీవ్రం చేసింది. హమాస్ తన సొంత బలంతోనే యుద్ధంలో దిగిందని ఇప్పుడు ఎవరూ భావించరు. ఎన్ని సంస్థలు, దేశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అండదండల నిస్తున్నాయో ఇప్పటికే బయటపడింది. మన ఇరుగుపొరుగు కూడా హమాస్‌నే సమర్ధిస్తున్నాయి. ఈ యుద్ధం ఆగవలసిన అవసరం గురించి ప్రపంచ ప్రజలకి ప్రత్యేకంగా ఎవరూ పాఠాలు చెప్పక్కరలేదు. చిన్నదైనా, పెద్దదైనా యుద్ధం దారుణ అనుభవాలను మిగిల్చేది మాత్రమే. ఇది ఇజ్రాయెల్‌ను సమర్ధించేవారికీ, హమాస్‌ను సమర్ధిస్తున్నవారికీ తెలిసినదే. కానీ మారిన అంతర్జాతీయ పరిస్థితులను గమనించకుండా, స్థానిక రాజకీయాలు, రాజకీయ వైఫల్యాలు, బుజ్జగింపు వంటి నాటు పంథాల ఆధారంగా ఆ యుద్ధం గురించి మాట్లాడడమే హాస్యాస్పదం. ఇప్పుడు భారత ప్రతిపక్షం చేసిన పని ఇదే.

భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటించింది. కానీ విపక్షం ప్రభుత్వ విధానానికి పూర్తి వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్నది. ఈ పనిలో కాంగ్రెస్ ముందు ఉన్నది. దేశంలో కొన్నిచోట్ల పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు కూడా జరుగుతున్నాయి. కానీ ఈ యుద్ధం మొదలుపెట్టినదెవరు? అన్ని నీతిసూత్రాలను, నైతిక విలువలను ధ్వంసం చేసినదెవరు? నిస్సందేహంగా హమాస్. అయినా విపక్షాలు వాస్తవాలు మాట్లాడకుండా హమాస్‌ను సమర్ధిస్తున్నాయి. అందుకు భారత రాజకీయాలలోని బుజ్జగింపు జాడ్యమే కారణం. పాలస్తీనా ప్రజల హక్కులను గౌరవించే విధంగాను, అంతర్జాతీయ చట్టాలకు లోబడి ఉండే విధంగాను ఇజ్రాయెల్ మీద వత్తిడి తేవాలని కొన్ని భారతీయ విపక్షాలు ఎలుగెత్తాయి. కొందరు కేంద్ర మాజీ మంత్రులు, పార్లమెంట్ ప్రస్తుత, మాజీ సభ్యులు కలసి నేరుగా భారత్‌లో పాలస్తీనా రాయబారి అద్నాన్ మహమ్మద్ జబేర్ అబూలాహ్యాజాను ఇటీవల కలసి ఈ

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఆశ్వీయుజ శుద్ధ నవమి**

### లోపలి పేజీలలో...


ముఖపత్ర కథనం
**హమాస్ దాడితోనైనా జిహాద్ ముప్పు అర్థం కావాలి** 6లో



జాతీయం
**పాత కూతకు కొత్త వాత** 12లో



ధారావాహిక నవల
**మహా సంకల్పం**
– పి. చంద్రశేఖర ఆజాద్ 20లో

# జాగృతి

## సంపాదకీయం

మాట చెప్పారు. ఆ ప్రబుద్ధులలో మణిశంకర్ అయ్యర్, శ్రీకాంత్ జెనా, బీఎస్పీ ఎంపీ దానిష్ అలీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝూ, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జావెద్ అలీ, జేడీయూ నేత కేసీ త్యాగి, సీపీఐ నాయకుడు డి. రాజా, సీపీఎం నాయకుడు నీలోత్పల్ బసు, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు షాహిద్ సిద్దికి, సీపీఐ(ఎంఎల్) నాయకుడు దీపాంకర్ భట్టాచార్య ఇంకొందరు కలసి అద్నాన్‌ను పరామర్శించి వచ్చారన్నమాట. గాజాలోని పాలస్తీనా వారి మీద ఇజ్రాయెల్ విచక్షణా రహితంగా బాంబుదాడులు చేయడాన్ని కూడా ఆ బృందం ఖండించిందని వార్త. అది ఒక వర్గం ప్రజల మీద జరిగిన మూకుమ్మడి

# దేశం-విపక్షాలు

హత్యాకాండగానే చూడాలని చెప్పింది. యుద్ధం చేస్తున్న ఇరువర్గాలు తక్షణం శత్రుభావనను వీడి, ఇంకా అమాయక జనం మరణించకుండా, మౌలిక వ్యవస్థలు ధ్వంసం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విపక్ష బృందం ముక్తాయించింది.

మతోన్మాద ఉగ్రవాద సంస్థ హమాస్‌కు పాలస్తీనా దూరంగా జరుగుతున్న క్రమంలో మన విపక్షం ఇలాంటి అడుగు వేయడం ఎలాంటి విజ్ఞత? పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ డబ్ల్యుఏ ఎఫ్ఏకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏమన్నారు? హమాస్ చర్యలు, విధానాలు పాలస్తీనాకు ప్రాతినిధ్యం వహించేవి కావనే చెప్పారు. వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మాదురోతో ఫోన్ ద్వారా చర్చించిన అబ్బాస్ పాలస్తీనా ప్రజలకు ప్రాతినిధ్యం వహించే ఏకైక సంస్థ పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్ఓ) మాత్రమేనని చెప్పినట్టు కూడా ఆ వార్తా సంస్థ తెలియచేసింది. అన్ని విధాల అండగా ఉండే అమెరికా కూడా ఇజ్రాయెల్‌ను ఆచితూచి అడుగు వేయవలసిందనే సూచిస్తున్నది. గాజా మీద ముప్పేట దాడికి ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న సమయంలో, ఆ ప్రాంతాన్ని ఎక్కువ కాలంలో అధీనంలో ఉంచుకునే యోచన మంచిది కాదనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ హితవు చెప్పారు.

ఈ పరిణామంలో గమనించవలసిన అంశం– ఇజ్రాయెల్ సరిహద్దులు దాటి హమాస్ చొరబడిన కొద్దిగంటలలోనే ప్రధాని నెతన్యాహూ, నేషనల్ యూనిటీ పార్టీ నాయకుడు బెంజీ గన్జ్ చరిత్రాత్మక ప్రకటన చేశారు. ఆ ఇద్దరు రాజకీయ శత్రువులు. అయినా తాము అత్యవసరంగా యుద్ధ కాలపు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. హమాస్ దాడికి ముందు క్షణాల వరకు కూడా వారి పార్టీల మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయి. నెతన్యాహూ తీసుకురాదలచిన న్యాయ సంస్కరణలు ఇందుకు కారణం. అయినా తమ దేశంపై శత్రువు యుద్ధం ఆరంభించాడు కాబట్టి ఇజ్రాయెల్ రాజకీయపక్షాలన్నీ తాత్కాలికంగా విభేదాలను పక్కన పెట్టి సమైక్యంగా బయటి శత్రువుతో పోరాటానికి దేశాన్ని సమాయత్తం చేశాయి. ఇక్కడే దేశీయ, జాతీయ ధర్మం కనిపిస్తాయి. కౌరవులతో వైరం వరకు పాండవులు ఐదుగురు. కౌరవులు నూర్గురు. కానీ బయటి శత్రువుతో పోరాడవలసి వస్తే మనం నూట ఐదుమందిమి అని చెబుతాడు ధర్మరాజు. ఇది మహాభారత రచనా కాలానికి చెందిన మాటే కావచ్చు. కానీ ఒక వ్యవస్థ హితాన్ని నిజంగా కాంక్షించే రాజనీతి ఇదే. ఇప్పుడు ఇజ్రాయెల్ రాజకీయ పక్షాలన్నీ అనుసరించిన రాజనీతి ఇదే. ఇలాంటి ఇంగితజ్ఞానం మన విపక్షాలకు లేదు! నిజంగా వాటికి కావలసినది శాంతి కాదు. హమాస్ చేసిన దుండగాలు వారికి తెలియనివా? మొదట యుద్ధం ప్రకటించి, దొంగచాటుగా పసిపిల్లలను కూడా వదలకుండా అకృత్యాలు చేసిన హమాస్ విషయంలో ఆచితూచి వ్యవహరించవద్దా? మన రాజకీయ అనైక్యత ఇరుగు పొరుగుకు ఎలాంటి సంకేతాలు పంపుతుందో కూడా ఊహించని బాధ్యతా రాహిత్యం ఏమిటి? ★



అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**కోణార్క చెప్పిన కథ**

– ఆదిత్య




| | | |
|---|---|---|
| పాత హామీలకు పాతర.. కొత్త హామీలతో ఎర (తెలంగాణ) | – | 14 |
| ఆర్భాటపు జడిలో విద్య మిథ్య (ఆంధ్రప్రదేశ్) | – | 16 |
| పాక్‌ను సలుపుతున్న ఆక్రమిత కశ్మీర్.. (అంతర్జాతీయం) | – | 23 |
| సిక్సర్ల 'శిఖరం' రోహిత్ శర్మ! (క్రీడ) | – | 29 |
| మాటే మంత్రం... పాటే ప్రాణం (మహిళ) | – | 30 |
| ఆర్థిక భద్రతకు పొదుపు పునాది (ఆర్థికం) | – | 34 |
| ఆధ్యాత్మిక, చారిత్రకతల మేళవింపు (పర్యాటకం) | – | 40 |
| దసరా బరిలో నిలిచి గెలిచేదెవరు!? (సినిమా) | – | 43 |

యోమ్ కిప్పర్ యుద్ధం జరిగి ఐదు దశాబ్దాలు పూర్తైన మరురోజు... పవిత్రమైన సించోత్ తోరా ఉత్సవం జరుపుకుంటున్న యూదులపై ఇజ్రాయెల్ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా దాడులు ప్రారంభమయ్యాయి. గాజా నుంచి హమాస్ తీవ్రవాదులు (HAMAS) నీరు, భూమి, వాయుమార్గాల ద్వారా దాడులు ప్రారంభించారు. ఇజ్రాయెల్‌కు దక్షిణ సరిహద్దుల నుంచి చొరబడిన ఈ తీవ్రవాదులు అత్యంత ఘోరమైన దాడిని ప్రారంభించారు. 'ఆపరేషన్ అల్ – అక్సా ఫ్లడ్' పేరుతో ప్రారంభించిన ఈ దాడిలో హమాస్ తీవ్రవాదులు 20 నిమిషాలలో 5000 రాకెట్లు ప్రయోగించారు. అంతకు ముందు ఇజ్రాయెలీ దళాలు అల్ – అక్సా మసీదుపై చేసిన దాడులను గర్హిస్తూ తమ ఆపరేషన్‌కు ఆ పేరు పెట్టారు. రాకెట్లను ప్రయోగించడం వల్ల ఇజ్రాయెలీల దృష్టి మళ్లించి చొరబాటుదారులకు రక్షణ కవచాన్ని అందించింది. అక్టోబర్ 7వ తేదీన సైనికేతర జిహాదీ గ్రూపుల దాడులతో సాల్వో రాకెట్ లాంచర్ నుంచి దూసుకువస్తున్న రాకెట్ల వేగానికి, 90శాతం విజయపు రేటు కలిగి, అత్యాధునికమైనదిగా చెప్పుకునే 'ఐరన్ డోమ్' కూడా బిత్తరపోయింది.



# హమాస్ దాడితోనైనా జిహాద్ ముప్పు అర్థం

దాదాపు బిలియన్ డాలర్ల ఖర్చుతో లెక్కలేనన్ని సెన్సార్లు, కెమేరాలు, భద్రతా విధానాలతో బలోపేతం చేసిన, దుర్భేధ్యమైన సరిహద్దు వెంట రంధ్రాలు చేస్తూ మందలు మందలుగా చొరబాటుదారులు ప్రవేశించారు. ఇజ్రాయెలీ పట్టణాలు, గ్రామాలలోకి ప్రవేశించిన తీవ్రవాదులు అడ్డువచ్చిన వారిని కాల్చి వేస్తూ, ఇల్లిల్లూ శోధించారు. యూదు మహిళలపై అనాగరికమైన దాడులు చేయడమే కాదు, వారి మృతదేహాలను ఊరేగించారు. చంపకుండా వదిలిన పిల్లలు, వృద్ధులు, కొందరు మహిళలను జుత్తు పట్టుకుని ఈడ్చుకువెళ్లి వాహనాలలో వేసుకుని గాజాకు బందీలుగా పట్టుకువెళ్లారు.



సరిహద్దుల ఆవల నుంచి సాగే సంప్రదాయ యుద్ధానికి విరుద్ధంగా, చొరబాటుదారులు ఇజ్రాయెల్ ప్రాంతంలోకి వచ్చి, అనాగరికమైన రీతిలో వందలాది అమాయకులను కాల్చి చంపి అల్లకల్లోలాన్ని సృష్టించారు. దాదాపు 1000 మంది ఉంటారని అంచనా వేస్తున్న చొరబాటుదారులు, పూర్తి స్థాయిలో సాయుధులై జన హననానికి పాల్పడ్డారు. ఈ దాడి మృతుల సంఖ్య యోమ్ కిప్పర్ యుద్ధంలో అత్యంత భీకరమైనదిగా భావించే రోజున జరిగిన ప్రాణనష్టాన్ని మించిపోయాయి. సైనిక శక్తి గురించి, నిఘా సంస్థల గురించి గర్వంగా చెప్పుకునే ఇజ్రాయెలీల మనసుల్లో ముందెన్నడూ ఊహించని, జరగని ఈ ఘటన శాశ్వత ముద్రవేయ నున్నది. నిఘా వైఫల్యం దేశాన్ని ఆ పరిస్థితికి లోను చేసింది.

సంఘర్షణాత్మకతకు తావిచ్చే క్షేత్రంలో, చుట్టూ శత్రువులే ఇరుగు పొరుగున ఉన్న ఇజ్రాయెల్



ం కావాలి

బలమైన నిరోధక యంత్రాంగాలను ఏర్పాటు చేసుకుంది. కానీ, హమాస్ తాజా దాడితో మధ్య ప్రాచ్యంలో అత్యంత శక్తిమంతమైన దేశం ఇజ్రాయెల్ అన్న ప్రతిష్ఠ తీవ్రంగా దెబ్బతిన్నది.

తీవ్రవాదపు జాడలతో నిండిన హమాస్ దాడి, ఈ నాగరిక ప్రపంచంలో చోటు లేని అనాగరిక, బర్బర ముద్రలను వేసింది. ఈ లక్షిత హింస అన్నది 11/9, 26/11 జ్ఞాపకాలను గుర్తు చేశాయి. ముఖ్యంగా వారు దాడి చేసిన పద్ధతి కారణంగా 26/11 అందరికీ గుర్తు వచ్చింది. ఈ రెండు దాడులకూ పాల్పడినవారి లక్ష్యాలు ఒకటే – ప్రజలను భయభ్రాంతులను చేయడం, దేశ భద్రతా వ్యవస్థను తీవ్రంగా దుర్బలం చేయడం, భయాన్ని ప్రేరేపించడం, అస్థిరతను, గందరగోళాన్ని సృష్టించి, తాము బలహీనంగా ఉన్నామనే భావనను ప్రజలలో ఏర్పడేలా చేయడం.

ఈ అంశాలతో పాటుగా, దారుణమైన హమాస్ దాడి, ''ఇంతకు ముందు తాను ఇతరులను తుడిచిపెట్టినట్టే, ఇస్లాం దానిని తుడిచిపెట్టే వరకు ఇజ్రాయెల్ ఉనికిలో ఉంటుంది, ఉండటాన్ని కొనసాగిస్తుంది,'' అన్న వారి పీఠికలో గల ఒప్పందాన్ని పట్టి చూపుతుంది. ఇందుకు, ఆర్టికల్ 15లో, ''ముస్లిం భూభాగాన్ని శత్రువులు ఆక్రమించుకున్న రోజు నుంచీ, జిహాద్ అన్నది ప్రతి ముస్లిం వ్యక్తిగత విధి అవుతుంది,'' అన్న ప్రతిజ్ఞతో



డా. రామహరిత

జిహాదే వారికి మార్గనిర్దేశక శక్తిగా ఉంటుందని ఈ దాడి ద్వారా హమాస్ రుజువు చేసింది.

జిహాద్ విషయంలో ముస్లిం బ్రదర్‌హుడ్ (ఎంబీ) నుంచి పుట్టుకువచ్చిన హమాస్ ప్రతిజ్ఞ, పట్టుదలను చూసి ఆశ్చర్యపోనవసరం లేదు. హమాస్ (HAMAS) అన్నది హర్కత్ ఆల్– ముకావామ ఆల్–ఇస్లామియా అన్న దానికి సంక్షిప్త నామం. మొదటి ఇంతిఫాదా ప్రారంభమైన తర్వాత 1987లో ఎంబీ రాజకీయ అంగంగా గాజాలో అధికారికంగా ఏర్పాటు చేసిన ఇస్లామిక్ ప్రతిఘటన ఉద్యమం ఇది. ఇజ్రాయెల్‌ను హింసాత్మకంగా, తీవ్రంగా ప్రతిఘటించిన పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ (పీఐజే)తో మొదట్లో ఇది పోటీ పడే ప్రయత్నం చేసింది. 1990ల నుంచి హమాస్ సైనిక విభాగం ఇజ్‌ఆల్–దిన్–ఆల్–ఖస్సాం దళాలు గాజా నుంచి ఇజ్రాయిల్‌పై గగనతల దాడులు ప్రారంభించాయి.



‘చొరవలు, శాంతియుత పరిష్కారాలని చెప్పేవి, అంతర్జాతీయ సదస్సులనేవి ఇస్లామిక్ ప్రతిఘటన ఉద్యమ సూత్రాలకు వ్యతిరేకమైనవి. పాలస్తీనాలో ఏదైనా భాగాన్ని అయినా దుర్వినియోగం చేయడం, దూషించడం అంటే అది ఆ భాగంలోని మతానికి వ్యతిరేకంగా ఉద్దేశించినదే. ఇస్లామిక్ ప్రతిఘటన ఉద్యమపు జాతీయవాదం అనేది దాని మతంలోని భాగమే,’ అని చెప్పే తమ చార్టర్‌లోని ఆర్టికల్ 13కు అనుగుణంగా, ఓస్లో ఒప్పందాన్ని తిరస్కరించి, హమాస్ హింసాత్మక పద్ధతులను అనుసరించి, 2000 నుంచి 2005వరకు రెండవ ఇంతిఫాదాకు నాయకత్వం వహించింది.

చర్చలు, రాయితీలు లేదా సర్దుబాట్లు సహా ఎటువంటి శాంతియుత పరిష్కారానికి అవసరమైన ప్రత్యామ్నాయాలన్నింటినీ హమాస్ చార్టర్ ప్రత్యక్షంగా తిరస్కరించి, నిలువరించింది. ఈ క్రమంలో తన ఇష్టానుసారం కాల్పుల విరమణ ఒప్పందాలను హమాస్ ఉల్లంఘించడంలో ఆశ్చర్యం లేదు. శాంతి ఎండమావి అయింది. హమాస్‌కు పాలస్తీనా సమస్య అనేది మతపరమైనది. దానికి కొనసాగింపుగా జిహాద్ అనేది వారి విధి.

2005లో ఇజ్రాయెల్ గాజా పట్టీని ఖాళీ చేసిన తర్వాత, పాలస్తీనా అథారిటీ (పీఏ) శాసనసభలో మెజారిటీ స్థానాలను గెలుచుకుని, 2006నుంచి గాజాలో హమాస్ అధికారికంగా ప్రభుత్వాన్ని ఏర్పరచింది. పిఎల్ఒ (పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌పై ఆధిపత్యం కలిగి ఉండటమే కాక రాజకీయ ప్రత్యర్థి కూడా అయిన నాటి పాలకపార్టీ ఫతా (Fatah) వెస్ట్ బ్యాంకులో ఏకైక శక్తిగా మారింది. ఫతా హింసను పరిత్యజించగా, హమాస్ తిరుగులేని శత్రుత్వ భావన అన్నవి పాలస్తీనా అథారిటీలో చీలికకు దారి తీసి, గాజాను మౌలికంగా తీవ్రవాద కేంద్రంగా మార్చింది.

రాయితీలు తదితరాలు యుద్ధరీతిని, గమనాన్ని మార్చి, కాలక్రమంలో సంఘర్షణలను అణిచి వేయగల సంప్రదాయ యుద్ధానికి వ్యతిరేకంగా జిహాద్ సిద్ధాంతంతో ప్రేరితమైన శత్రుత్వంతో అటువంటి వాటికి ఆస్కారమివ్వదు. సైనికపరంగా ఉన్నతంగా ఉన్న భారతదేశాన్ని అస్థిరం చేసేందుకు సంప్రదాయేతర పద్ధతులను అవలంబిస్తూ పాకిస్తాన్ చేస్తున్న అసమాన జిహాదీ యుద్ధాన్ని 75 సంవత్సరాలుగా భారత్ ఎదుర్కొంటున్నది. ప్రభుత్వ ప్రోత్సాహిత తీవ్రవాదం అన్నది భారత్ పట్ల పాకిస్తాన్ విధానంగా ఉంది. తీవ్రవాదాన్ని పెంచి, పోషించి, తోడ్పడడం ద్వారా పాకిస్తాన్ తీవ్రవాదాన్ని ఆయుధీకరించి, ప్రపంచంలోని అత్యంత బలమైన దేశాలకు వ్యతిరేకంగా కూడా దీనిని ప్రయోగించింది. ఈ సమానం కాని యుద్ధం తమ గడపలోకి వచ్చి, అమాయకుల ప్రాణాలను బలిగొన్న తర్వాత మాత్రమే ప్రపంచం తీవ్రవాదం వల్ల జరిగే నష్టాలకు మేల్కొన్నది.

ప్రత్యర్థులతో పోరాడేందుకు సంప్రదాయేతర వ్యూహాలను, అసమాన యుద్ధతంత్రాల దిశగా ప్రపంచ సంఘర్షణలన్నీ కాలక్రమంలో పరివర్తన చెందుతున్నాయి.

దీనికి సమాంతరంగా, ఈ దేశాలు ఉన్నతస్థాయి ఉదారవాద గ్రూపులతో కలిసి, ‘అణిచివేత సిద్ధాంతాల’ను, ‘బాధిత భావన’కు సంబంధించిన కథనాన్ని ప్రచారం చేసేందుకు వేదికను ఏర్పాటు చేశాయి. తద్వారా ఈ తీవ్రవాద గ్రూపులు, సైన్యాలు చేసే ప్రతి అనాగరిక, హింసాత్మక చర్యలను సమర్ధించడం తేలిక అయింది. ఈ ఉదారవాద అభిప్రాయానికి కట్టుబడి ఉన్న ఏ కథనం, సంవాదాన్ని అయినా రాజకీయంగా సరైనది (పొలిటికల్లీ కరెక్ట్) అనీ, దానిని ప్రశ్నించిన వారిని వివక్ష కల మతోన్మాది అని ముద్ర వేయడం సర్వసాధారణం అయింది. ఇప్పుడు, పరిస్థితి ఏ దశకు వచ్చిందంటే, జిహాదీ తీవ్రవాద కార్యకలాపాలను ఖండించడం కూడా ‘ఇస్లామోఫోబియా’ అయిపోయింది.







ఈ క్రూరమైన, అనాగరికమైన జన హననాన్ని సమర్ధించేందుకు, దానిని సాధారణీకరించేందుకు హార్వార్డ్ విద్యార్థి సంఘాలు హమాస్ దాడికి ఇజ్రాయెలే పూర్తి బాధ్యురాలంటూ పేర్కొన్నాయి. నిజానికి, వేలాదిమంది పాలస్తీనా అనుకూల బృందాలు ఈ దాడులను సమర్ధిస్తూ ప్రపంచంలోని ప్రధాన నగరాలన్నింటిలోనూ ప్రదర్శనలు నిర్వహించడమే కాదు, ఈ పాలస్తీనా అనుకూల మూకలు ‘గ్యాస్ ది జ్యూస్’ (యూదులపై విషవాయువులు ప్రయోగించండి) అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటన సిడ్నీ ఒపెరా హౌజ్ ఎదురుగా జరిగిన ర్యాలీలో చోటు చేసుకుంది. ఏ రకంగా చూసిన ఈ క్రూరత్వమనేది ప్రతిఘటనా? అనే అనుమానం రాకమానదు. ‘అణచివేత’కు గురవుతున్న బాధితులమన్న ఆరోపణలు ఇటువంటి జన హననానికి పాల్పడేందుకు స్వేచ్ఛనిస్తాయా? ఇటువంటి నీచమైన సామ్యాన్ని ప్రతిపాదించడం ద్వారా ఉదారవాదులు కావాలనే ఈ తీవ్రవాద సంస్థల కసాయితనాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తున్నాయి.

ఈ రాక్షసాత్వాన్ని ఎలుగెత్తి చాటాలి. ఇజ్రాయెల్‌పై హమాస్ చేసింది తీవ్రవాద దాడి. తమ దేశంలో 11/9 దాడి అనంతరం యూఎస్ నిర్మొహమాటమైన పద్ధతిని అనుసరించి, తీవ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయంగా యుద్ధాన్ని ప్రారంభించినట్టు, ఇజ్రాయెల్‌కు కూడా తనను తాను పరిరక్షించుకునే హక్కు ఉంది. అంతిమంగా, ఐఎస్ఐఎస్– జిహాదీ జాన్ హత్యలను గుర్తు చేస్తూ ‘ముందస్తు హెచ్చరికలు లేకుండా మా ప్రజలను లక్ష్యంగా చేసుకున్న ప్రతిసారీ, మేం బందీలుగా చేసుకున్న పౌరులలో ఒక మరణానికి దారితీస్తుంది’ అంటూ అల్–కస్సాం బృందం ప్రకటించడం హమాస్ జిహాదీ సిద్ధాంతం పట్ల ఎటువంటి




సందేహాలూ లేకుండా చేసింది. హమాస్ దాడి నుంచి ప్రపంచం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. ప్రజాస్వామ్య దేశాలలో నెమ్మదిగా స్థావరాలను ఏర్పరచుకుంటున్న జిహాదీ ఇస్లామ్ పట్ల దేశాలు తమ అలక్ష్య ధోరణిని, వైఖరిని అవలంబించడం మానుకోవలసి ఉంటుంది. ఇజ్రాయెల్‌కు ప్రధాని మోదీ ప్రకటించిన విస్పష్టమైన మద్దతు కొంత కలవరాన్ని కలిగించినా, దీనికి కారణం భారత్ తీవ్రవాదం పట్ల అవలంబిస్తున్న జీరో-టాలరెన్స్ విధానమే. అన్ని రూపాల్లోని, వ్యక్తీకరణలలోని తీవ్రవాదాన్ని భారత్ నిస్సంశయంగా, బలంగా ఖండిస్తుంది అంటూ మోదీ ఇచ్చిన ప్రకటన ఉగ్రవాద నిర్మూలనకు భారత్ నిబద్ధతను ప్రతిధ్వనింపచేస్తుంది.

తీవ్రవాద సమస్య అన్నది భారత్, ప్రపంచ అజెండా. ఇజ్రాయెల్‌కు భారత్ సంఘీభావం అన్నది పాశ్చాత్య దేశాలతో పరివేష్టితమై, గ్లోబల్ సౌత్‌లోని దేశాలకు అనుగుణంగా లేనప్పటికీ (ఒక నిపుణుడు వ్యాఖ్యానించినట్టుగా), భారత అంతర్జాతీయ ప్రయోజనాలకు అత్యవసరం. భారత్, ఇజ్రాయెల్ ఒకేరకమైన ముప్పులను ఎదుర్కొంటున్నాయి. మోదీ ప్రకటన ఏ గ్రూపు, సంస్థ తమను లక్ష్యంగా చేసుకున్నప్పుడు, తనను తాను కాపాడుకునే హక్కు భారత్‌కు ఉందని పరోక్షంగా నొక్కి చెప్తుంది. ఈ నిరంతర బాధిత కథనాన్ని గురించి, దేశాలను అస్థిరం చేస్తామని బెదిరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం వ్యాపిస్తున్న ఇస్లామిక్ మతతత్వం గురించి బహిరంగంగా మాట్లాడేలా ఈ దాడులు ఉపయోగపడాలి.

21వ శతాబ్దపు నాగరిక ప్రపంచం దీర్ఘకాలిక వివాదాలను, శత్రుత్వాలను పరిష్కరించేందుకు అవసరమైన వ్యవస్థాగత యంత్రాంగాలను కలిగి ఉంది. కాలం చెల్లిన 7వ శతాబ్దపు రాజకీయ- సైనిక సంస్థతో వాటికి పరిష్కారాలను వెతకాలనుకోవడం అమానుషం. ★

# రబ్బీలపైన అరబ్బీల మెరుపుదాడి

**గాజా సరిహద్దు దాటి హమాస్ చేసిన మెరుపుదాడి అమానుష క్రూర చర్యగా చరిత్రలో నిలిచిపోతుంది. ఇది యూదుల పర్వదినాన (అక్టోబర్ 7, 23) జరగడం దారుణం. యూదులు, ముస్లింలు ఒకే తండ్రితో, ఇద్దరు తల్లులకు కలిగిన సంతానం. వీటికి 'అబ్రహామిక్' మతాలని పేరు. కాలక్రమేణా ఏసుక్రీస్తును శిలువ వేసిన కారణంగా, క్రైస్తవ సమాజం కూడా యూదులపైన పగబట్టింది. జన్మతః క్రీస్తు యూదుడేనన్న విషయం మరుగున పడింది. జెరూసలెమ్ పట్టణం ఈనాటికి, బహుశ, ఇకపైన కూడా క్రైస్తవుల పుణ్యక్షేత్రమే. క్రీస్తు పుట్టింది ఆ నగరంలోనే. పగబట్టిన వైరివర్గాలు యూదులను చెల్లాచెదురు చేశాయి. విడిపోయిన యూదులు దేశదేశాలలో తలదాచుకున్నారు. జర్మనీ, ఫ్రాన్స్, యు.కె.లాంటి దేశాలకు సామూహికంగా వలసపోయారు. హిట్లర్ నాయకత్వంలో యూదులకు నిలువ నీడలేకపోయింది.**

ఎన్నో కష్టనష్టాల పాలైన యూదులు తమను తాము కూడగట్టుకుని ఇజ్రాయెల్ తమ దేశంగా ప్రకటించారు. అమెరికా, భారత్‌లాంటి ప్రజాస్వామ్యాలు ఇజ్రాయెల్ ఉనికిని సమర్థించాయి. ఆర్థికంగా, ఇజ్రాయెల్ ప్రగతికి చేయూతనిచ్చి, ఆధునిక అణ్వాయుధాలు చేకూర్చి వారికి పెద్దన్నగా అమెరికా పేరు మోసింది. ఇది ఇస్లామిక్ దేశాలకు, మిగతా దేశాలకు కంటకప్రాయం అయింది. పడమట సూర్యాస్తమయం పశ్చిమ ఆసియాను ప్రభావితం చేస్తున్నట్టు కనిపిస్తున్నది.

ప్రపంచవ్యాప్తంగా హింసకు గురి అయిన యూదులు పాలస్తీనాకు వచ్చి తలదాచుకున్నారు. ఈజిప్టు మొదలు ఇరాన్ దాకా విస్తరించిన భూభాగాన్ని మధ్యాసియా అంటారు. ఇది దాదాపు ఇస్లామిక్ దేశాల సమాహారం. ఈ నరమేధంలో రెండు దేశాల హస్తం ఉన్నదని తెల్లం అవుతున్నది. ఇరాన్ హమాస్ దాడిని బాహాటంగా సమర్థించింది. ఈజిప్టులో ఇద్దరు ఇజ్రాయెలీలను కాల్చి





దసరా, దీపావళి
శుభాకాంక్షలతో...
శ్రీమతి & శ్రీ చింతల అరుణ - సురేందర్ యాదవ్
నాగోల్ డివిజన్ కార్పొరేటర్
బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి




సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థ సాధకే,
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణీ నమోస్తుతే..
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు..
YouTube
MONEY MANTAN TV
(BHAGYA LAXMI MEDIA'S HOUSE)
MODI - Model for
Discipline, Dedication, Development
K. HANMANDLOO
B.Com, L.L.B., F.C.A
Ex. Convencer, TS BJP Investors Cell
e-mail: hanmandlook@gmail.com

చంపారు. యుద్ధం రణరంగానికే పరిమితం కాదని, ఇంటా బయట అన్ని కోణాల నుంచి చూడాలని, శాంతియుత సామాజిక జీవనం అందువల్ల అస్తవ్యస్థం కాక తప్పదని అంటారు.

లెబెనాన్, కటార్ లాంటి దేశాలు చేయి వేస్తున్నాయంటే, ఈ దాడి వెనుక పెద్ద కుట్ర ఉన్నదని, 2014 నుంచి మొదలైన ఈ అంతర్జాతీయ కుట్రను ఇజ్రాయెల్ నిఘావర్గం మొసాద్ ఎందుకు పసిగట్టలేదన్న ప్రశ్న బయలుదేరింది. ఎంతటి వారికైనా కనురెప్పవాలడం, పగవారు కనుగప్పి రావడం తప్పదు. దొంగ చాటుగా చొరబడి పసికందుల గొంతుకలు కోయడం, స్త్రీలను మానభంగం చేయడం వంటి యుద్ధనేరాలకు ఎప్పటికైనా మూల్యం చెల్లించవలసిందే. చివరికి ఈ యుద్ధం ఎలా పరిణమిస్తుందో వేచిచూడవలసిందే.

గాజా సరిహద్దులోనిది భారత్–పాకిస్తాన్ వివాదం లాంటిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. 1945లో ఐక్యరాజ్య సంస్థ (యు.ఎన్) ఓ పద్ధతి ప్రకారం ఇజ్రాయెల్– పాలస్తీనా సమస్యను విభజన రేఖ ద్వారా పరిష్కరించింది. ఎంత కట్టుదిట్టంగా పరిష్కరించినా నూటికి నూరు శాతం హంసలా పాలు, నీరు వేరు చేయడం కుదరదు. ఉభయులూ ఎంతో కొంత సర్దుబాటు చేసుకోక తప్పదు. అంతర్జాతీయ సంస్థ తీర్పును ఇజ్రాయెల్ అంగీకరించినా, పాలస్తీనా ఒప్పుకోలేదు. ఇది హమాస్ ద్వారా దౌర్జన్యంగా జరుగుతున్న దాడి అని తెలుస్తూనే ఉన్నది. ఎడారిలో నీళ్లు దొరకకపోయినా, ఇరాన్‌లాంటి దేశాలు ఇసుకలో తైలంతీసి డాలర్లు పండిస్తున్నాయి. మధ్యయుగ మనస్తత్వంతో పాత కక్షలకు, రక్తపాతాలకు, జీవం పోస్తున్నాయి. ప్రస్తుతం ఎదురైన గడ్డు సమస్యకు స్వస్తి చెప్పకపోతే మూడవ ప్రపంచ యుద్ధం జరగవచ్చు. ప్రపంచశాంతిని కోరే ప్రజాభ్యుదయ, ప్రజాస్వామ్య దేశాలు ముందుకు వచ్చి ప్రళయాంతకం అయిన అణు ఆయుధాల ప్రయోగాన్ని ఆపు చేయాలి. గీత దాటిన హమాస్‌కు గుణపాఠం నేర్పాలి.

ఇజ్రాయెల్ సైన్యం (ఐ.ఆర్.ఐ), అక్టోబర్ 15 నాటికి కూడా కాల్పులు సాగిస్తున్న హమాస్ ఉగ్రవాదులను ఏరిపారవేయడానికి మరిన్ని చర్యలు చేబట్టింది. 'శత్రువులు ఇంకా తిష్టవేసి ఉన్నారు' అంటూ ఇజ్రాయెల్ సైనిక అధికారి, డెనియర్ హగరి అధికారికంగా ప్రకటించాడు. గాజాలో ఎనిమిది వందల ఉగ్రవాద శిబిరాలను సైన్యం ధ్వంసం చేశామని పాత్రికేయ సమావేశానికి భోగట్టా అందజేశారు. ప్రధానమంత్రి నెతన్యాహు సైన్యానికి పూర్తి



ఉగ్రవాదులు బంధించిన పౌరులలో అమెరికన్లూ ఉన్నారని వ్యూహరచన వ్యవహారాల మంత్రి రాన్ థెర్మర్ అన్నాడు. ఈ భయంకరమైన ఉగ్రదాడిలో ఎందరు సమిధలయ్యారో, సమాధయ్యారో తొందరగా తెలుస్తాం అని ముక్తాయింపు పలికాడు. ఫ్రాన్స్‌లో దాదాపు ఐదు లక్షల మంది యూదులు ఉన్నారు. ఈ సంఘర్షణ "అంతర్జాతీయ" సమరం కావచ్చునని భాయభ్రాతులకు గురవుతున్నారు.

స్వాతంత్ర్యం ఇచ్చారని కూడా డేనియల్ చెప్పాడు.

ఉగ్రవాదులు బంధించిన పౌరులలో అమెరికన్లూ ఉన్నారని వ్యూహరచన వ్యవహారాల మంత్రి రాన్ థెర్మర్ అన్నాడు. ఈ భయంకరమైన ఉగ్రదాడిలో ఎందరు సమిధలయ్యారో, సమాధయ్యారో తొందరగా తెలుస్తాం అని ముక్తాయింపు పలికాడు. ఫ్రాన్స్‌లో దాదాపు ఐదు లక్షల మంది యూదులు ఉన్నారు. ఈ సంఘర్షణ "అంతర్జాతీయ" సమరం కావచ్చునని భాయభ్రాతులకు గురవుతున్నారు. ఇజ్రాయిల్, యు.ఎస్‌ల తర్వాత ఐరోపాలో ఎక్కువ సంఖ్యలో యూదు జనాభా ఉన్నది ఫ్రాన్స్‌లోనే. అక్కడే దాదాపు 65 మిలియన్ల అరబ్బీ 'జాతి' వర్గాలు ఉంటున్నాయి. 'మేం స్థానికులమయ్యాం' అంటారు డాక్టర్ హెర్వేరెబ్బీ. ఆయన ప్రస్తుతం నైరుతి ఫ్రాన్స్‌లోని బోర్డెక్స్ సాంస్కృతిక సంఘానికి సహ అధ్యక్షుడు.

"మతిలేని ఈ మారణ హోమం మొదటికే మోసం," అంటూ ప్రముఖ పత్రిక తన సంపాదకీయంలో బహుముఖంగా చర్చించింది. గాజా సీమోల్లంఘన ను మూడవ "ఇంతిఫాదా"గా పేర్కొన్నది 'ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్.' ఇలాంటి సంఘటనలు 1987, 2000లో రెండుసార్లు జరిగాయి. గాజాలోని 2.3 మిలియన్ (23 లక్షలు) జనాభా భవిష్యత్తు అంధకారంలో పడినట్లే భావించాలి. ఇరాన్ అంతర్గత వివాదాలపైన నిఘా వేయడానికి బదులు హమాస్ పైన మొసాద్ దృష్టిని కేంద్రీకరించి ఉంటే ఈ దుర్ఘటన జరిగేది కాదేమో అంటున్నాయి అభిజ్ఞవర్గాలు. గాజాలోని ఉగ్రవాద సంస్థ హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాదీ కూటమి రెండూ చేతులు కలిపాయి అని, 1973 తర్వాత ఇజ్రాయెల్ తిరిగి ఇప్పుడే రణభేరి గట్టిగా మోగించిందని "ఏజన్సీ"లు చెబుతున్నాయి.

ఈ యుద్ధం ఇంతటితో ఆగదు. చినికి చినికి గాలివానగా మారవచ్చు. తుపానుగా రేగకముందే తటస్థదేశాలు, విశ్వశాంతి కోసం అవసరమైన చర్యలు చేపట్టకపోతే ప్రపంచ సంగ్రామం అనివార్యం కావచ్చు. విశ్వగురు పీఠంపైన ప్రపంచ దేశాలు భారత్‌ను కూచోబెట్టాయి. నరేంద్రభాయ్ మోదీ నేతృత్వాన్ని రష్యా, ఇరాన్‌లు కూడా ప్రశంసించాయి. ప్రపంచ శాంతి కోసం సహకరించని ప్రతిపక్షాలను, నిరంతరం ప్రధానమంత్రిని దుయ్యబట్టడమే పనిగా పెట్టుకున్న ఇండీ కూటమిని భారత ప్రజానీకంతో పాటు ప్రపంచంలోని సభ్యసమాజం క్షమించదు. ప్రధానమంత్రి కార్యాలయం ఇజ్రాయెల్‌లోని భారతీయులను రక్షించుకునే ప్రయత్నం ప్రారంభించింది. విమానాల రద్దుతో పాటు అనేక చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు విదేశాంగ సహాయ మంత్రి మీనాక్షీ లేఖీ చెప్పారు. బాలివుడ్ నటి నుస్రత్ బరూచా ఎలాగో బతికి బయటపడ్డారు. భారత్ తరఫున సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్థానికంగా ఉన్న భారతీయులు ముందుకు వచ్చారని రాయబారి నోర్‌గిల్లన్ ప్రకటించడం ముదావహం, భారత్‌కు గర్వకారణం.

**– నిరామయ**

నక్సలైట్లు తుపాకీ పట్టిన గాంధేయులని తీర్పు ఇవ్వవచ్చు. అసలు కశ్మీర్ అనేది ఈ సుదీర్ఘ చరిత్రలో ఏనాడూ భారత భూభాగం కాదని తేల్చి పారేయవచ్చు. ఇలాంటి వదరుబోతుతనానికే భావ ప్రకటనా స్వేచ్ఛ అని పేరు పెట్టి చలామణి చేసుకోవచ్చు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలోకి చొరబడుతూ ఎన్‌కౌంటర్‌లో చనిపోతే వారిమీద టన్నుల కొద్దీ సానుభూతి కురిపించవచ్చు. ఇలాంటి ప్రకటనలు, ఉపన్యాసాలు, అభిప్రాయాలను దేశం మీదకు రుద్దడానికి పాటుపడే మీడియా కూడా ఉంది. మొత్తానికి భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో, సామాజిక న్యాయం పేరుతో, మరీ ముఖ్యంగా సెక్యులరిజం పేరుతో ఏది పడితే అది మాట్లాడేయడం, దేశద్రోహానికి పాల్పడటం భారతదేశంలో కొందరికి అలవాటైపోయింది. చివరకు కేసులు మెడకు చుట్టుకున్నాక అన్యాయం, అక్రమం, కక్ష సాధింపు చర్య అని గగ్గోలు పెట్టడం కూడా మన దేశ మేధావుల ముసుగులోని కొందరు వ్యక్తులకు అలవాటైపోయిన తంతే. తాజాగా ప్రముఖ రచయిత్రి, 'గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' నవలతో బుకర్ పురస్కారానికి ఎంపికైన అరుంధతీరాయ్ ఉదంతం ఈ కోవలోనిదే.

# పాత కూతకు కొత్త

రాయ్ గతంలో ఇచ్చిన 'రెచ్చగొట్టే' ఉపన్యాసానికి సంబంధించి ఇటీవల ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా తీసుకున్న నిర్ణయం దేశ ప్రజల దృష్టిని ఆకర్షించింది. 2010లో జరిగిన ఓ కార్యక్రమంలో విచ్ఛిన్నకర ధోరణితో ప్రసంగాలు చేశారన్న ఆరోపణలపై రచయిత్రి అరుంధతీరాయ్‌తో పాటు మరి కొందరిపై విచారణ జరిపేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి ఇచ్చారు. భారత శిక్షా స్మృతిలోని 153 ఎ, 153బి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి తగిన ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని ఎల్‌జి అభిప్రాయపడ్డారు. అరుంధతీ రాయ్‌తో పాటు ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్ సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా, రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి ప్రజలను పక్కదారి పట్టించారని, ఇది దేశద్రోహ నేరం కంటే తీవ్రమైనదని ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. రాయ్, హుసేన్‌ల మీద విచారణకు ఎల్‌జీ ఆదేశం ఇచ్చిన నేపథ్యం కూడా ఉత్కంఠభరితమైనదే. న్యూస్‌క్లిక్ వెబ్‌సైట్ మీద వచ్చిన ఆరోపణలతో ఈ అక్టోబర్‌లోనే 3500 మంది అధికారులు పలు కార్యాలయాల మీద, ఇళ్ల మీద దాడి జరిపిన తరువాత మాత్రమే ఎల్‌జీ ఇందుకు అనుమతి ఇచ్చారు. ఎప్పుడో 13 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఇప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్ స్పందించడం ఏమిటి అంటూ అప్పుడే ప్రశ్నలు మొదలయ్యాయి. అక్టోబర్ 10, 2023న సక్సేనా వారిపై చర్యలకు అనుమతి ఇచ్చారు. 2010లో సుశీల్ పండిత్ అరుంధతీ రాయ్ మీద ఫిర్యాదు చేశారు.

**ఆజాదీయే ఏకైక మార్గం**

అక్టోబరు 21, 2010న, రాజకీయ ఖైదీల విడుదల పోరాట సంఘం 'ఆజాదీ-ది ఓన్లీ వే' (ఆజాదీ-ఏకైకమార్గం) బ్యానర్‌పై సదస్సును నిర్వహించింది. తెహరీక్ ఏ హురియత్ నాయకుడు సయ్యద్ ఆలి షా జిలానీ, కశ్మీరు యూనివర్సిటీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్, అరుంధతీరాయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అక్కడ ప్రసంగించిన వారంతా మన దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. వీరి ఉపన్యాసాల సారాంశమంతా, 'కశ్మీర్‌ను భారతదేశం నుండి వేరు చేయడం' అన్నదే. 2010లో పాకిస్తాన్ నుంచి భారతదేశంలోకి చొరబడిన ముగ్గురు సైన్యం చేతిలో హతమయ్యారు. ఈ ఘటనకు నిరసనగా శ్రీనగర్‌లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. కశ్మీర్‌లో సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనను పురస్కరించుకొని తరువాత ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించారు.



అరుంధతీరాయ్ తన ప్రసంగంలో భారతదేశం నుండి కశ్మీర్ ను విడదీయాలని పేర్కొన్నట్టుగా ఆమె మీద దేశద్రోహ ఆరోపణ చేస్తూ 'రూట్స్ ఇన్ కశ్మీర్' సంస్థకు చెందిన సుశీల్ పండిత్ అక్టోబర్ 28, 2010న పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి వ్యాఖ్యలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఆ మర్నాడు అంటే అక్టోబర్ 29వ తేదీన ఢిల్లీ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు కేసు నమోదయింది. ఆమెతోపాటు మరికొందరి మీద కూడా వివిధ రకాల ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వీరిలో కవి వరవరరావు కూడా ఉన్నారు. ఇందులో దేశద్రోహం, జాతుల మధ్య, మతాల మధ్య, వివిధ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణానికి అనుకూలమైన వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణ.

ఇంతకాలానికి అంటే 13 సంవత్సరాల తర్వాత అక్టోబర్ 10, 2023న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అరుంధతీరాయ్ మీద, ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్ మీద విచారణ సాగించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అరుంధతీరాయ్‌ని అరెస్టు చేసి జైల్లో పెట్టాలని పలువురు డిమాండ్ చేశారు. అయితే 'అప్పట్లో ఆమె కశ్మీర్ విషయంలో జవహర్లాల్ నెహ్రూ లాంటివారు ఏం చెప్పారో తాను అదే చెప్పానని, తనను ప్రాసిక్యూట్ చేయడం అంటే జవహర్ లాల్ నెహ్రూని కూడా మరణానంతరం ప్రాసిక్యూట్ చేయాల్సి ఉంటుందని' అరుంధతీరాయ్ సమర్థించు కున్నారు. కొద్దిరోజుల క్రితం అక్టోబర్ 3వ తేదీన 'న్యూస్‌క్లిక్' పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ న్యూస్ పోర్టల్‌కు చైనా నుంచి నిధుల అందుతు న్నాయని ఆరోపణలున్నాయి. ఈ అరెస్టులకు నిరసగా న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో ఒక సభ నిర్వహించారు. అ సమావేశంలో అరుంధతీరాయ్ కూడా ఉన్నారు. ఆమె మెడలో 'ప్రెస్ ఫ్రీ' అని రాసిన ట్యాగ్ ఉంది.

**మొదటి నుంచి వివాదాస్పదమే**

1997లో 'గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్' నవలకు బుకర్ ప్రైజ్ వచ్చినప్పటి నుంచి అరుంధతీరాయ్



# వాత

పేరు వెలుగులోకి వచ్చింది. అప్పటి నుంచి కూడా రాయ్ బీజేపీ వ్యతిరేక, హిందుత్వ వ్యతిరేక ధోరణినే కొనసాగిస్తున్నారు. ఆ తర్వాత 'ద గ్రేటర్ కామన్ గుడ్', 'ద ఆల్జీబ్రా ఆఫ్ ఇన్‌ఫినైట్ జస్టిస్', 'లిజనింగ్ టు గ్రాస్ హూపర్', 'ద కాస్ట్ ఆఫ్ లివింగ్', 'వార్ టాక్' అనే గ్రంథాలు వరుసగా వచ్చాయి. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షను వ్యతిరేకిస్తూ 'ది ఎండ్ ఆఫ్ ఇమాజినేషన్' అనే వ్యాసం రాశారు. భారతదేశాన్ని దారుణమైన అసమానతల్లోకి, హింసలోకి నెట్టివేసే యుద్ధం, లాభాలు, వాటి మూలాల గురించి 'మై సెడిషన్ హార్ట్ 2019' అన్న పేరుతో వ్యాసాలు రాశారు. అరుంధతీరాయ్ 2004లో చేసిన ఐజీ ఖాన్ స్మారకోపన్యాసంలో భారతదేశ అభివృద్ధి జుగల్బందీలా ఉందని వ్యాఖ్యానించారు. ఒకవైపు దేశ సంపదను ముక్కలు ముక్కలు చేసి అమ్ముతూ, మరొకవైపు 'సాంస్కృతిక జాతీయవాదం' పేరుతో కేకలు పెడుతూ ప్రజల దృష్టిని మరల్చారని ఆరోపించారు. ఆ తర్వాత కాలంలో హిందుత్వను, బీజేపీని విమర్శించే పని కొనసాగించారు.

అరుంధతీ రాయ్ 2008లో కశ్మీర్ వెళ్లారు. ఆ తర్వాత 'ఔట్‌లుక్' పత్రికకు రాసిన వ్యాసంలో 'నగరం చిరునవ్వుల ప్రవాహంలా ఉంది. గాలిలో పారవశ్యం కనిపిస్తోంది. పడవల యజమానులు, వ్యాపారులు, విద్యార్థులు, న్యాయవాదులు, డాక్టర్లు... ఒకరేమిటి అందరి చేతిలో బ్యానర్లున్నాయి. 'మేమంతా ఖైదీలం, మమ్మల్ని విడుదల చేయండి' అని వారిలో ఒకరు అన్నారు' అని రాయ్ పేర్కొన్నారు.

అరుంధతీరాయ్‌కు సెప్టెంబర్ 12, 2023వ తేదీన 'యూరోపియన్ యస్సే' అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "కార్పొరేట్ అడ్వర్‌టైజ్ మెంట్లతో బతికే ప్రధాన పత్రికా స్రవంతి ఈ వ్యాసాన్ని ప్రచురించడం ఊహాతీతం. గడిచిన ఇరవై ఏళ్లుగా భారతదేశంలో ప్రజాస్వామ్యానికి అర్థం లేని సమాజాన్ని తీసుకురావడానికి స్వేచ్ఛా విపణి, ఫాసిజం, స్వతంత్రంగా ఉందని చెప్పుకుంటున్న పత్రికారంగం కలిసి బృందనాట్యం చేస్తున్నాయి' అని వ్యాఖ్యానించారు.

**అవార్డు వాపసీ**

కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన తర్వాత కొందరు ప్రముఖులు తమ అవార్డులను వెనక్కి

అరుంధతీ రాయ్ 2008లో కశ్మీర్ వెళ్లారు. ఆ తర్వాత 'ఔట్‌లుక్' పత్రికకు రాసిన వ్యాసంలో 'నగరం చిరునవ్వుల ప్రవాహంలా ఉంది. గాలిలో పారవశ్యం కనిపిస్తోంది. పడవల యజమానులు, వ్యాపారులు, విద్యార్థులు, న్యాయవాదులు, డాక్టర్లు... ఒకరేమిటి అందరి చేతిలో బ్యాన ర్లున్నాయి. 'మేమంతా ఖైదీలం, మమ్మల్ని విడుదల చేయండి' అని వారిలో ఒకరు అన్నారు' అని రాయ్ పేర్కొన్నారు.


ఇచ్చారు. ఇందులో అరుంధతీరాయ్ కూడా ఉన్నారు. 1989లో ఆమెకు ఒక చిత్రానికి సంబంధించి ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డు వచ్చింది. దీన్ని వెనక్కి ఇచ్చేస్తున్నట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంగ్ల పత్రికకు ఆమె రాసిన కాలమ్‌లో పేర్కొన్నారు. దేశంలో జరిగిన సంఘటనలపై కళాకారులు, రచయితలు ఓ ఉద్యమానికి తెరలేపడం అద్భుతమని అన్నారు. అందుకే ఆ ఉద్యమానికి తన వంతు బాధ్యతగా జాతీయ అవార్డును వెనక్కివ్వాలని నిర్ణయించు కున్నట్టు రాశారు. దీని వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవని, తాను స్వచ్ఛందంగా ఆ పని చేస్తున్నట్టు తెలిపారు. అరుంధతీరాయ్ అభిప్రాయాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు బాలీవుడ్ దర్శకుడు కుందన్ షా స్పందించారు. తాను కూడా జాతీయ అవార్డును వెనక్కిస్తున్నట్టు ప్రకటించారు. మోదీ నాయకత్వంలో తొలిసారి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు దేశంలోని చాలామంది కుహనా మేధావులు, కిరాయి కళాకారులు అవార్డు వాపసీ అంటువ్యాధితో బాధపడిన సంగతి గుర్తుండే ఉంటుంది.

**తప్పుపడుతున్న చిదంబరం**

ఈ దేశంలో వ్యవస్థకు వ్యతిరేకంగా ఎలాంటి ప్రమాదకర భావాలను వ్యక్తీకరించినా తప్పుపట్ట కూడదనే వాళ్లు, కేసులు పెడితే అక్రమమని చెప్పేవాళ్లు కోకొల్లలు. అరుంధతీరాయ్‌కి ఇలాంటి మద్దతు దారులు విపరీతంతా ఉన్నారు. అందులో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం ఒకరు. అరుంధతీరాయ్ 2010లో ఈ వివాదాస్పద ప్రసంగం ఇచ్చినప్పుడు ఆయనే కేంద్ర హోంమంత్రి. అరుంధతీరాయ్‌పై ప్రాసిక్యూషన్‌కు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని తప్పుపట్టారు చిదంబరం. భావ ప్రకటనా స్వేచ్ఛకు మద్దతు ఇచ్చే తాను వలస కాలపు విద్రోహచట్టానికి వ్యతిరేకమని తెలిపారు. సెక్షన్ 124ఏ తరచుగా దుర్వినియోగం అవుతోంది కాబట్టి దానిని రద్దు చేయాలన్నారు. 2010లో అరుంధతీరాయ్ ఆజాదీ ప్రసంగం చేసినందుకు ఆమెపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగినప్పుడు తాను చెప్పిన దానికి కట్టుబడి ఉన్నానని చిదంబరం అన్నారు. తన సెక్యులర్ రాజగురువులను ప్రసన్నం చేసుకునేందుకే అరుంధతీ రాయ్‌ను చిదంబరం వెనకేసుకు వస్తున్నారని బీజేపీ నేత అమిత్ మాలవీయ వ్యాఖ్యానించారు. మరోవైపు అరుంధతీఏ రాయ్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి తీసుకున్న చర్యను పీయూసీఎల్ ఖండించింది.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

నితీశ్ 'రెండో గాంధీ'.. బిహార్ రాజధాని పట్నాలో వెలసిన పోస్టర్లు





# పాత హామీలకు పాతర కొత్త హామీలతో ఎర

**తెలంగాణలో మూడోసారి కూడా అధికారం చేపట్టాలన్న తహతహతో ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తన మేనిఫెస్టోను ప్రకటించింది. తెలంగాణ భవన్ వేదికగా.. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. ఈ మేనిఫెస్టోలో పలు కొత్త పథకాలు పొందుపరిచారు. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని గులాబీ బాస్ చెప్పుకొచ్చారు. ఇతర రాష్ట్రాలు, వేరే పార్టీల ఎన్నికల హామీలు, వాటి అమలు తీరుతెన్నులను దృష్టిలో పెట్టుకొని.. అన్ని వర్గాలను ఆకర్షించే ఉద్దేశంతో మేనిఫెస్టోలో కీలక అంశాలు చేర్చారు. వాటన్నింటిని నెరవేరుస్తామని హామీలిచ్చారు. గతంలో జరిగిన 2014, 2018 ఎన్నికలతో పోలిస్తే.. ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు 45 రోజుల ముందే కేసీఆర్.. వ్యూహాత్మకంగా పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు.**

ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్ మేనిఫెస్టో నిండా సంక్షేమ పథకాలే ఉన్నాయి. మేనిఫెస్టో ముందుగా ప్రకటించడం, అందులోనూ అన్నీ సంక్షేమ పథకాలు ప్రకటించడం అందరిలో చర్చను లేవనెత్తుతున్నాయి. ఇవి ఏ మాత్రం అమలులోకి వస్తాయో దేవుడెరుగు కానీ.. హామీలు మాత్రం ఓ రేంజ్‌లో ఇచ్చేసింది బీఆర్ఎస్. గత మేనిఫెస్టోలో అమలు కాని హామీలను పక్కన బెట్టి.. మేనిఫెస్టోలో లేని పథకాలు, పనులు చేసిన ఒకటీ అరా గురించి ప్రత్యేకంగా చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో పెట్టకున్నా.. ఈ పథకాలను తెలంగాణలో అమలు చేసి చూపించామని నొక్కి వక్కాణించారు. ఓటర్లను ఇటువైపు దృష్టి సారించేలా చేసుకున్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే ప్రయత్నం చేశామని కేసీఆర్ తెలిపారు. అయితే.. గత రెండు ఎన్నికల సమయాల్లో ఇచ్చిన అన్ని హామీలను 99.95 శాతం అమలు చేసినట్టు తెలిపారు. రైతుబంధు, దళితబంధును కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గిరిజనులకు పోడు పట్టాల కార్యక్రమం కొనసాగుతోందని, గిరిజనులకు మరిన్ని సంక్షేమ పథకాలు తెస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. తండాలు, గోండుగూడేలను పంచాయతీలుగా చేస్తామని అన్నారు. బీసీలకు అమలు చేస్తున్న పథకాలను ఇకపైనా కొనసాగిస్తామని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు ప్రకటిస్తున్న తాజా మేనిఫెస్టోను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని కూడా గులాబీ బాస్ హామీ ఇచ్చారు.

**కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టోను పరిశీలిస్తే...**

- రైతుబీమా తరహాలో పేదలకు కేసీఆర్ బీమా పథకం
- తెల్లరేషన్‌కార్డుదారులకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా
- కేసీఆర్ బీమా ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది
- తెల్ల రేషన్‌కార్డుదారులకు అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం
- ఆసరా పెన్షన్లను ఏటా రూ.500 చొప్పున రూ.5 వేలకు పెంపు
- దివ్యాంగుల పెన్షన్లు ఏటా రూ.300 చొప్పున రూ.6 వేలకు పెంపు
- సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవ భృతి
- అర్హులైనవారికి రూ.400కే గ్యాస్ సిలిండర్లు
- అర్హులైన జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్
- ఆరోగ్యశ్రీ పరిధి రూ.15 లక్షలకు పెంపు
- రైతుబంధు మొత్తం దశలవారీగా రూ.16 వేలకు పెంపు (అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రూ.12 వేలు.. ఆ తర్వాత క్రమంగా పెంపు)
- అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించి ఆంక్షలు ఎత్తివేత
- ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు
- గిరిజనేతరులకు కూడా పోడు భూములు ఇచ్చే అంశం పరిశీలన
- హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు
- ప్రభుత్వ ఉద్యోగుల ఓపీఎస్ డిమాండ్‌పై కమిటీ ఏర్పాటు
- లంబాడీ తండాలు, గోండు గూడేలు పంచాయతీలుగా మార్పు
- కేసీఆర్ ఆరోగ్య రక్ష పేరుతో రూ.15 లక్షల బీమా పథకం
- జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో రూ.15 లక్షల వరకు వైద్య సేవలు

**విమర్శల వెల్లువ**

మరోవైపు.. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై రాజకీయ

సుజాత గోపగోని, 6302164068



బీఆర్ఎస్ మేనిఫెస్టోపై తెలంగాణ వైసీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి తనదైన శైలిలో విమర్శలు చేశారు. పోయిన ఎన్నికలకు ఇచ్చిన హామీలే నెరవేర్చే దిక్కు లేదని.. ఇప్పుడు మళ్లీ కొత్త కథ మొదలు పెట్టారని ఆరోపించారు. సున్నా వడ్డీకే రుణాలు అని గతంలో మోసం చేసిన దొర గారు.. ప్రతి మహిళకు నెలకు 3 వేలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

బాంబులు పేలుతున్నాయి. విపక్షాలు తీవ్రస్థాయిలో కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నాయి. పాత మేనిఫెస్టోలు బుట్ట దాఖలు చేసి.. కొత్తగా మళ్లీ జనాలను ఆకర్షణ అనే మత్తులోకి లాగుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జావదేకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌పై ఎవరికి విశ్వాసం లేదన్నారు. గతంలో ఇచ్చిన హామీలే ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. కేజీ టూ పీజీ విద్య, దళిత సీఎం, నిరుద్యోగ భృతి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు భూపంపిణీ చేస్తామని మాట తప్పారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో అంతా బోగస్ అని అన్నారు.

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ కూడా కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల ప్రస్తావన లేదన్నారు అర్వింద్. నిజామాబాద్ రూరల్ ప్రాంతంలో లక్ష ఎకరాల సాగునీరు ఎక్కడని ప్రశ్నించారు. తెలంగాణ యూనివర్సిటీని బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందని అర్వింద్ ఆరోపించారు. ప్రొఫెసర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కేసీఆర్ కాపీ కొట్టారని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలని కాపీ కొట్టి, ఈ మేనిఫెస్టో రూపొందించారని రేవంత్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ప్రకటనలు చేసినప్పుడు, హామీల అమలు ఎలా సాధ్యం అని ప్రశ్నించారని, ఇప్పుడేమో అవే హామీలను మార్పులు చేసి వాళ్లే ప్రకటించుకున్నారని ఎండగట్టారు. తాము ఆరోగ్యశ్రీకి వెచ్చించే ఖర్చును రూ.10 లక్షలు చేస్తామంటే, ఎట్లా చేస్తారని ప్రశ్నలు వేసిన వాళ్లు.. ఇప్పుడు అదే పథకాన్ని రూ.15 లక్షలకు పెంచుతామని చెబుతున్నారని, మరి ఇదెలా సాధ్యమవుతుందని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికే వాళ్ల తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్న రేవంత్‌రెడ్డి.. దాచిపెట్టిన లక్ష కోట్ల రూపాయలను పెట్టుబడిగా మార్చుకుని, దేశ రాజకీయాల మీద పట్టు సాధించాలని ప్రయత్నిస్తున్నారని కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అలాగే, కేసీఆర్ ఆలోచనాశక్తి సన్నగిల్లిందని, ఆయన పరాన్నజీవిగా మారారన్న రేవంత్.. బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించిన రోజు.. ఆత్మవిశ్వాసం కోల్పోయిన చంద్రశేఖర్ రావు కనిపించారని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై తెలంగాణ వైసీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి తనదైన శైలిలో విమర్శలు చేశారు. పోయిన ఎన్నికలకు ఇచ్చిన హామీలే నెరవేర్చే దిక్కు లేదని.. ఇప్పుడు మళ్లీ కొత్త కథ మొదలు పెట్టారని ఆరోపించారు. సున్నా వడ్డీకే రుణాలు అని గతంలో మోసం చేసిన దొర గారు.. ప్రతి మహిళకు నెలకు 3 వేలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై కేసీఆర్ యూ టర్న్ తీసుకున్నారని విమర్శించారు.

అటు, బీఆర్ఎస్ మేనిఫెస్టోపై సోషల్ మీడియాలో కామెంట్లు పేలుతున్నాయి. దీపావళి రాకముందే మతాబులు, చిచ్చుబుడ్లు పేలుతున్నాయి. మేనిఫెస్టో చూసిన నెటిజన్లు తమదైన తరహాలో రివ్యూలు రాసేస్తున్నారు. కేసీఆర్ వ్యూహాలపై నీళ్లు చల్లుతున్నారు. వాటిలో కొన్నింటిని గమనిస్తే.. బీఆర్ఎస్ టార్గెట్ ఓటర్లు.. కేవలం భూమి ఉన్న వాళ్లు, రైతులు, పెన్షనర్లు, యాభై సంవత్సరాలు పైబడిన వాళ్లు మాత్రమే అని డిసైడ్ అవుతున్నారు. ఎందుకంటే.. కొన్ని అంశాలు విలయతాండవం చేస్తున్నా.. ఆయనకు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు.

తెలంగాణలో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా లేదని మండిపడుతున్నారు. అసలు మేనిఫెస్టోలో నిరుద్యోగుల ఊసే లేదని ఎత్తిచూపు తున్నారు. అంతేకాదు.. ఉద్యోగ నియామకాల ప్రస్తావన లేకపోవడంపై వైరల్ చేస్తున్నారు. ఇక, అభివృద్ధి మాటే బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కనిపించడం లేదంటున్నారు. అంతేకాదు.. ఆరుగాలం కష్టపడే.. కౌలు రైతుల ప్రస్తావన లేకపోవడాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సీ గురించిన ప్రకటన లేకపోవడం, పేదలకు ఇళ్ల గురించి పట్టించుకోకపోవడం, వైద్య ప్రమాణాలు కూడా చోటు కల్పించకపోవడంపైనా సోషల్ మీడియాలో నెటిజన్లు వైరల్ చేస్తున్నారు. మరొకసారి తెలంగాణను నిట్ట నిలువునా ముంచేందుకు టార్గెట్ ఓటర్స్‌తో మాత్రమే కేసీఆర్ మేనిఫెస్టోను తయారు చేసి తన కుటిల రాజకీయ తత్వాన్ని చాటుకున్నరంటూ విశ్లేషిస్తున్నారు. అంతేకాదు.. ఓ యువతా.. మేలుకో! అంటూ హెచ్చరిస్తున్నారు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అస్తవ్యస్త విధానాలతో యువత తీవ్రంగా ఇబ్బందిపడుతోంది. విద్యాభ్యాసం నుంచి ఉద్యోగం సంపాదించడం వరకు సమస్యలు ఎదుర్కోవాల్సివస్తోంది. ప్రభుత్వం, విద్యారంగాన్ని ప్రతిష్టాత్మకమైనదిగా కాకుండా రాజకీయ అవసరాలను తీర్చే వ్యవస్థగానే భావించింది. ముఖ్యంగా తెలుగు మాధ్యమంపై వైసీపీ ప్రభుత్వం మొదటి నుంచి వ్యతిరేకత చూపుతోంది. మాతృభాషలో 5వ తరగతి వరకు విద్యను అందించాలనే జాతీయ విద్యా విధానాన్ని పాటించక, న్యాయస్థానం ఆదేశంతో మాతృభాషను అమలు చేయాలని నిర్ణయించింది. కాని పాఠ్యపుస్తకాలు తెలుగు, ఇంగ్లీషులో ముద్రించడం వంటివి ఆర్థికభారంగా మారింది. డిగ్రీలో కూడా తెలుగు మాధ్యమాన్ని తొలగించారు. 'నాడు-నేడు' పేరుతో పాఠశాల భవనాలను కొత్తగా నిర్మించినట్లు ప్రచారం చేసుకుకోవడం తప్పితే మొత్తం పాఠశాలల్లో పది శాతం కూడా అభివృద్ధికి నోచలేదని విమర్శలొస్తున్నాయి. పైగా పాఠశాలల భవనాలకు వైసీపీ పార్టీ గుర్తు రంగులు వేసి, న్యాయస్థానం ఆదేశాలతో వాటిని చెరపక తప్పింది కాదు. ఈ ప్రక్రియ వల్ల రూ. వేల కోట్లు వృథా అయ్యాయి.**

వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నరేళ్లు గడచినా విద్యా వ్యవస్థపై అదుపు లేదు. సరైన విద్యావిధానం అమలుచేయడం లేదు. టీచర్లకు సరైన శిక్షణ లేకుండా, ఖాళీలు పూరించకుండా సీబీఎస్ఈ సిలబస్ అమలు చేయడంతో ,పాఠాలు అర్థం కాక ఏడాదికి లక్ష మందికి పైగా విద్యార్థులు మధ్యలో (డ్రాపౌట్లు) మానేస్తున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ నిలిపివేయడంతో 2018-19లో ఈ కోర్సుల్లో చేరిన సుమారు లక్షకు పైగా విద్యార్థులు ఫీజులు సొంతగా చెల్లించలేక, సర్టిఫికెట్లు కళాశాలల్లో వదిలేశారు. ఎయిడెడ్ విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం నిలిపివేతకు ప్రభుత్వం ప్రయత్నించింది. ఇక ఏడాదికి 2 లక్షల సాధారణ డిగ్రీ, బీటెక్ పట్టభద్రులు బయటకు వస్తుంటే వారిలో పట్టుమని పది మందికి కూడా ఈ ప్రభుత్వం ఉద్యోగాలు చూపించలేకపోతోందని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు.

కొత్త కంపెనీలు లేవు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు క్యాంపస్ సెలక్షన్లు పది శాతానికి తగ్గించి వేశాయి. ప్రభుత్వం అట్టహాసంగా ప్రచారం చేసుకుంటున్న జాబ్ మేళాలు ఆర్భాటాలు తప్ప ఉద్యోగాలు ఇవ్వడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్ర రాజధాని హైదరాబాదు వెళ్లి ఏదొక కోర్సు నేర్చుకున్నా ఉద్యోగాలు రావడం లేదు. యేటా జనవరి ఒకటవ తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాననిఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైసీపీ అధికారానికి వచ్చిన తరువాత ఇప్పటి వరకు దానిని ప్రకటించలేదు. డీఎస్సీ కోసం వేలమంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నా, ఆ నోటిఫికేషన్ జారీ కాలేదు. పైగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానం దేశానికే ఆదర్శమని, తమ విధానాన్ని అన్ని రాష్ట్రాలు కాపీ కొట్టేందుకు సిద్ధపడుతున్నాయని చెప్పుకోవటం ప్రజలను మోసం చేయడమే అంటున్నారు. నాలుగున్నరేళ్లలో 6.40 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమై, ప్రైవేట్ విద్యాసంస్థల వైపు అడుగులు వేయటం దేనికి సంకేతమని విద్యారంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ తీసుకురాకపోగా, అమరారాజా, జాకీ, తైవాన్ పరిశ్రమలను వైసీపి ప్రభుత్వం తరిమి కొట్టింది. ఇదిలా ఉంటే కనీసం ఉన్నత చదువులు చదివితే ఏదైనా ఉద్యోగం వస్తుందనే ఆశతో అప్పులు చేసుకుని కొందరు ఇతర దేశాలకు పరుగులు పెడుతున్నారు.

**ఉసూరుమనిపిస్తున్న జాబ్ మేళాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలిస్తామని చెబుతూ ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలు చివరకు ఊసూరు మనిపిస్తున్నాయి. ఉద్యోగం వస్తుందని ఎంతో ఉత్సాహంగా అక్కడకు వెళ్లినవారు పరిస్థితులను చూసి నిరుత్సాహంగా వెనుతిరుగుతున్నారు. వేలకొలది ఉద్యోగాలతో కంపెనీలు వస్తున్నాయని ప్రభుత్వం జాబ్‌మేళాలో ఊదరగొడుతోంది. జిల్లాల్లో ఉద్యోగాల కోసం నిరుద్యోగుల నుంచి రిజిస్ట్రేషన్లు ఆహ్వానించడంతో ఒక్కో జిల్లాలో సగటును 25 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. జాబ్ మేళాలకు కనీసం 5 వేల మంది పాల్గొంటున్నా పది శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు. ప్రైవేటు కంపెనీలు 10 శాతం స్థానిక యువతను కూడా ఉద్యోగంలోకి తీసుకోవడం లేదంటున్నారు. కొద్దిమందికి ఆఫర్ లెటర్లిచ్చినా, పిలుపు మాత్రం రావడం లేదు. ఒకవేళ మేళాల్లో దక్కితే ఆ వేతనాలు నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు మాత్రమే ఉంటున్నాయి. పైగా ఏడాది నుంచి రెండేళ్ల వరకు అగ్రిమెంటు అడుగుతున్నారు. ఇవి కూడా స్థానికంగా ఉన్న ఉద్యోగాలుకావు. నిరుద్యోగులు తప్పనిసరిగా పీజీలు, లేదా హాస్టళ్లలో ఉండి పని చేయాలి. వీటికే నెలకు రూ.10 వేల వరకు ఖర్చవు తుంది. నెలఖర్చులకు మిగతా జీతం సరిపోతుంది. ఇంక కుటుంబానికి ఏం పంపుతారు? తమను అడగకుంటే చాలని తల్లిదండ్రులంటున్నారు.

**అస్తవ్యస్త విధానాలు - అందని సర్టిఫికెట్లు**

ప్రభుత్వ పథకాల అమలుకు వర్శిటీలు, బోర్డుల్లో ఉన్న సొమ్మును కూడా ప్రభుత్వం దారి మళ్లిస్తున్న విషయం విదితమే.తగినన్ని నిధులు లేక ఆయా




సంస్థల నిర్వహణ కష్టంగా మారుతోంది. ఇక ఇంటర్మీడియట్ బోర్డు వ్యవహారం ప్రభుత్వానికి పెద్ద మచ్చలా మారింది. మే నెలలో రావాల్సిన ఉత్తీర్ణతా సర్టిఫికెట్లు ఇంతవరకు అందలేదని విద్యార్థులు విమర్శిస్తున్నారు. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యంతో కళాశాల్లోని కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు నానా పాట్లు పడుతున్నారు. అటు టెండర్లు ఆలస్యంగాను, ఇటు ఆర్థిక సమస్యలతోనే జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కళాశాలల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదలై ఐదు నెలలు కావస్తున్నప్పటికీ, ఇంతవరకు విద్యార్థులకు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను అందించడంలో

టీఎన్ భూషణ్



# జడిలో విద్య మిథ్య

బోర్డు పూర్తిగా విఫలమైందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో వాటిని జారీ చేయాలని మాత్రం ఆదేశించారు.

మార్చి–2023లో జరిగిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు సుమారు 8.1 లక్షల మంది హాజరయ్యారు. వారిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 3.8 లక్షల మంది హాజరుకాగా 2.66 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 4.33 లక్షల మందికి గాను 2.72 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. అటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇన్‌స్టంట్ పరీక్షలు 2 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల హాజర య్యేందుకు ఇంటర్ బోర్డు వారికి రూ.510, సైన్స్ గ్రూపు విద్యార్థులు లేబరేటరీ పరీక్షలకు రూ.200 చొప్పున చెల్లించారు. విద్యార్థుల నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఫీజుల రూపంలో వసూలు చేసి వారికి సకాలంలో ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వలేకపోయారు. ఐఐటీ, ఎన్ ఐటీ, ట్రిపుల్ ఐటీ, ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కౌన్సిలింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయి. విద్యార్థులు ఆయా కళాశాలల ప్రవేశాల సమయంలో ఇంటర్ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సి ఉంది. అవి అందుబాటులో లేనందున చాలామంది ప్రవేశాలు గందరగోళంగా మారాయి.

**రోజువారీ ఖర్చులకూ కటకట**

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు ఇవ్వాల్సిన నిధులను పూర్తిగా నిలిపేయడంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. గత ఏడాది అరకొరగా నిధులు విడుదలకాగా, ఈ సంవత్సరం అసలు మంజూర్ చేయలేదు. పాఠశాలల రోజువారీ నిర్వహణకు అవసరాలకు సొంతంగా ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. నిధులు లేక పోవడంతో పలు పాఠశాలల్లో నాలుగైదు నెలలుగా విద్యుత్తు బిల్లులు సైతం చెల్లించకపోవడంతో విద్యుత్తు కనెక్షన్లు తొలగిస్తామంటూ ఆ శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు.

ప్రభుత్వ బడుల్లో నిర్వహణ నిధులను కేంద్రం సమగ్ర శిక్ష అభియాన్ కింద కేటాయిస్తుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయాల్సి ఉండగా, కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లిస్తోంది. రాష్ట్రంలో పాఠశాలల్లో నిర్వహణ నిధుల కింద ఏటా రూ.122.04 కోట్లు మంజూరు చేయాలి. ఇందులో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది. కేంద్రం ఇచ్చే 60 శాతం మొత్తాన్నీ ఇతర అవసరాలకు ప్రభుత్వం వాడేసుకుంటోంది. పాఠశాలల్లో సంస్కరణలకు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వైసీపీ గొప్పలు చెబుతుండగా, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి గత ఏడాది ఆగస్టులో 20 శాతం, ఈ ఏడాది ఫిబ్రవరిలో మరో 20 శాతం నిధుల విడుదలకు సమగ్ర శిక్ష అభియాన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరిలో ఇచ్చిన 20 శాతం నిధులను పలు పాఠశాలల్లో, వినియోగించు కోకుండా వెనక్కి తీసేసుకున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో యేటా ఎఫ్ఏ–1, ఎఫ్ఏ–2, ఎఫ్ఏ–3, ఎఫ్ఏ–4 పరీక్షలతోపాటు, ఎస్ఏ–1, ఎస్ఏ–2 పరీక్షలను విద్యాశాఖ నిర్వహిస్తోంది. అయితే ఎఫ్ఏ–1, ఎఫ్ఏ–3కి ప్రశ్నపత్రాలు ఇస్తున్న విద్యాశాఖ, ఎఫ్ఏ–2, ఎఫ్ఏ–4 పరీక్షలకు మాత్రం ప్రశ్నపత్రాలు ఇవ్వడం లేదు. పరీక్షకు గంటన్నర ముందు వాట్సాప్‌లో ప్రశ్నపత్రం స్కూళ్లకు పంపుతున్నారు. ఈ పేపర్‌లో ప్రశ్నలను ఉపాధ్యాయులు బోర్డుపై రాస్తే, ఆ ప్రశ్నలను విద్యార్థులు రాసుకుని పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ప్రచారమే తప్ప ఫలితం నాస్తి**

పాఠశాల విద్యలో సంస్కరణలు అంటూ ప్రభుత్వం ప్రచార యావతో ఇష్టారాజ్యంగా అమలు చేస్తున్న అశాస్త్రీయ విధానాలతో విద్యార్థులు బడి వదిలి పోతుండడంతో పాటు పాఠశాల విద్య గందర గోళంగా మారింది. అంతర్జాతీయ బ్రాండ్ గల సీబీఎస్ఈ సిలబస్‌ను బోధిచండం ద్వారా మెరుగైన విద్యను అందించడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు కృషి చేస్తున్నామంటూ ఆ సిలబస్‌ను అమలు చేసింది. ఇది జరిగి రెండేళ్లు అయ్యిందో లేదో.. ఇప్పుడు కొత్తగా ఇంటర్నేషనల్ సిలబస్ అంటోంది. ఇప్పటికే గతేడాది 1.73 లక్షల మంది పిల్లలు బడి మానేశారు. ఈ ఏడాది సైతం ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 1.70 లక్షల మంది పిల్లలు తగ్గిపోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, సామాన్యశాస్త్రం, ఆంగ్లం చెప్పేందుకు ఉపాధ్యాయు ల్లేరు. పోస్టుల హేతుబద్ధీకరణ, సర్దుబాటు, తరగతుల విలీనంతోపాటు కొత్తగా నియామకాలు చేపట్టక పోవటంతో ఈ దుస్థితి ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు గడిచినా ఇంతవరకు ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. ఆంగ్ల మాధ్యమం అమలుపై ప్రభుత్వం గొప్పగా చెబుతున్నా, ఆ సబ్జెక్టు టీచర్లు లేరు. పిల్లల్లో భాషా నైపుణ్యాలను పెంచేందుకు టోఫెల్ అమలు చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం, టీచర్ల కొరతతో అది ఎలా సాధ్యమో చెప్పాలి. ఈ ప్రభుత్వానికి ఆంగ్లంపై ఉన్న మోజు తెలుగుపై లేదు. డిగ్రీస్థాయిలో తెలుగుమాధ్యమాన్ని తీసేయడానికి ప్రయత్నించిన రాష్ట్ర ప్రభుత్వం న్యాయ స్థానం ఆదేశంతో ఆగింది. అయినా తెలుగు మాధ్య మాన్ని తొలగించడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. ఇప్పటికీ చాలా కళాశాలల్లో తెలుగు మీడి యంను రద్దు చేసిందంటున్నారు. ఇక కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీలు భర్తీచేయలేదని నిరు ద్యోగుల వాదన. **వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# వందే వాల్మీకి కోకిలం



ఆదికావ్యం రామాయణం. ఆ కావ్యాన్ని రచించిన వాల్మీకి ఆదికవి. ఎన్నో విలువలు, ధర్మం, సత్యం వంటి వాటి గురించి ఎంతో విశిష్టంగా వివరించి చెప్పిన శ్రీమద్రామాయణ పాత్రలను ఇన్ని వారాలూ తెలుసుకున్నాం కాబట్టి ఇప్పుడు రామాయణ మహాకావ్యాన్ని అందించిన వాల్మీకి మహర్షి గురించి కూడా తెలుసుకోవడం విధాయకం.

వాల్మీకి మహర్షి బోయకులంలో జన్మించిన వాడని కొందరంటారు. విప్రుడని మరి కొందరంటారు. ఆయన ఏ కులంలో జన్మించినా, తల్లిదండ్రులు పెట్టిన పేరు రత్నాకరుడు. యువకుడైన రత్నాకరుడు ఒకనాడు తమసా నదికి స్నానానికి వెళ్లాడు. అదే సమయంలో ఎవరో కిరాతకుడు క్రౌంచ మిథునంలోని ఒక పక్షిని తన బాణంతో కొట్టాడు. అది నేలపడి గిలగిలా తన్నుకొని చనిపోయింది. చనిపోయిన తన జంటపక్షిని చూసి రెండవ పక్షి దుఃఖించడం రత్నాకరుడు చూశాడు. దానికి అతని హృదయం ద్రవించిపోయింది. అప్పుడతని నోటి వెంట దుఃఖంతో

**'మా నిషాద ప్రతిష్టామ్**
**త్వమగమః శాశ్వితీః సమాః**
**యత్క్రౌంచ మిథునదేకమ్**
**అవదీః కామమోహితమ్'**

అన్న మాటలు వచ్చాయి. ఇలా అశువుగా వచ్చిన పదాలనే శ్లోకం అన్నారు. ఆ పంక్తులే రామాయణంలో తొలి శ్లోకమయ్యింది.

అదే సమయంలో బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షిని రామకథను రామాయణ కావ్యంగా రాయమని ఆదేశించాడు. 'నా శక్తి అయిన సరస్వతి అనుగ్రహం చేత నువ్వు ఈ రోజు రామాయణాన్ని పలికావు. నాయనా! నేను నీకు వరం ఇస్తున్నాను. నువ్వు కూర్చొని రామాయణం రాద్దామని మొదలుపెడితే, రాముడు, లక్ష్మణుడు, సీతమ్మ, రాక్షసులు మొదలైన వాళ్లు మాట్లాడినది మాత్రమే కాక వాళ్ల మనస్సులో అనుకున్న విషయాలు కూడా తెలుస్తాయి. ఈ భూమి మీద నదులు, పర్వతాలు ఉన్నం కాలం రామాయణం ఉంటుంది. ఇందులో ఒక్క మాట అబద్ధం కానీ, కల్పితం కాని ఉండదు. ఇంక రామాయణం రాయడం మొదలుపెట్టు' అని బ్రహ్మదేవుడు ఆదేశించాడు. వాల్మీకి మహర్షి ధ్యానం చేసి కూర్చోగానే బ్రహ్మ వరం వల్ల జరిగిన రామాయణం అంతా ఆయనకి కనబడ సాగింది. రామాయణ రచన ప్రారంభించాడు.

హృదయాన్ని ద్రవింపజేసే చక్కని కథ ద్వారా మానవాళికి మార్గదర్శనం చేసే సుభాషిత రత్నాలు ఎన్నో చెప్పారు రామాయణంలో వాల్మీకి. మానవుడి జీవితాన్ని సుఖమయం చేసే ధర్మాలను, ధర్మసూక్ష్మాలనూ ఎన్నింటినో ఆ కావ్యం విశదపరుస్తుంది.


**'కూజంతం రామరామేతి మధురం మధురాక్షరం**
**ఆరూహ్య కవితా శాఖమ్ వందే వాల్మీకి కోకిలమ్**
**వాల్మీకేర్ముని సింహస్య కవితా వనచారినః**
**శ్రున్వన్ రామకథా నాదం కోనయాతి పరాంగతిమ్'**

జగదానంద కారకుడు, శరణాగత వత్సలుడు, సకల గుణాభిరాముడు అయిన శ్రీరాముని దివ్యచరిత్రను, శ్రీరామ నామ మాధుర్యాన్ని మనకందించిన కవికోకిల, ఆదికవి వాల్మీకి మహర్షికి మానవాళి యావత్తు రుణపడి




# సొరకాయతో ఆరోగ్యం అద్భుతం

## ❊ పెరటి బంగారం ❊



సొరకాయను చాలామంది అంత ఇష్టంగా తినరు. కారణం ఇది కొంచెం తియ్యతియ్యగా, చప్పచప్పగా ఉండటమే. దీనికి ప్రత్యేకంగా ఉప్పు వంటి రుచి లేకపోవడం వల్ల దీనిని కూరలు, చిరుతిళ్ల, పాయసం వంటి తీపి పదార్థాల్లోనూ ఉపయోగిస్తుంటారు. ఇది కుకుర్బిటేసి కుటుంబానికి చెందినది. సొర, గుమ్మడి ఒకే కుటుంబానికి చెందినవి. లేతగా ఉన్నప్పుడు కూరల కోసం వినియోగించే వీటిని ఎండిన తర్వాత వంటసామాగ్రి, పాత్రల్లాంటివి తయారుచేస్తారు. స్థూపాకారంలో గుండ్రంగా, చిన్నగా, సీసాలా, గుమ్మడి కాయలా గుండ్రంగా, పొట్లకాయలా సన్నగా..ఇలా వివిధ రకాలుగా దొరుకుతుంది.

సొర కాయలో క్యాలరీలు, ఫ్యాట్ తక్కువగా ఉండడం వల్ల దీనిని ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు, పోషకాహార నిపుణులు చెబుతారు. 96 శాతం నీరుండే ఈ కాయలో మొత్తం నీటిలో కరిగే పీచు ఉంటుంది. బరువు తగ్గాలనే వారికోసం ఇది చక్కటి ఎంపిక. మధుమేహం, రక్త పోటు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి కూడా ఇది మంచిది. ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉండి కాస్త కడుపు నిండిన భావన కలుగుతుంది ఇందులో మినరల్స్, జింక్, ఐరన్, మెగ్నీషియం, విటమిన్లు ఉంటాయి. .

**పెరటిలో కూడా...**

సొరను ఇంట్లోనే చాలా సులువుగా పెంచుకో వచ్చు. ఇది ఏడాది పొడవునా దిగుబడినిస్తుంది. వేసవి, వర్షాకాలంలో ఎక్కువ కాయలు వస్తాయి. ఇంట్లో మొక్కలు పెంచేందుకు స్థలం సమస్య అయితే పెద్ద బకెట్ లేదా కంటెయినర్ లో సొం విత్తనాలు

ఉంటుందనడంలో అతిశయోక్తి కాదు.

శ్రీమద్రామాయణం ఇతిహాసమే (ఇతిహాసం అంటే చారిత్రిక గ్రంథం అని అర్థం) కాక, ఆదికావ్యంగా ప్రశస్తి గాంచింది. మానవాళిని కర్తవ్య పథంలో నడిపించే కార్యంలో వేదం ప్రభువు వలె శాసించేది కాగా పురాణం మిత్రుని వలె సూచించేది. అయితే కావ్యము కాంతవలె ఉపదేశాత్మకమై మానవుని కర్తవ్యోన్ముఖుని చేస్తుంది. 'రామవత్ వర్తితవ్యం, న రావణవత్' అనే దివ్య సందేశాన్ని మనకు అందించి, తరించే మార్గం చూపిన మహనీయులు వాల్మీకి మహర్షి.

ధర్మాత్ముడు, కరుణా సింధువు, సకల సద్గుణ సంపన్నుడు, గొప్ప ప్రజ్ఞాశాలి, మేరునగధీరుడు శ్రీరాముని దివ్యచరితాన్ని కావ్యరూపంలో అందించాలన్న బ్రహ్మదేవుని ఆజ్ఞ మేరకు శ్రీరాముని కీర్తి పరిమళాలను ముల్లోకాల్లో గుబాళింప చేసిన వాల్మీకి మహర్షి మధురం, అర్థవంత మైన చక్కని పదాలు, వాక్యాలతో, శాస్త్ర అనుకూలమైన సమాసాలు, సంధులతో కూడిన శ్రీరామాయణ మహాకావ్యాన్ని అందించారు. రామాయంలోని అంశాలన్నీ సత్యాలే.

రామాయణంలో మానవ ధర్మాలన్నిటి గురించి వాల్మీకి చక్కగా విశద పరచాడు. శిష్య ధర్మం, భ్రాతృధర్మం, రాజధర్మం, పుత్రధర్మం, భృత్యుధర్మం, ఇంకా పతివ్రతా ధర్మాలు, ప్రేమలూ, బంధాలు, శరణాగత వత్సలత, యుద్ధనీతి, రాజనీతి, ప్రజాభ్యుదయం, సత్యవాక్య పరిపాలన, ఉపాసనా రహస్యాలు, సంభా షణా చతురత, జీవితం విలువ, ధర్మాచరణ మున్నగు అనేక రకాల ఉపదేశాలున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే రామాయణ కావ్యంలో మంచి చెడుల గురించి చెప్పనిదంటూ ఏదీ లేదు.

ఆధునిక సమాజంలో మనం ఉపయోగించే ప్రసార కౌశలాలు, కార్యనిర్వహణ కౌశలాలు, ప్రశాసనం, నగర, గ్రామీణ నిర్మాణ యోజన, సార్థకమైన వ్యూహరచనా నిర్మాణం, ఆంతరిక్ష రక్షణా పద్ధతి, యుద్ధ వ్యూహరచన మొదలైనవాటికి రామాయణం నిధి వంటిది.

ఇంతటి మహత్తర కావ్యంలో విలువైన సత్యాలను చెప్పిన వాల్మీకి మహర్షి వందనీయుడు. ప్రతి ఒక్కరు రామాయణ కావ్యం చదివి చక్కని గుణవంతులై శ్రీరాముని అనుగ్రహం పొందితే, వాల్మీకి మహర్షి రుణం తీర్చుకున్నట్లే.

★

నాటి తీగను ఇంటి మీదకు పాకించవచ్చు.

సొరతో ఆరోగ్య ప్రయోజనాలు

సొరకాయలో నీటిలో కరిగే, కరగని రెండు రకాల పీచు పదార్థాలు ఉంటాయి. ఇందులో ఎక్కువగా ఉండే ఫైబర్ మలబద్ధకం, పైల్స్ వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలు వస్తే దీని రసం తప్పనిసరిగా తాగాలని వైద్యులు చెబుతుంటారు. విటమిన్స్, మినరల్స్, ఫైబర్ వంటివి ఇందులో చాలా ఎక్కువగా ఉండడంత ఓ దీన్ని తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. అలా ఆకలిని కూడా నియంత్రిస్తుంది. అయితే ఎలాంటి కూరగాయల రసం తీసుకునే ముందైనా వైద్యులను సంప్రదించడం మంచిది.

శరీరాన్ని డీటాక్స్ చేస్తూ లివర్ పని తీరును మెరుగుపరుస్తుంది కనుకనే సొరకాయను తరచూ తీసుకోవాలని ఆయుర్వేద నిపుణులు చెబుతారు,ఇందులో కొవ్వుశాతం తక్కువగా ఉండి రక్తంలోని చక్కెర స్థాయులను అదుపులో ఉంచు తుంది. గాయపడిన దీన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

సొర కాయలో పొటాషియం, సోడియం ఇంకా ఎన్నో అవసరమైనమినరల్స్ ఉంటాయి. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బు సమస్యను తగ్గిస్తుంది. వేడిచేసే గుణం ఎక్కువ గలవారు సొరకాయ తినడం వల్ల చలువ చేస్తుంది.

★

❄ తాత్వి'కత' ❄

# వర్తమానంలో జీవించడం

వేర్వేరు గురువుల దగ్గర శిష్యరికం చేస్తున్న ఇద్దరు యువకులు ఓ చోట కలుసుకున్నారు.

ఇద్దరూ పరస్పరం కుశలప్రశ్నలు వేసుకున్నారు. ఆ తర్వాత తమ గురువుల గురించి మాట్లాడుకున్నారు.

వారిలో ఒకడన్నాడు..."మా గురువుగారు మహా మేధావి. తెలుసా...? మనకంతా రోజుకు 24 గంటలేగా ఉండేది. కానీ మా గురువుగారికి మాత్రం ఆ సమయంలోనే 30 గంటలకు సరిపడా పని చేస్తారు" అన్నాడు.

"అలాగా..." అని రెండో శిష్యుడు ఆశ్చర్యంగా చూశాడు.

"అవును, ఆయన రోజూ ధ్యానం చేస్తున్నప్పుడే ఆరోజు ఎవరికి ఏం



చెప్పాలా ? అని ఆలోచిస్తారు. స్నానం చేస్తున్నప్పుడు ఆ రోజు చెప్పవలసిన విషయాలకు అవసరమైన ఉదాహరణల గురించి, వాటిని ఏ విధంగా చెప్పాలి తదితర విషయాల గురించి ఆలోచిస్తారు. అలాగే అన్నం తింటున్నప్పుడు నలుగురికీ చెప్పవలసిన విషయాల గురించి తనలో తానే మాట్లాడుకుంటారు. ఆ తర్వాత ప్రసంగం మొదలుపెట్టి తన మాటలను కుమ్మరిస్తారు. వాటిని వినేవారందరూ పరవశించి పోవలసిందే" అన్నాడు.

"చాలా సంతోషం" అంటూ రెండో శిష్యుడు తన గురువుగారి గురించి చెప్పడం మొదలుపెట్టాడు. "మా గురువుగారూ మహాజ్ఞాని. కానీ ఉన్న గంటలను ఎక్కువ చేసుకుని హైరాన పడరు" అని చెప్పాడు.

"అదెలా" అని మొదటి శిష్యుడు ప్రశ్నించాడు.

"మా గురువు ధ్యానం చేసేటప్పుడు దాని గురించే ఆలోచిస్తారు. మనసు మరి దేనిమీదా పోనివ్వరు. అలాగే స్నానం చేసేటప్పుడు దానిమీదే మనసుం టుంది. అన్నం తినేటప్పుడు తినే ఆహారంపైనే ఉంటుంది మనసంతా. శిష్యులకు పాఠం చెప్పేటప్పుడు తనకు తెలిసిన విషయాలనే ఆసక్తికరంగా చెప్తారు.... అంతే"

దాంతో మొదటి శిష్యుడు "నేనూ మీ గురువుగారి దగ్గరకే రావాలను కుంటున్నాను. నువ్వు నా విషయం ఆయనకు చెప్పి నన్ను చేర్పించు మీ గురువుగారి దగ్గర" అని అన్నాడు.

'చిత్తం శివుడి మీద....'అన్నట్టుకాక చేసే పనిమీదే మనసు నిలపాలి. ఆ సమయంలో ఇతర అంశాల గురించి ఆలోచించి బుర్ర పాడు చేసుకోవడం అనవసరం. అలాంటి వైఖరి కారణంగా దేనికీ న్యాయం చేయలేరు. రెండింటికి చెడిన వారవుతారు.

★

తులసి కన్నీళ్లతో రసజ్ఞ చేతులు అందుకుంది.

"ఇలా జరిగిందేమిటి... నా గుండె కదా ఆగాల్సింది" అంది.

"నువ్వు లేకపోతే తాతయ్య బతకలేడు అమ్మమ్మా" అంది.

"ఇన్ని రోజులూ బతకలేదా? నేను రావటం ఆయన గుండెకి కూడా ఇష్టం లేదనుకుంటాను. ముందు నేను మీ తాతగారిని చూడాలి" అంది ఉద్వేగంగా.

"ఇన్ని సంవత్సరాలు ఆగావు. కొన్ని గంటలు ఆగు. ఇప్పుడు తాతగారు ఎమోషనల్ కాకూడదు. అది మరింత ప్రమాదం. నేను డాక్టర్లను రిక్వెస్ట్ చేస్తాను. దానికి ముందు నేను చేయవలసిన పనుంది. ఈలోగా మనం ఇంటికి వెళ్లి వద్దాం".

"లేదురా... ఆయన్ని చూడకుండా నేను ఇక్కడ నుండి కదలను" అంది తులసి.

"ఐ.సి.యూ. నుండి రూమ్‌కి షిఫ్ట్ చేసేంత వరకూ ఎవరినీ చూడనీయరు అమ్మమ్మా".

"అయినా సరే".

"కనీసం మన రూమ్‌లోకి వెళ్దాం" అంది.

"దూరం నుండి కూడా చూడనివ్వరా?"

"ప్లీజ్ అమ్మమ్మా" అంది రసజ్ఞ.

తులసి మాట్లాడలేకపోయింది.

* * *

రామకృష్ణ బెడ్ మీద పడుకుని సీలింగ్ కేసి చూస్తున్నాడు.

మరో పావుగంటలో అతన్ని రూమ్‌కి షిఫ్ట్ చేస్తున్నారు. అప్పుడు రసజ్ఞ లోపలకు వెళ్లింది.

"రామకృష్ణ గారు కంగారు పడుతున్నారా?" అంది నవ్వుతూ.

"నాకు ఒక్క వాల్వ్ మాత్రమే మూసుకు పోయింది. నా మనవరాలు కంగారు పడింది. ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తే ఇంకెంత ఆందోళన పడేదో".

"నేను డాక్టర్ని... అయినా కంగారు పడాల్సిన వ్యక్తి ఇంకొకరు వున్నారు".

"ఎవరబ్బా?"

"ఊహించండి".

"సరయూ అవుతుంది. మీరిద్దరే కాదు. గోవింద్ బుద్ధా వున్నాడు. రాజన్ వున్నాడు. కొత్తగా వచ్చిన రిత్విక్ వున్నాడు".

"అంతేనా?"

"ఇంకెవరున్నారు?"

"అసలు వ్యక్తిని మరిచిపోయారు. తులసమ్మ గారు కంగారు పడరా?"

రామకృష్ణ ముఖంలో మార్పు వచ్చింది.

"ఇప్పుడు తులసమ్మ మీ దగ్గరకు వస్తే..."

"నువ్వు జోకులు బాగానే వేస్తావు. అయినా తను వస్తే నిన్ను బయటకు వెళ్లమంటుంది. నాకూ మా



ఎండిపై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన



# మహా సంకల్పం

23

ఆయనకు మధ్య నువ్వెందుకు అంటుంది".

"ఆవిడగారు వస్తే నేను మీ మధ్య ఎందుకుంటాను".

"అవునవును".

"ఏంటి అవునవును. అమ్మమ్మ వచ్చింది. నిన్ను చూడాలని మహా ఆరాటపడుతోంది".

అప్రయత్నంగా రామకృష్ణ మంచం మీద నుండి లేస్తున్నాడు.

"ఏంటది. మీరు కుర్రాళ్లనుకుంటున్నారా పేషెంట్".

"ఇప్పుడు నువ్వు డాక్టర్‌వి కాదు. నా మనవరాలివి. నాకు ఏం కాదు" అని మంచం దిగాడు.



రసజ్ఞ తాత చేతులు అందుకుంది.

మెల్లగా నడుస్తున్నారు.

బయట ఓ చోట తులసి కళ్లు మూసుకుని ప్రార్థిస్తోంది. భగవంతుడ్ని. రామకృష్ణ ఆగిపోయాడు.

అప్పుడే కళ్లు తెరిచి తులసి ముఖం పక్కకు తిప్పింది.

ఆమెకు తెలియకుండా రామకృష్ణ దగ్గరకు అడుగులు పడుతున్నాయి. రసజ్ఞ చేతిని వదిలించుకున్నాడు రామకృష్ణ. తులసి వచ్చి అతని గుండెల మీద వాలి పోయింది.

రసజ్ఞ ఆనందంతో కళ్లు తుడుచుకుంటోంది.

గోవింద్ వచ్చాడు.

మరుసటి రోజు సరయూ, రాహుల్ వచ్చారు.

ఇప్పుడు అందరూ రసజ్ఞ ఇంటి దగ్గర వున్నారు. రిత్విక్ వారి ఆనందాన్ని గమనిస్తున్నాడు.

సరయూ-రసజ్ఞలు మాట్లాడుకున్నారు.

"రసా...ఇదో అద్భుతమైన సందర్భం. ఇలాంటి దృశ్యం మనకు పరిమితం కావటమే బాధగా వుంది".

"ఏం చేద్దాం అక్కా?"

"రీ యూనియన్ జరగాలి. మన రెండు కుటుంబాలు కలవాలి. ఇంతకు మించిన పండగ ఇంకేం వుంటుంది?"

"నిజమే. అమ్మమ్మ, తాతయ్యలతో మాట్లాడదాం".

ఇద్దరూ వారి దగ్గరకు వచ్చారు.

సరయూ తన అభిప్రాయం చెప్పింది.

తులసి రామకృష్ణ కేసి చూసింది.

"డాక్టర్ గారి పెళ్లికి మనమందరం కలుసుకుందాం" అన్నాడు.

"నేనసలు పెళ్లి చేసుకోను. అంటే మీరందరూ కలవరా?"

"అలాంటి పిచ్చి మాటలు మాట్లాడకు" అంది తులసి.

"ఎలా చేద్దామంటావు సరయూ" అన్నాడు రామకృష్ణ.

"తాతా ఇది మన కుటుంబాల వరకు పరిమితం చేద్దాం".

"అది ఎక్కడయితే బాగుంటుందో మనం మాట్లాడుకుందాం. ముంబయ్ లోనా, హైదరాబాద్ లోనా? ఇంకెక్కడైనానా? మీరు చెప్పండి".

"రీ యూనియన్ అనే మాట ఎంత అందంగా వుందో తెలుసా? దేశాలుగా విడిపోయిన ఒకే భాష వారు కలిస్తే ఎంత బాగుంటుంది. చిన్నప్పుడు విడిపోయిన పిల్లలూ, అమ్మానాన్నలు ఓ మూడు దశాబ్దాల తర్వాత కలిస్తే ఎంత బాగుంటుంది. ఇలాంటివి సినిమాల్లో చూస్తేనే కళ్ల నిండా నీళ్లు కమ్ముకుంటాయి. కానీ..." అన్నాడు.

"ఏంటి తాతా?" అన్నారు అక్కా చెల్లెళ్లు.

"మనది ఇప్పుడు ఎక్స్టెండెడ్ ఫ్యామిలీ. గోవింద్ వున్నాడు. వాళ్ల కుటుంబం వుంది. అలాగే రిత్విక్ వున్నాడు. అలా అని ఇదేదో వైభవంగా చేయమని నేను అనటం లేదు. ఇంకొందర్ని మనలో కలుపుకుందాం".

"అంతకంటే ఏం కావాలి తాతగారూ. మనందరం కలుసుకుంటే బాగుంటుం దని మేం అనుకున్నాం. మీరు ఎవర్ని పిలిచినా మాకు అభ్యంతరం లేదు" అంది సరయూ.

తులసి కళ్లు తడిగా మారుతున్నాయి.

"ఈ జీవితానికి ఇంతకు మించి ఏమీ అవసరం లేదు" అనుకుంది.

* * *

గోవింద్ బుద్ధ, రిత్విక్ రామకృష్ణ దగ్గరున్నారు.

మనవరాళ్ల ఆలోచనను రామకృష్ణ చెప్పాడు.

"ఈ అవకాశం నాకు ఇవ్వండి సర్. మనం



పి. చంద్రశేఖర ఆజాద్

9246573575

విజయవాడలో జరుపుకుందాం'' అన్నాడు ఉత్సాహంగా.

"దానికి ముందు ఓ పని జరగాలి".

"ఏంటి సర్?"

"ఇది మా కుటుంబానికి పరిమితం కాకూడదు. ఇందులో నీ కుటుంబం వుండాలి. రిత్విక్ కుటుంబం వుండాలి. దాసు కుటుంబం రావాలి. అలాగే విశ్వం రావాలి. ఇంక ఎవరెవరుంటే బాగుంటుందో లిస్టు రాసుకోవాలి".

గౌతమ్ బుద్ధ చిన్నగా తలూపాడు.

"నువ్వేదో సంశయిస్తున్నావు గోవింద్".

"అలాంటిదేం లేదు సర్. మీరు కోరుకున్నట్లు జరుగుతుంది. మనందరం కలుస్తున్నాం" అన్నాడు.

"చాలయ్యా... ఇలా జరుగుతుందని నేను అనుకోలేదు. నాకు ఇప్పుడు కలిగే ఆనందాన్ని...." అంటూ ఆగిపోయాడు.

అప్పుడు ఆద్య నడిచి వస్తుండటం చూసి భ్రుకుటి ముడి పడింది. అంతలోనే ఏదో తృప్తి. దీనంతట ఇది వస్తుందంటే కాస్త బుద్ధి వచ్చివుంటుంది అనుకుంది. అయినా గంభీరంగానే వుండదలుచుకుంది. అప్పుడు చూసింది.

గోవింద్ బుద్ధ వస్తున్నాడు.

నాన్న వస్తున్నాడు.

నమ్మాలనిపించటం లేదు.

ఎన్ని నెలలు, ఎన్ని సంవత్సరాలయింది నాన్నని చూసి.

అప్పటి వరకు గుండెల్లో పేరుకుపోయిన కోపం, ద్వేషం ఏమైపోయాయో తెలియటం లేదు. ఓ శిలలా నిలబడిపోయింది. చిన్నప్పటి నుంచి నాన్న తమ పట్ల చూపించిన ప్రేమ, ఆప్యాయతల దృశ్యాలు పరుగులు తీస్తున్నాయి.

ఆద్య ఆగి అమ్మను చూస్తోంది.



"ఇక నుండి మనందరం కలిసి వుందాం అని నేను అనటం లేదు. ఓ రిక్వెస్ట్. ఎవరు ఎక్కడ వున్నా మనది ఓ కుటుంబం. మీ అందరూ నా దగ్గరకు వస్తానంటే నేను సంతోషపడతాను. అది బలవంతంగా కాదు. మీరు మాట్లాడుకోండి. ఓ నిర్ణయానికి రండి. దానికి ముందు మాత్రం మనందరం విజయవాడలో కలుసుకుందాం. అక్కడ నా గురువు రామకృష్ణ కుటుంబం వస్తుంది. అక్కడ ఇలాంటి పరిస్థితే, పట్టుదలలే. ఆయన మనందరం కలుసుకుందాం అన్నారు. నువ్వూ, ఆదర్శ్ రాగలరా అఖిలా" అని దీనంగా అడిగాడు.

"మీరు ఎమోషనల్ కావద్దు. ఎప్పటికయినా గోడలు బద్దలు కావాల్సిందే. మనం చేయలేని పనులను కొత్త తరం చేయగలుగుతారు".

ఆయన రిత్విక్ కేసి చూసాడు.

"నాకు బెర్లిన్ గోడను కూల్చుతున్న దృశ్యం తలపుకొస్తోంది సార్" అన్నాడు తను.

"నేనూ, రిత్విక్ రేపు వెళ్తాం, అక్కడ ఏర్పాట్లు నేను చూస్తాను" అన్నాడు గోవింద్.

"రిత్విక్ కూడానా?"

"తనని మీ దగ్గర వుంచమంటారా?"

రామకృష్ణ ఆలోచించాడు.

"పోనీ తీసుకు వెళ్లు. అతని అవసరం నీకే ఎక్కువ వుంది" అన్నాడు.

* * *

అక్కడ నుండి ఇండియా బయలుదేరే ముందు గోవింద్, ఆద్య, శ్వేతలతో మాట్లాడాడు.

రిత్విక్, హారికతో మాట్లాడాడు.

"ఇండియా వస్తున్నాను హారికా" అన్నాడు.

"పెద్దాయనకి ఎలా వుంది?"

"బాగానే వుంది. నువ్వు అందర్నీ చూడబోతున్నావు" అన్నాడు ఆనందంగా.

* * *

అఖిల ఇంట్లో నుండి బయటకు వచ్చింది.

గోవింద్ ముందుకు నడిచి వచ్చి కూతురు దగ్గర ఆగాడు.

అతని కళ్లల్లో ప్రేమ కురుస్తోంది.

ఓ చల్లటి పవనం ఇరువుర్ని తాకుతోంది.

తన ముందు ఓ దివ్యమూర్తి ప్రత్యక్షమైనట్లు, తన ప్రమేయం లేకుండా చేతులు జోడించింది.

గోవింద్ బాహువులు చాచాడు.

ఆమె అతని పాదాల మీద పడిపోయింది.

మెల్లగా లేవనెత్తి గుండెలకు హత్తుకున్నాడు.

అలా కొద్ది క్షణాలు.

ముగ్గురూ ఇంటి లోపలకి వెళ్లారు.

మామగారిని చూడగానే ఆదర్శ్‌లోనూ అలాంటి భావోద్వేగమే....

రెండు చేతులూ అందుకున్నాడు...

"మావయ్య గారూ" అని మాటలు రాని స్థితిలో. మనుషులెంత అల్ప సంతోషులు అనిపించేలా వుందా దృశ్యం.

"బాగున్నావా ఆదర్శ్" అంటున్నాడు.

గదిలోపల వున్న రాజేశ్వరికి ఆ స్వరం వినిపించి ఉలిక్కి పడింది. అడుగులు పడుతున్నాయి. గది బయట ఆగిపోయింది. పెదవులు వణుకుతున్నాయి. శరీరం కంపిస్తోంది.

ఎన్ని మాటలు, ఎన్ని బాణాలు, ఎంత ద్వేషం, ఎంతెంత అసహనం, జీవి తంలో ఇంకోసారి ఇతని ముఖం చూడకూడదు అనుకున్న క్షణాలు.

పక్కకు చూసింది.

ఆద్య ముఖంలో చిరునవ్వు.

మరో లోకంలో వున్న అఖిల.

గోవింద్ ఆమె కేసి తిరిగాడు.

మెల్లగా ఆమె ముందు నిలబడ్డాడు.

పంతాలు, పట్టింపులు ఎప్పుడూ శాశ్వతం కాదు.

కుటుంబంలోని తియ్యదనం అది.

స్నేహంలోని మాధుర్యం అదని ఆద్య అనుకుంటోంది.

గోవింద్ రాజేశ్వరి చేతిని అందుకున్నాడు.

ఇద్దరికీ మాటలు రావటం లేదు.

నన్ను క్షమించవూ అని ఒకరి నొకరు అడుగుతున్నట్లు వుంది.

రాజేశ్వరి కళ్లల్లో నీటి సుడులు.

"ఆద్యా, అమ్మమ్మకీ, తాతయ్యకి కాఫీ ఇవ్వు" అంది అఖిల.

''కాదు కాదు స్వీట్ వుంది. తీసుకురా'' అంటోంది.

"ఇది మన గది కదూ" స్వగతంగా అన్నాడు గోవింద్. "అవును. మన ఇద్దరి గది. ఇది మనం కొనుక్కున్న ఇల్లు" అంది మెల్లగా రాజేశ్వరి.

* * *

గోవింద్ అందర్నీ కూర్చో బెట్టుకుని చెప్పాడు.

"మన చెడ్డ రోజులన్నీ కరిగిపోయాయి. ఇలాంటి కలయిక ఎవరో ఒకరి మరణం తర్వాత అనుకున్నాను. ఆద్య, శ్వేతలు మనల్ని కలుపుతారు అనుకోలేదు".

అఖిల ఆద్య భుజం మీద ప్రేమగా నొక్కింది.

"ఇక నుండి మనందరం కలిసి వుందాం అని నేను అనటం లేదు. ఓ రిక్వెస్ట్. ఎవరు ఎక్కడ వున్నా మనది ఓ కుటుంబం. మీ అందరూ నా దగ్గరకు వస్తానంటే నేను సంతోషపడతాను. అది బలవంతంగా కాదు. మీరు మాట్లాడుకోండి. ఓ నిర్ణయానికి రండి. దానికి ముందు మాత్రం మనందరం విజయవాడలో కలుసుకుందాం. అక్కడ నా గురువు రామకృష్ణ కుటుంబం వస్తుంది. అక్కడ ఇలాంటి పరిస్థితే, పట్టుదలలే. ఆయన మనందరం కలుసుకుందాం అన్నారు. నువ్వూ, ఆదర్శ్ రాగలరా అఖిలా" అని దీనంగా అడిగాడు.

"నాన్నా...." అంది కన్నీళ్లతో...

"చాలు. నేను స్వప్నా వాళ్లని కలవాలి. సమయం ఎక్కువ లేదు. మనందరం మన ఇంటి దగ్గర మాట్లాడుకోవచ్చు. ఇంకొంతమంది మిత్రులు వస్తారు" అన్నాడు గోవింద్.

"ఈ రోజు అమ్మా-నాన్న, నేనూ విజయవాడ వెళ్తాం తాతగారూ" అంది ఆద్య.

**(వచ్చేవారం ముగింపు)**






# పాక్‌ను సలుపుతున్న ఆక్రమిత కశ్మీర్ రాచపుండు

**ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ ఆందోళనలతో అట్టుడికిపోతోంది. పెరుగుతున్న ధరలు, విద్యుత్ టారిఫ్‌లకు వ్యతిరేకంగా అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలు పరాకాష్టకు చేరుకున్నాయి. జమ్ము- కశ్మీర్ ప్రజల జీవన విధానంతో పోల్చుకొని తమ దుస్థితికి పాకిస్తాన్ కారణమంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. తమను జమ్ము-కశ్మీర్‌లో కలిపేయాలన్న డిమాండ్లు సర్వత్రా వినిపిస్తున్నాయి. గతంలో ప్రధాని నరేంద్రమోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇటీవల కేంద్రమంత్రి, మాజీ సైన్యాధిపతి వి.కె.సింగ్‌లు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై చేసిన ప్రకటనలు, పీఓకే ప్రజలు వారంతట వారే భారత్‌లో కలిసిపోతారన్న అభిప్రాయాన్ని కలిగించాయి. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే, అక్కడి పరిణామాలు ఆ దిశగానే కొనసాగుతున్నట్టు స్పష్టమవుతోంది.**

---

సైనికచర్య జరిపితే ప్రజల పరంగా, అంతర్జాతీయంగా వ్యతిరేకత రావచ్చు. అదే ప్రజలే తిరుగుబాటు చేస్తే, ఏ ప్రభుత్వం, అంతర్జాతీయ సమాజం వేలెత్తి చూపడం సాధ్యంకాదు. భారత్ అనుసరిస్తున్న వైఖరి ఇదే కావచ్చు. అన్ని రంగాల్లో బలహీనపడిన పాక్‌ను తేలిగ్గా ఓడించే పరిస్థితి ఉన్నప్పటికీ, భారత్ వ్యూహాత్మక మౌనం అనేక అనుమానాలకు తావిస్తోంది. అయితే గత ఏడు దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని విధంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల్లో ఈ స్థాయిలో పాక్ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం కావడానికి అక్కడి పాలకులు, సైన్యం అనుసరించిన విధానాలే కారణం. వీటికితోడు భారత్ అనుసరించిన జమ్ము-కశ్మీర్ అభివృద్ధి వ్యూహం, కశ్మీర్ ఉగ్రవాదాన్ని అణచివేసిన వైనం ఉత్తమ ఫలితాలిచ్చా యనే చెప్పాలి. ముందుగా పాక్ ప్రచారం చేస్తున్నట్టు జమ్ము -కశ్మీర్‌లో పోరాటం లేదు. శాంతిసుస్థిరతలు నెలకొన్నాయని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతోందన్న సత్యాన్ని భారత్ ప్రపంచానికి తెలియజెప్పడంలో విజయం సాధించడం ప్రధాన అంశం కాగా, పీఓకేలో ప్రజల దుర్భరస్థితి ప్రపంచానికి వెల్లడి కావడంతో, అంతర్జాతీయ సమాజానికి పాక్ కపటనాటకం స్పష్టం కావడం రెండో అంశం.

ప్రముఖ కశ్మీరీ జర్నలిస్టు, రచయిత ఖలీద్ జహంగీర్ ఇటీవల 54వ ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి (యుఎన్‌హెచ్‌ఆర్‌సి) సమావేశంలో మాట్లాడుతూ, పాకిస్తాన్ జమ్ము-కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించడం గమనార్హం. పీఓకేలో పాక్ అకృత్యాలపై ఐక్యరాజ్యసమితి వేదికపై సంబంధిత ప్రతినిధుల వాణి వినిపిస్తుండటం మారిన పరిస్థితికి సంకేతం.

**భారత్‌పై విద్వేషం**

ఒక పాకిస్తాన్ విశ్లేషకుడి చెప్పిన ప్రకారం, 'కశ్మీర్‌లో విజయం సాధించేందుకు దేశంలో భారత్ పట్ల విపరీతమైన ద్వేషాన్ని ప్రచారం చేశారు. పాఠ్య పుస్తకాల్లో భారత విద్వేషాన్ని నూరిపోసి, విద్యార్థులను హిందూ, భారత వ్యతిరేకులుగా తయారుచేశారు. ఫలితంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుబడిన వర్గాలకు చెందిన పాక్ విద్యార్థులు ఇప్పుడు మతమౌఢ్యంతో, ఉగ్రవాదులుగా తయారయ్యారు". పాక్‌లో ప్రజ్వరిల్లుతున్న అశాంతికి ప్రధాన కారణం వీరే! పాకిస్తాన్ అనుసరిస్తున్న కశ్మీర్ విధానానికి పాక్‌లోని మేధావులు, మీడియా నుంచి పెద్దగా మద్దతు లభించలేదన్నదాంట్లో నిజం ఉన్నప్పటికీ, పాక్ సమాజం మాత్రం ఇందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోంది. భారత్‌పై విద్వేషంతో కూడిన విద్యనభ్యసించి బయటకు వచ్చిన వారికి ఉపాధి అవకాశాలు లేవు. వీరికి తెలిసింది ఒక్కటే, కశ్మీర్ కోసం పోరాడడం. ఆధునిక విద్య లేదు. ఫలితంగా నేరమయమైన కశ్మీర్ పోరాటం ఒక్కటే వీరికి ఆదాయవనరైంది. దీనికితోడు ఉగ్రవాద చర్యలో పాల్గొనే యువకుడు మరణిస్తే, అతని కుటుంబం బాధ్యతను అతడిని నియమించిన సంస్థే స్వీకరించడమనే ప్రయోజనం వీరు ఉగ్రవాదంవైపు మళ్లడానికి మరో కారణం. ఇటువంటి ప్రయోజనం ప్రపంచంలోని మరే ఇతర ఉగ్రవాదసంస్థల్లో కనిపించదు. నిరుద్యోగం, జనాభా పెరుగుదల వంటి సమస్యలతో సతమతమవుతూ ఉపాధి అవకాశాలు శూన్యమైన


పాకిస్తాన్‌లో నిరుద్యోగ యువకులు ఇటువంటి కార్యకలాపాలకు ముందుకు రావడానికి ప్రధాన కారణం ఉగ్రవాద సంస్థలు కల్పిస్తున్న ఇటువంటి ప్రయోజనాలే! అంతేకాదు, పాకిస్తాన్‌లోని చిన్నాచితకా రాజకీయ గ్రూపులు, మతసంస్థలు, ఉగ్రవాద సంస్థలకు కశ్మీర్ సమస్య రాజకీయ ఉపాధిని కల్పిస్తోంది. ఫలితంగా ఈ సంస్థలు మీడియాలో ప్రచారం పొందుతున్నాయి. ఆ విధంగా కశ్మీర్ సమస్య వీటి మనుగడను ప్రశ్నార్థకం చేసింది. కనుక, అటువంటి యత్నాలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటూ వస్తున్నాయి. ఆయా దేశాలు తమ ప్రయోజనాలకు అనుగుణంగా వీటికి నిధులు అందిస్తుండటంతో, మత ఛాందసవాద సంస్థల కింద పనిచేసే సాయుధ ముఠాలు నీతినియమాలు, నిబంధనలకతీతంగా వ్యవహరిస్తూ మారణ హోమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. ఇది కశ్మీర్ శాంతి ప్రక్రియకు ప్రధాన సమస్య!

**కర్మ రిటర్న్స్**

నిర్ణయాధికారం సైన్యం చేతిలో ఉండగా, 'చిన్నస్థాయి పోరాటం'ను నిరంతరం కొనసాగించడం ద్వారా తన రాజకీయ ప్రయోజనాలను సాధించాలన్నది ప్రస్తుతం పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానం. ఇందులో భాగంగానే కశ్మీర్‌లో ఉగ్రవాదులను ప్రవేశపెడుతూ వచ్చింది. ఆ విధంగా జిహాద్‌ను కశ్మీర్‌లో ప్రోత్సహించడం తనకు కూడా ఎంత ప్రమాదమో ఇప్పుడు పాకిస్తాన్‌కు తెలిసొస్తోంది. కశ్మీర్‌కు 'స్వాతంత్ర్యం' మాట అట్లా ఉంచి, ఇప్పుడు బెలూచిస్తాన్, సింధ్ ప్రావెన్స్, గిల్గిట్ బాల్టిస్తాన్, వాయువ్య సరిహద్దు ప్రాంతం, పీఓకే ప్రాంతాలు నిత్యాగ్నిగుండాన్ని తలపిస్తున్నాయి. జమ్ము-కశ్మీర్ మాట అట్లా వుంచి, పీఓకే ప్రజలు భారత్‌లో విలీనం కావడానికి ఆందోళనలు చేపట్టడం, జిహాద్ బూమరాంగ్ అయిందనడానికి ప్రత్యక్ష నిదర్శనం. 'కర్మ రిటర్న్స్' అంటే ఇదే!

**తప్పుడు వార్తలు**

కశ్మీర్, సియాచిన్ అంశాల్లో భారత్ అన్యాయం చేస్తున్నదంటూ పాకిస్తాన్ విపరీతంగా ప్రచారం చేసింది తప్ప ఈ సమస్యల్లో తన దుష్ట పాత్రను బయటపెట్టలేదు. మీడియాకు కూడా మానవహక్కుల ఉల్లంఘనపై ఏకపక్ష వార్తలే అందాయి. సైనిక ఉక్కు సంకెళ్ల మధ్య ఉండే పాక్‌లో మీడియాకు స్వేచ్ఛ ఉంటుందనుకోవడమంత అమాయకత్వం మరొకటుండదు. పీఓకేలో పాక్ ప్రభుత్వం చేస్తున్న దురాగతాలు ఇప్పటివరకు బయటి ప్రపంచానికి వెల్లడి కాలేదు. భారత్‌లో ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ ఉన్నది కనుక ఎంతసేపూ జమ్ము-కశ్మీర్‌పై తప్పుడు వార్తల ప్రచారం తప్ప, పీఓకే అసలు వాస్తవాలు ప్రపంచానికి తెలియడం లేదు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యూహంతో నిజాలేంటో బయటి ప్రపంచానికి వెల్లడవుతున్నాయి.




**జమలాపురపు విఠల్‌రావు**

సీనియర్ జర్నలిస్ట్


**చిత్తశుద్ధి ఎక్కడ?**

సమస్యను సజీవంగా ఉంచేందుకు పాకిస్తాన్ ఎప్పటికప్పుడు "కశ్మీరీల స్వాతంత్ర్యం" అన్న నినాదాన్ని ముందుకు తీసుకొస్తూ, ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని అమలు చేయాలని కోరుతుంటుంది. ఇక్కడా పాక్‌కు చిత్తశుద్ధి లేదు. యు.ఎన్. తీర్మానంలోని రెండో క్లాజ్‌ను పక్కనబెట్టి, మూడో క్లాజ్‌ను మాత్రమే అమలు చేయాలని కోరుతోంది. యు.ఎన్. రెండో క్లాజ్ ప్రకారం పాకిస్తాన్ ముందు తాను ఆక్రమించిన కశ్మీర్ నుంచి సైన్యాన్ని వెనక్కి తీసుకోవాలి. అప్పుడే మూడో క్లాజ్ ప్రకారం ప్రజాభిప్రాయసేకరణ జరపాలని పేర్కొంటోంది. ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందం ప్రకారం కశ్మీర్ సమస్యను కేవలం ద్వైపాక్షికంగానే పరిష్కరించుకోవాలి. ఫలితంగా యు.ఎన్. తీర్మానాలకు విలువలేకుండా పోయింది. అటువంటప్పుడు మళ్లీ ఈ తీర్మానాల పాటే పాడటం, రెండో క్లాజ్‌ను పట్టించుకోకుండా మూడో క్లాజ్‌ను మాత్రమే అమలు చేయాలనడం దాని జిత్తులమారితనానికి నిదర్శనం. "కశ్మీర్‌కు స్వాతంత్ర్యం" అజెండాతో ముందుకు వచ్చి, దాన్ని సాధించిన తర్వాత, కశ్మీర్‌ను పూర్తిగా తనలో కలిపేసుకోవాలన్నది పాక్ కుయత్నం. భారత్ ఎట్లాగూ తిరస్కరిస్తుంది కనుక, ఈ ప్రణాళిక ప్రకారం కశ్మీర్‌లోకి నిరంతరాయంగా చొరబాట్లను ప్రోత్సహించడం ద్వారా పాక్ ఉగ్రవాదాన్ని ఒక పరిశ్రమగా మార్చేసింది. దీనివల్ల ప్రధానంగా ప్రయోజనం పొందింది పాక్ సైన్యం మాత్రమే. ఈ 'పరిశ్రమ' కొనసాగినంత కాలం, సైన్యానికి నిధుల కేటాయింపులో ఎవరూ ప్రశ్నించడానికి వీలుండదు.

**370 అధికరణ రద్దు**

2019లో 370వ అధికరణాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన తర్వాత పాకిస్తాన్ దీనిపై గగ్గోలు పెట్టింది. వెంటనే విషయాన్ని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కొఆపరేషన్ (ఓఐసీ)దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, 2020, నవంబర్‌లో నైజిర్‌లోని నియామేలో జరిగిన ఈ సంస్థ సమావేశంలో కశ్మీర్‌కు అనుకూలంగా సభ్యదేశాల మద్దతును పాకిస్తాన్ కూడగట్టలేక పోయింది. ఓఐసీ దేశాలు ఇప్పుడు ఆర్థికంగా




ఉద్గమిస్తున్న భారత్‌ను చూస్తున్నాయి తప్ప, కశ్మీర్‌ను పట్టించుకోవడంలేదన్నది స్పష్టం. దీనికి కారణం పాకిస్తాన్‌తో పోలిస్తే భారత్ తమకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. పాక్ ఆర్థిక వ్యవస్థ కంటే భారత్ ఆర్థిక వ్యవస్థ తొమ్మిది రెట్లు పెద్దది. సహజంగానే భారత్‌లో వర్తక, వాణిజ్యాలకు అవకాశాలు అధికం. కశ్మీర్‌లో శాంతి సుస్థిరతలను నెల కొల్పడం ద్వారా గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్తాన్ వల్ల కాని పనిని భారత్ చేసి చూపించి, తానొక గొప్ప శక్తిమంతమైన దేశంగా నిరూపించుకుంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకు భారత్‌తో 121.34 బిలియన్ డాలర్ల వాణిజ్య సంబంధాలుండగా, పాక్‌తో 19 బిలియన్ డాలర్లు మాత్రమే. 370 అధికరణాన్ని రద్దుచేసిన మూడు వారాల్లోనే యు.ఎ.ఇ, బహ్రైన్‌లు మోదీకి తమ దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను ప్రదానం చేసి భారత అనుకూల వైఖరిని ప్రకటించుకున్నాయి. తర్వాత కశ్మీర్ విషయంలో మధ్య ప్రాచ్య దేశాల వ్యవహారశైలిలో మార్పురావడం గమనార్హం. ఈ స్థితిలో పాక్ మతాన్ని చూపుతూ మధ్యప్రాచ్య దేశాల నాయకుల మద్దతును కూడగట్టడం చాలా కష్టం!

**పాక్‌ను దెబ్బకొట్టిన భారత్**

ఇటీవల జరిగిన జి-20 దేశాల సదస్సులో భాగంగా ప్రపంచంలోని ముఖ్యమైన 20 దేశాలను కశ్మీర్‌కు రావడం ద్వారా అక్కడ ఉగ్రవాద సమస్య లేదని శాంతిసుస్థిరతలు పరిఢవిల్లుతున్నాయని ప్రపంచానికి భారత్ తెలియజెప్పగలిగింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ సంస్థ 60 మిలియన్ డాలర్ల పెట్టుబడితో జమ్ము-కశ్మీర్‌లో షాపింగ్, ఆఫీస్ కాంప్లెక్స్‌లను నిర్మించనుంది. జమ్ము-కశ్మీర్‌లోకి వచ్చిన తొలి విదేశీ పెట్టుబడి ఇది. కశ్మీర్‌లోకి విదేశీ పెట్టు బడులను మరింతగా ఆహ్వానించడానికి భారత్ తెలివిగా, సమర్థంగా జి-20 సమావేశాన్ని ఉ




పయోగించుకొని, పాక్ కశ్మీర్ విధానాన్ని తెరమరుగు చేయగలిగింది.

**పాలస్తీనాపై మారుతున్న భారత్ వైఖరి**

1947 నుంచి భారత నాయకత్వం పాలస్తీనాకు మద్దతు పలుకుతూ రావడా నికి ప్రధాన కారణం, కశ్మీర్ విషయంలో మధ్యప్రాచ్యం సహా ముస్లిం ప్రపంచం నుంచి, అదే సమయంలో కశ్మీర్‌లోని ముస్లింల నుంచి తగిన మద్దతు సంపాదిం చడానికి మాత్రమే. ఎప్పుడైతే అరబ్ దేశాలు ఇజ్రాయెల్‌తో సంప్రదింపులు జరుపుతూ శాంతిప్రక్రియ మొదలుపెట్టాయో, భారత రాజకీయనేతల్లో పాలస్తీనాపై పునరాలోచన మొదలైంది. వెంటనే ఇజ్రాయెల్‌తో సంబంధాలు పెంచుకోవడానికి భారత్ ముందడుగువేసింది. అప్పటికే ఇంటెలిజెన్స్, డిఫెన్స్ రంగాల్లో సహకారం అందిస్తున్న నేపథ్యంలో 1990 పి.వి.నరసింహారావు హయాం నుంచి ఇజ్రాయెల్‌తో సంబంధాలు మెరుగుపరచుకోవడం ప్రారంభమైంది. 1999 తర్వాత భారత్–ఇజ్రాయెల్ దేశాల మధ్య ఆయుధ వ్యాపారం ఊపందుకుంది. దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే, పాలస్తీనాకు మద్దతి చ్చినప్పటికీ, భారత్‌కు అరబ్ దేశాల వల్ల ఉపకారం జరగలేదన్నది నిష్ఠుర సత్యం. 1962లో చైనా మన భూభాగాలను ఆక్రమించుకున్నప్పుడు అప్పటి ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్ కేవలం మధ్యవర్తిత్వం వహిస్తానని చెప్పాడు తప్ప అండగా నిలబడలేదు. కానీ సూయెజ్ సంక్షోభంలో నెహ్రూ ఆయనకు పూర్తి మద్దతు పలకడం గమనార్హం. అప్పుడు ఇజ్రాయెల్ అధ్యక్షుడు డేవిడ్ బెన్ గురియన్ మనకు సంఘీభావం తెలపడమే కాదు ఆయుధాలు సరఫరా చేస్తానని నెహ్రూకు లేఖ రాశారు. భారత్–పాక్ యుద్ధాల్లో, కశ్మీర్ విషయంలో అరబ్ దేశాలు పాకిస్తాన్‌కే మద్దతిచ్చిన సంగతి మరువరాదు. 1965, 1971పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధాల్లో ఇజ్రాయెల్ మనకు మద్దతుగా నిలిచినా దౌత్య సంబంధాలను పెంచుకోవడానికి గత ప్రభుత్వాలు ముందుకు రాలేదు. 1999 కార్గిల్ యుద్ధంలో కూడా ఇజ్రాయెల్ మనకు ఆయుధాలు సరఫరా చేసిన సంగతి గుర్తుంచు కోవాలి. 1999 తర్వాతి కాలంలో ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్ (ఓఐసీ) కశ్మీర్‌పై ఎటువంటి ప్రకటనలు చేసినా, అరబ్‌దేశాలతో మన సన్నిహిత సంబంధాలు అప్రతిహతంగా కొనసాగుతున్నాయి.


**పాక్‌తో మధ్యప్రాచ్య దేశాల విరోధం**

పాకిస్తాన్‌తో ఉన్న విరోధం కొన్ని మధ్యప్రాచ్య దేశాలకు చిక్కుముడిగా మారింది. దీని ముందు భారత్ లేదా కశ్మీర్ వాటికి ఒక సమస్యగా కనిపించ లేదు. 370 అధికరణాన్ని, 35ఎ ఆర్టికల్‌ను రద్దుచేయడం ద్వారా భారత నాయకత్వం పాక్‌కు ఉన్న ఈ ప్రతికూలతను తనకు అనుకూలంగా మలచుకుంది. ఓఐసీలో ఉన్న అనేకం నిరంకుశ ప్రభుత్వాలే అయినప్పటికీ, ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా పక్కన పెట్టడం వాటికి సాధ్యంకాదు. 2011నాటి అరబ్ స్ప్రింగ్ వంటి ఉద్యమం మళ్లీ వస్తే మొట్ట మొదట దెబ్బతినేది సౌదీ, ఇరాన్‌లే. మధ్యప్రాచ్యంలో చోటు చేసుకున్న అరబ్ స్ప్రింగ్‌కు ఎంతోమంది చాలా కారణాలు చెప్పవచ్చు. కానీ ప్రస్తుతం పాక్ రాజకీయాల్లో జరుగుతున్నది సరిగ్గా ఇంటువంటి ఉద్యమమేనని చెప్పాలి. ఇప్పుడు బెలూచిస్తాన్, సింధ్ ప్రావిన్స్, గిల్గిట్ బాల్టిస్తాన్, వాయువ్య సరిహద్దు ప్రాంతం,పీఓకే ప్రాంతాలు అల్లకల్లోలంగా మారిన నేపథ్యంలో పాకిస్తాన్ ప్రజల్లో కూడా సరిగ్గా ఇటువంటి బోధ కలిగితే వ్యవస్థలోనే సమూల మార్పులు చోటుచేసుకోక తప్పదు.

పీఓకేను చైనాకు 99 ఏళ్లపాటు లీజుకివ్వాలని పాక్‌లోని కొందరు నిపుణులు చేసిన సూచనను అప్పటి ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ తిరస్కరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం దేశ సార్వ భౌమాధికారాన్ని ఈ విధంగా తాకట్టు పెట్టడం సమర్థనీయం కాదని ఆయన భావించారు. ఉయిఘర్ ముస్లింలపై చైనా దాష్టీకాలు బాగా తెలిసిన పీఓకే ప్రజలు తిరుగుబాటు చేసి తాము జమ్ము–కశ్మీర్‌లో కలిసిపోతామని ఉద్యమిస్తారన్న భయం మరో కారణం.

**పాక్...కిం కర్తవ్యం?**

మరిప్పుడు పాకిస్తాన్ ఏం చేయగలదు? అల్–ఖాయిదా, తాలిబన్, ఐ.ఎస్. ఉగ్రవాద సంస్థలు తమ దేశంలో స్థావరాలను ఏర్పాటు చేసుకొని నిరుద్యోగ యువతను రిక్రూట్ చేస్తుంటే నిస్పృహా యంగా చూడటం తప్ప! ఆర్థిక పరిస్థితి ఇంత దయనీ యంగా ఉన్నా సైనిక బడ్జెట్ 2010–19 మధ్య కాలంలో ఏకంగా 70 శాతం పెరగడాన్ని ఏవిధంగా అర్థంచేసు కోవాలి? శాంతియుత ఆర్థికాభివృద్ధి తోనే ప్రగతి సాధ్యమనే సత్యం పాక్‌కు ఎప్పటికైనా బోధపడుతుందా? అన్నది ప్రశ్నార్థకమే. కేవలం భారత్ నుంచి కశ్మీర్‌ను పొందాలన్న ఏకైక లక్ష్యంతో కొన్ని దశాబ్దాలుగా రక్తం చిందించడం, ధన నష్టం తప్ప పాకిస్తాన్ సాధించిం దేమీ లేకపోగా సమస్య మరింత సంక్లిష్టమై ఇప్పుడు తనే పీఓకేను కోల్పోయే పరిస్థితికి దిగజారింది. గతంలో యు.ఎస్.ఏ, ఓఐసీ, చైనా వంటి దేశాల మద్దతు లభించినప్పటికీ, ఇప్పుడు పరిస్థితి భిన్నం. అవి బలోపేతమైన భారత్‌తో సంబంధాలను కోరుకుంటున్నాయి. మతమౌఢ్యం కూడు పెట్టదన్న సత్యాన్ని అర్థం చేసుకోలేని పాకిస్తాన్ ఇక దేశీయంగా, అంతర్జాతీయంగా తీవ్ర సమస్యలు ఎదుర్కోక తప్పదు. కశ్మీర్ పోరాట యోధులకు నైతిక మద్దతునిస్తామని చెబుతున్న పాకిస్తాన్ నిజానికి ఇస్లామిక్ మిలిటెంట్లకు మద్దతునిచ్చింది. దీని ఫలితం విధ్వంసం రూపంలో అనుభవిస్తోంది. ★






# అపరాజితా!

అశాంతి, అవినీతి, అవిద్య, అత్యాశ, అసహనం, అహంకారాదులను త్యజించి సుఖంగా జీవించేందుకు, వ్యక్తి మానసికంగా ఉన్నత స్థానం పొందేందుకు, జ్ఞాన సముపార్జనకు దుర్గాదేవి ఆరాధన ప్రత్యేక మార్గమని చెబుతారు. లోకజనని జరిపిన అసుర సంహారానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ విజయదశమి. ఈ పండుగ పేరు తలచగానే ఒక ధైర్యం ఆవహించి, శక్తులన్నీ ఒక్కసారిగా చైతన్యవంతం/జాగృతమవుతాయి. సకలలోక మాతను ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు శరన్నవరాత్రులలో వివిధ అవతారాలలో అర్చించి, దశమినాడు అపరాజితగా ఆరాధిస్తారు. అపరాజిత అంటే పరాజయం ఎరుగని, అప్రతిహత. ఎదురులేనిది.విజయదశమి పర్వదినంనాడు అమెను ప్రత్యేకంగా అర్చించడం అనాదిగా వస్తోంది.

విజయదశమి అనగానే అనేక స్ఫూర్తిమంతం, అర్థవంతమైన విశేషాలు, జగన్మాత వైభవం సాక్షాత్కరిస్తాయి. సమస్త భువనాలకు ఆవలగల సర్వలోకం 'మణిద్వీపం'. వజ్రవైడూర్య మాణిక్య మరకత మణిరత్నాదులతో జగన్మాత శోభను జగజ్జేయమానం చేస్తుందట. అక్కడి చింతామణి గృహంలో రక్త(ఎర్రటి)వస్త్రాలు, కస్తూరికాది లేపనాలతో ఆదిశక్తి శ్రీచక్రం మధ్యలో పంచ బ్రహ్మాసనంపై లలితాదేవి/ భువనేశ్వరీ మాతగా కొలువుదీరి ఉంటుందని 'దేవీ భాగవతం' పేర్కొంటోంది. అభీష్టాలు నెరవేర్చే కల్పవృక్షం, కామధేనువు కోవకు చెందినదే చింతామణి. అలాంటి చింతామణులతో నిర్మితమైన గృహం ఆమె ఆవాసం. ఆ గృహం ప్రళయకాలంలో సంకుచితమై తిరిగి వర్ధిల్లుతుందని పురాణగాథ.

**అపరాజిత ఆరాధన**

దుర్గాదేవికి గల అనేక నామాలలో 'అపరాజిత' (పరాజయం లేనిది)ఒకటి. ఆమె విజయానికి అధిదేవత. విజయ దశమి నాడు ఆమెను ఆరాధిస్తే జయం కలుగుతుందని విశ్వాసం. ఆమె విజయంతో పాటు మోక్షాన్ని ప్రసాదిస్తుందని విశ్వాసం. 'అపరాజిత' ప్రకృతిని ఆవహించి ఉంటుందని, అమెను పూజించడం వల్ల శత్రుభయం పోయి జీవితం సుఖశాంతులతో సవ్యంగా సాగుతుందని నమ్మకం. అన్ని జీవులలోనూ ఆమె శక్తి రూపంలో ఉంటుంది. 'యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా/ నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమ:' అని అపరాజిత స్తోత్రం చెబుతోంది 'సర్వకామ్యార్థ సాధనం అపరాజిత పూజనం' అని చింతామణి గ్రంథకారుడు పేర్కొన్నాడు. ముఖ్యంగా ఆశ్వీయుజ శుద్ధ దశమి నాడు అపరాజితను అర్చించాలని శాస్త్రవచనం. రావణ సంహారానికి ముందు శ్రీరాముడు అపరాజితను ఆరాధించాడని పురాణ వచనం. పూర్వం రాజులు జైత్రయాత్రకు బయలుదేరే ముందు అపరాజిత (పరాజయం లేని) దేవతను అర్చించేవారు. ఆయుధాలతో పాటు సైన్యంలోని ఏనుగులు, గుర్రాలు, రథాలను పూజించేవారు. అప్పట్లో దీనిని వీరుల పండుగ అనేవారు. ఆధునిక కాలంలో తమతమ వృత్తి పరికరాలను పూజిస్తున్నారు. వృత్తే దైవం అనే భావనతో పాటు వృత్తి, వ్యక్తి ధర్మమే దేశధర్మమనే సందేశం ఇందులో ఇమిడి ఉందని పెద్దలు చెబుతారు. శరన్నవ రాత్రులలో దేవీ పూజతో పాటు విజయదశమి నాడు ప్రత్యేకంగా జరిపే కార్యాలు శమీపూజ, సీమో ల్లంఘన, పాలపిట్ట దర్శనం.

**శమీపూజ**

చెట్లను దేవతా స్వరూపాలుగా భావించడం మన సంస్కృతీ సంప్రదాయాలు. అందునా దేవతా వృక్షా లకు మరింత ప్రత్యేకత. అలాంటిదే శమీ (జమ్మి) వృక్షం. 'శమీ' అంటే పాపాలను, శత్రువులను నశింప చేసేది అని అర్థం. ఈ వృక్షంలో అపరాజిత దేవి కొలువై ఉంటుందంటారు. రామాయణ, మహా భారతఇతిహాసాలపరంగా శమీపూజకు ప్రాముఖ్యం ఉంది.

రావణ సంహరణానంతరం రాముడు అయోధ్య వెళ్లే ముందు శమీవృక్షాన్ని పూజించాడని వ్రత గ్రంథాలు పేర్కొంటున్నాయి. భారత కథ ఆధారంగా ఆయుధపూజ చేయాలనే ఆచారం ప్రాచుర్యంలోకి వచ్చింది. ఉత్తరగోగ్రహణ సమయంలో అర్జునుడు జమ్మి చెట్టు సహా దానిపై గల ఆయుధాలను పూజిం చాడు. నక్షత్ర దర్శనం తరువాత విజయయాత్ర చేపట్టే వారు.'శమీ శమయతే పాపం శమీ లోహిత కంటకా/ ధరత్ర్యర్జున బాణానాం రామస్య ప్రియవాదిని/కరిష్య మాణ యాత్రయాం యధాకాలం సుఖంమయా/తత్ర నిర్విఘ్ను కర్త్రీత్వం భవ శ్రీరామ పూజితాం' (ఓ శమీ! నీవు పాపము శాపనము చేయించావు. ఎర్రటి ముళ్లు న్న దానవు. అర్జునుని బాణాలు ధరించావు. రాముడితో ప్రియమైన మాటలు పలికినదానవు. ఓ రామ పూజితా! నేను జరపబోవు (చేపట్టే యాత్ర) నిర్విఘ్నంగా జరిగేలా అనుగ్రహించు) అని ప్రదక్షిణలు చేస్తారు.

**పాలపిట్ట**

దసరా ఉత్సవంలో పాలపిట్ట దర్శనం మరో విశేషాంశం. శమీపూజ అనంతరం దానిని దర్శించ కోవడం ఆనవాయితీ. నీలం, పసుపు రంగుల కలబోతతో అందంగా కనిపించే పాలపిట్టను విజయానికి ప్రతీకగా భావిస్తారు. రావణుడిపై యుద్ధానికి బయలుదేరే ముందు శ్రీరాముడికి, అజ్ఞాతవాసం ముగిసిన తరువాత జమ్మి చెట్టును పూజించి దానిపై గల ఆయుధాలు స్వీకరిస్తున్న పాండవులకు పాలపిట్ట దర్శనమిచ్చిందన్న కథ ప్రచారంలో ఉంది. అప్పటి నుంచి వారికి అన్నీ జయాలేనని జానపదులు పాడుకుంటుంటారు. జమ్మి ఆకులను పవిత్రంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీస్సులు పొందడం, బంధుమిత్రులకు, ఆత్మీయు లకు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం ఆనవాయితీ. ఈ ఆకులను 'బంగారం' అనీ వ్యవహరిస్తారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో ఈ సంప్రదాయం ఇప్పటికీ కనిపిస్తుంది.

దశమి నాడు జమ్మి చెట్టును పూజించడం వల్ల లక్ష్మీదేవి ప్రసన్నమవుతుందని విశ్వాసం. శరన్నవరాత్రి దీక్షను ముగించి ఊరికి ఉత్తర దిక్కుగా పొలిమేరలు దాటి (సీమోల్లంఘం) వెళతారు. అప్పటి నుంచి వారికి అన్నీ జయాలేనని జానపదులు పాడుకుంటుం




# పాహి పాహి..

టారు. ప్రజలు, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో దానిని భక్తిప్రపత్తులతో చూస్తారు. పాలపిట్టనే రాష్ట్ర పక్షిగా ప్రభుత్వం నిర్ణయించింది. కర్ణాటక, ఒడిశా, బిహార్‌లకూ అదే రాష్ట్ర పక్షి.

**సీమోల్లంఘనం**

ఉత్తర గోగ్రహణంలో అర్జునుడు ధార్తరాష్ట్రులను ఓడించి గోవులను మళ్లించడంతో ఆయనకు 'విజయుడు' అనే పేరు ఉండడం కూడా 'విజయ దశమి' అని వ్యవహారంలోకి వచ్చిందని కొన్ని కథనాలు ఉన్నాయి. పూర్వం రాజులు విజయదశమి సాయంత్రం శమీ వృక్షాన్ని పూజించి జైత్రయాత్ర (సీమోల్లంఘనం) చేసేవారు. వర్తమానంలో అలాంటివి ఏమీ లేకపోయినా సీమోల్లంఘన సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. పండుగనాడు ఆయా గ్రామాల వారు ఊరి పొలిమేరలు దాటి వెళ్లి వెనక్కి వస్తారు. గ్రామాంతం, దేశాంతరం వెళ్లే వారు ఈ రోజు బయలుదేరతారు. పాలపిట్ట దర్శనం మాదిరిగానే పొలిమేరలు దాటి గరుడ దర్శనం చేసుకునే సంప్రదాయం కూడా ఉంది. మాతృభక్తి పరాయణుడు గరుడుడు తల్లి వినత దాస్య విముక్తి కోసం మహా ప్రయత్నం చేసి సీమోల్లంఘనతో అమృతాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ఆయన గాథను పారాయణం చేస్తారు.

**విజయదశమి**

విజయానికి ప్రతీక విజయదశమి. రాముడు దశకంఠుని సంహరించింది ఆనాడే అని రామా యణేతి వృత్తం చెబుతోంది. పదితలల రావణుని సంహరించినందుకు ఈ పండుగకు 'దశహరా' అనే పేరు వచ్చిందని, వాడకంలో అది 'దసరా'గా రూపాంతరం చెందిందని చెబుతారు. విజయదశమి నాడు నక్షత్రోదయం కాలాన్ని విజయకాలంగా పరిగణిస్తారు. ఆ సమయంలో ప్రారంభించిన ఏ పనులైనా సఫలీకృతులవుతారని పురాణగాథలు. అమ్మవారు శరన్నవరాత్రి పూజలు అందుకుని వీడ్కోలు తీసుకునే సమయానికి 'విజయం' అనే సంప్రదాయం ఏర్పడింది. శ్రవణానక్షత్రంతో కూడిన ఆశ్వీయుజ శుక్ల దశమినాడే విజయ ముహూర్తం వస్తుందని, ఆ రోజునే క్షీరసాగర మధనం జరిగి అమృతం ఉద్భవించిందని పురాణాలు చెబుతు న్నాయి.. 'దశమి'నాడు కనకదుర్గమ్మ రాజరాజేశ్వరి దేవిగా భక్తులను అనుగ్రహిస్తారు. ఎడమచేతిలో చెరకుగడ ధరించి, చిరునవ్వుతో కుడిచేతితో అభయమిస్తూ దర్శనమిస్తారు. జగన్మాతను ఈ అలంకారంలో దర్శిస్తే సకల శుభాలు, విజయాలు సిద్ధిస్తాయని విశ్వాసం. ఆ రోజు సాయం సమయానికి 'విజయకాలం' అని పేరు. విద్యాభ్యాసం ఆరంభం సహా సకల శుభకార్యాలకు దీనిని శుభ సమయంగా భావిస్తారు.

దేశంలో ఈ పండుగను వివిధ స్థాయిల్లో వివిధ రూపాల్లో జరుపుకుంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో అలంపుర జోగులాంబ, విజయవాడ ఇంద్రకీలాద్రి పై కనకదుర్గ, శ్రీశైలం భ్రమరాంబ, పీఠికాపురం (పిఠాపురం) పురుహూతాదేవి, దాక్షారామ మాణిక్యాంబ ఆలయాలు, శక్తి పీఠాలు సహా అనేక చోట్ల శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. విజయదశమి నాడు కనకదుర్గమ్మకు కృష్ణానదిలో తెప్పోత్సవం నిర్వహిస్తారు. విజయదశమిని బెంగాల్‌లో 'దుర్గాపూజ'గా వ్యవహరిస్తారు. ఉత్తర ప్రదేశ్, ఢిల్లీలో రావణ కుంభకర్ణుల ప్రతిమలు తయారు చేసి అందులో బాణసంచా ఉంచి పేల్చడం ప్రత్యేకత.

దసరా వేడుకలకు ఘన చరిత్ర ఉంది. విజయ నగరం చక్రవర్తులు ఈ పండుగను మహోత్సవంగా జరిపేవారట. వివిధ పోటీలు నిర్వహించి విజేతలను గౌరవించేవారు. శత్రువుల నుంచి రాజ్యరక్షణలో భాగంగా అలాంటి చురుకైన యువతను సైన్యంలో చేర్చుకునే వారు. ఆ సామ్రాజ్య ఏలుబడి తరువాత మైసూర్ మహారాజులు (వడయార్ రాజవంశీయులు) ఈ ఉత్సవ నిర్వహణను అందిపుచ్చుకున్నారు. వారు



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**

17వ శతాబ్ది తొలినాళ్లలో ఈ ఉత్సవాలను శ్రీరంగ పట్టణంలో నిర్వహించేవారు. మూడవ కృష్ణరాజ వడయార్ హయాంలో (1805 నుంచి) మైసూరుకు మారాయి. ఆ రాజవంశీయుల నిర్మించిన బంగారు మంటపంపై తమ ఇలవేల్పు చాముండేశ్వరీ దేవిని ఉంచి అర్చిస్తారు. కోల్‌కత్తాలోని కాళీఘాట్ ప్రాంతంలోని కాళీ ఆలయంలో (కలకత్తా కాళీ), దక్షిణేశ్వర్ ప్రాంతంలో హుగ్లీ నదీతీరంలోని కాళీమాత (భవతారిణి మాత) ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. రావణునితో యుద్ధంలో రాముడి విజయానికి చిహ్నంగా 'రామ్‌లీలా' పేరిట ఉత్తరాదిలో రావణదహన ఘట్టాన్ని అట్టహాసంగా నిర్వహిస్తారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని పరవురామేశ్వర ఆలయంలో లభించిన క్రీ.శ. ఆరవ శతాబ్దం నాటి శిల్పం ఆధారంగా దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహించేవారని తెలుస్తోంది. బెంగాల్, అస్సోం రాష్ట్రాలలో తమ ఆడపడుచు పార్వతీదేవి పుట్టింటికి వచ్చినట్లుగా భావించి పండుగ జరపుకుంటారు. గుజరాత్‌లో దాండియా నృత్యం చేయడం సంప్రదాయం. శ్రీకృష్ణుడి కోడలు ఉష (అనిరుద్ధుని భార్య) ఈ నాట్యాన్ని ప్రవేశపెట్టిందని అక్కడి వారి విశ్వాసం. శ్రీకృష్ణుని లీలలు, ఆదిపరాశక్తి గాథలను ఆలపిస్తూ నృత్యం చేస్తారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కులు ప్రాంతంలో దసరా వేడుకలు విలక్షణంగా ఉంటాయి. దేశంలోని ఇతర ప్రాంతాలలో ఈ వేడుకలు విజయదశమితో ముగిస్తే, అక్కడ ఆ రోజే మొదలై వారం పాటు సాగుతాయి. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఢాకేశ్వరి ఆలయం ఈ ఉత్సవంగా ఘనంగా జరుపుకుంటారు. అమెరికాలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఆస్ట్రేలియా, జర్మనీ, సింగపూర్, మలేసియా, ఫ్రాన్స్ తదితర దేశాలలో స్థిరపడిన భారతీయులు ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఇండోనేషియా బాలి ద్వీపంలో 'రామాయణ ఉత్సవాలు' లేదా 'రామలీల' (నవరాత్రులు) జరిపి దశమి నాడు రావణవధ ఘట్టం ప్రదర్శిస్తారు. దక్షిణాదిలో దేవీ నవరాత్రుల మాదిరిగా ఉత్తర భారతంలో 'రామలీల' ఉత్సవాలు జరుపుకుంటారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



మన పండుగలు, పర్వదినాలు విశ్వవ్యాప్తమవుతున్నాయి. అందులో ముఖ్యమైన పర్వం విజయ దశమి. తెలుగు రాష్ట్రాల్లో దసరాగా జరుపుకునే విజయదశమిని నేడు విదేశాల్లో కూడా జరుపుకుంటున్నారు. మన దేశానికి పొరుగునే ఉన్న నేపాల్, బంగ్లాదేశ్‌లలో దసరా పండుగ ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. దసరాను నేపాల్‌లో దషైన్ అని పిలుస్తారు. అక్కడ విజయదశమి రోజున యువకులు తమ కుటుంబంలోని పెద్దలను కలుసుకుంటారు. సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా తమ స్వస్థలాలకు చేరుకుంటారు, విద్యార్థులు వారి పాఠశాల ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నతాధికారులను కలుసుకుంటారు. పెద్దలు, ఉపాధ్యాయులు యువకులను స్వాగతించి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆశీర్వదించి, దక్షిణ కూడా ఇస్తారు.



# విశ్వవ్యాప్తంగా విజయదశమి

ఉత్తర భారతదేశంలో, కుల్లు పట్టణం దసరా ఉత్సవాలకు ప్రసిద్ధి. అలాగే దక్షిణ భారత దేశంలో మైసూరులోని కర్నాటక, కేరళలోని ఎర్నాకులం, తమిళనాడులోని కులశేఖరపట్నం, ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలలో కూడా దసరా ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తారు. ఒడిషా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలు కూడా దసరా వేడుకలు ఘనంగా చేసుకుంటాయి. భారతదేశంలోని పశ్చిమ భాగం అయిన మహారాష్ట్రలో దసరా పండుగ అతి వైభవంగా జరుగుతుంది. అక్కడి దసరా ఉత్సవాలు తప్పక చూసి తీరవలసిందే. ఆ ప్రాంతంలో జరిగే దసరా వేడుకలు ప్రత్యేకత సంతరించుకుంటాయి. నవరాత్రిగా పిలుచుకునే ఈ ఉత్సవాల చివరి రోజును విజయ దశమి అంటారు. ఈ పండుగను శ్రీరాముడు రావణుడిపై సాధించిన విజయానికి చిహ్నంగా భావిస్తారు. అంతేకాక, మహిషాసురుడితో తొమ్మిది రోజులపాటు యుద్ధంచేసి విజయం సాధించిన దుర్గాదేవి అవతారమైన మహిషాసుర మర్దిని పేరున కూడా ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ హిందూ కేలండర్ మేరకు ఆశ్వీయుజ మాసంలో పదవ రోజున విజయ దశమినాడు జరుపుకుంటారు.

నవరాత్రి పండుగలో పూజలు నిర్వహించిన మాత విగ్రహాలను పదవ రోజునాడు నిమజ్జనం చేస్తారు. విజయోత్సవ చిహ్నంగా ఆనందోత్సవాలతో తీపి పదార్థాలు పంచుకుంటారు. తెలుగునాట జమ్మిచెట్టు వలెనె, మరాఠీయులకు ఆప్తచెట్టు ఎంతో విశిష్టత సంతరించుకుంది. ఈ రోజున వారు ఈ చెట్టుకు పూజలు చేసి, వాటి ఆకులను ఒకరి కొకరు ఇచ్చి పుచ్చుకుంటారు. ఒకరినొకరు అభినం దించు కుంటూ భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటారు. ఈ అతి పురాతన ఆచారం అక్కడ రఘుమహారాజు పాలన కాలం నుంచి వస్తోంది. రఘుమహారాజు కుబేరునికి, శ్రీరామునికి పూర్వీకుడని చెపుతారు. విజయదశమి రోజున అక్కడి ప్రజలు తమ పనిముట్లకు కూడా పూజలు నిర్వహిస్తారు. దీనినే ఆయుధ పూజ అంటారు.

దసరా పూజలలో భక్తులు వివిధ రంగుల బంతి పూవులను విరివిగా వాడతారు. ఈ పూలు ఈ కాలంలో అధికంగా లభిస్తాయి. మహారాష్ట్ర ప్రజలు ఈ పూవులను పూజలకేకాక, తమ ఇండ్లను, కార్యాలయాలను కూడా అలంకరించేందుకు ఉపయోగిస్తారు.

ఈ పండుగలో సీమోల్లంఘన అనే వేడుకను కూడా వారు ఆచరిస్తారు. ఈ మేరకు వారు తమ కుల ఆచారాలు ఉల్లంఘించి, ఉమ్మడిగా జరిగే దసరా ఉత్సవాలలో పాల్గొంటారు. విజయదశమి రోజును కొత్త పనులు ప్రారంభించేందుకు శుభదినంగా భావిస్తారు. పురాతన కాలంలో రాజులు విజయ దశమినాడు ఇతర రాజ్యాలతో యుద్ధ ప్రకటనలు చేసి పోరుకు దిగేవారు. ఈ రోజున తలపెట్టిన ఏ పనుల్లోనైనా విజయం వరిస్తుందని భావిస్తారు. ప్రజలు ఈ ఆచారాలపట్ల విశ్వాసం కలిగి, ఇప్పటికీ సాంప్రదాయకంగా పాటిస్తున్నారు.

ఉత్తర భారతదేశంలో విజయదశమి శ్రీరాముని గౌరవార్థం జరుపుకుంటారు. చాలా ప్రదేశాలలో, రామలీల, రాముని కథపై నాటకాలు పండుగకు ముందు 9 రోజుల పాటు ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శనలు తులసీదాస్ రచించిన హిందూ గ్రంథమైన రామచరితమానస్ నుండి ప్రేరణ పొందినవి. రావణ, కుంభకర్ణ, మేఘనాథ రాక్షసుల దిష్టిబొమ్మలను కూడా సృష్టించి సాయంత్రం దహనం చేస్తారు. వారణాసి వంటి ఇతర నగరాల్లో ఒక నెలపాటు ప్రతి సాయంత్రం కథ మొత్తం కళాకారులు ప్రజల ముందు ఉచితంగా ప్రదర్శిస్తారు. దసరా పండుగ సమయంలో ప్రదర్శన కళల సంప్రదాయాన్ని 'యునెస్కో' 2008లో మానవత్వపు అనంగతమైన సాంస్కృతిక వారసత్వంలో ఒకటిగా పొందుపరిచింది.

గుజరాత్‌లో ప్రజలు విజయదశమిని, నవరాత్రులను పవిత్రంగా నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఉపవాసం పాటిస్తూ ఆలయాల్లో ప్రార్థనలు చేస్తారు. దాండియా, గర్బా అనే నృత్యాలు చేస్తూ వేడుకలు చేసుకుంటారు. గోవాలో,ఈ పండుగను దస్రో అని పిలుస్తారు. అనేక దేవాలయాలలో తరంగాల నృత్యం జరుగుతుంది. దేవతల విగ్రహాలను పెద్ద ఊరేగింపుగా తీసుకు వెళతారు.

ఈ పండుగను రైతులు పంటల పండుగగా కూడా జరుపుకుంటారు. రాజస్థాన్‌లోని మేవార్ ప్రాంతంలో, విజయదశమినాడు దుర్గా దేవి, శ్రీరాముడికి పూజలు నిర్వహిస్తారు. ఇది రాజ్‌పుత్ యోధులకు ఒక ప్రధాన పండుగ.

భారతదేశ రాజధాని నగరం ఢిల్లీలోకూడా విభిన్నమైన రీతిలో దసరా పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా నృత్యాలు, రామ్ లీలా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుంటాయి. దసరా సమయంలో బరాహ ఆకర్షణ కేంద్రంగా మారు తుంది. ఇక్కడ చేసుకునే విశిష్టమైన వేడుకలు సందర్శకులను ఆకర్షిస్తాయి.

– నూతి శివానందం



భారత కెప్టెన్ రోహిత్ శర్మ సిక్సర్ల బాదుడులో సరికొత్త రికార్డు నెలకొల్పాడు. కరీబియన్ దిగ్గజం క్రిస్ గేల్ పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును అధిగమించాడు. భారత్ వేదికగా జరుగుతున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్ మొదటి మూడు మ్యాచ్ ల్లోనే 11 సిక్సర్లు సాధించాడు...

# సిక్సర్ల 'శిఖరం' రోహిత్ శర్మ!


క్రికెట్ ఫార్మాట్ ఏదైనా సిక్సర్ బాదితే... ఆ ఉత్కంఠ భరితమైన షాట్‌ను చూస్తే వచ్చే మజాయే వేరు. అందుకేనేమో..'కొడితే కొట్టాలిరా సిక్సర్' అంటూ ఓ సినీరచయిత సిక్సర్ పైన ఏకంగా ఓ పాటనే అల్లేశారు.

**ఒక్క దెబ్బతో ఆరు పరుగులు...**

క్రికెట్లో ఎన్నిరకాల షాట్లున్నా 'సిక్సర్ హిట్' తర్వాతే ఏదైనా. ఆడేవారికే కాదు..చూసేవారికీ ఎక్కడలేని ఆనందాన్ని కలిగించే షాట్. అలాగని సిక్సర్ షాట్ ఆడటం తేలికని అనుకొంటే అంతకుమించిన పొరపాటు మరొకటి లేదు.

గంటకు 150 కిలోమీటర్ల వేగంతో ఫాస్ట్ బౌలర్ సంధించిన బంతినైనా లేదా గాలిలో గిరికీలు తిరుగుతూ వచ్చే స్పిన్ బౌలర్ బంతినైనా సిక్సర్ షాట్‌తో బౌండ్రీలైన్ దాటించాలంటే జబ్బపుష్టి, మొండితనం, గుండెబలం ఉండి తీరాలి.

అంతర్జాతీయ క్రికెట్లో ఎందరు గొప్ప గొప్ప బ్యాటర్లున్నా సిక్సర్లు బాదే నేర్పు అతికొద్దిమందికే ఉంటుంది. పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ అప్పుడొకటీ, అప్పుడొకటీ సిక్సర్ కొడుతూ ఉంటే..భారత క్రికెట్ హిట్ మ్యాన్ రోహిత్ శర్మ మాత్రం ఎప్పుడు పడితే అప్పుడు సిక్సర్లు బాదడంలో మొనగాడు. క్రీజులో నిలదొక్కుకొన్నాడంటే చాలు రోహిత్ బ్యాట్ నుంచి సిక్సర్ల మోత మోగాల్సిందే. బంతి దిశను, వేగాన్ని చిటికెలో అంచనా వేసి బ్యాటు ఝుళిపించడంలో రోహిత్ ను మించిన హిట్టర్ ప్రస్తుత ప్రపంచ క్రికెట్లో మరొకరు మనకు కనిపించరు.



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

**గేల్ స్ఫూర్తితో.. గేల్‌నే మించిన రోహిత్...**

కరీబియన్ ద్వీప దేశాలలోని ఆరడుగుల నల్లజాతి క్రికెటర్ల భీకరమైన శరీర దారుఢ్యానికి ప్రతీక వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్. గేల్ క్రీజులోకి వచ్చాడంటే చాలు బౌలర్ల వెన్నులో వణుకు పుట్టాల్సిందే. బంతిని బ్యాటు తాకిందంటే చాలు 70 లేదా 80 మీటర్ల దూరంలో ఉన్న బౌండ్రీలైన్ వెలుపల బంతి పడాల్సిందే.

టెస్టులు, వన్డేలు, టీ-20.. ఫార్మాట్ ఏదైనాసరే సిక్సర్ల బాదుడులో క్రిస్ గేల్ తర్వాతే ఎవరైనా. అయితే.. గేల్ నుంచి ప్రేరణ పొందిన భారత క్రికెట్ హిట్ మ్యాన్ రోహిత్ శర్మ భీకరమైన హిటర్‌గా పేరు సంపాదించాడు. ఐపీఎల్ తోపాటు అంతర్జాతీయ క్రికెట్లోనూ భారీగా సిక్సర్లు బాదుతూ నంబర్ వన్ సిక్సర్ హిట్టర్‌గా నిలిచాడు. చివరకు తనకు ప్రేరణగా నిలిచిన గేల్ పేరుతో ఉన్న ఒక్కో రికార్డును రోహిత్ అధిగమిస్తూ వస్తున్నాడు.

**వన్డే క్రికెట్లో 300 సిక్సర్ల రోహిత్...**

ప్రస్తుత వన్డే ప్రపంచకప్‌లో భాగంగా అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో రోహిత్ మొత్తం 11 సిక్సర్లు సాధించడం ద్వారా వన్డే క్రికెట్లో 300 సిక్సర్ల మైలురాయిని చేరిన భారత తొలి, ఏకైక బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు.

పుల్, లాఫ్టెడ్, హుక్ షాట్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకు పడుతూ సిక్సర్ల మోత మోగించే రోహిత్.. పాకిస్థాన్‌తో ముగిసిన ప్రపంచకప్ మూడో రౌండ్ పోరులో 4వ సిక్సర్ బాదడం ద్వారా 300 సిక్సర్ల మైలురాయిని చేరాడు. దిగ్గజ హిట్టర్లు క్రిస్ గేల్, షాహీద్ అఫ్రీదీల తర్వాతి స్థానంలో నిలిచాడు.

వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ రికార్డు పాక్ మాజీ కెప్టెన్ షాహీద్ అఫ్రిదీ పేరుతో ఉంది. అఫ్రిదీ 351 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉంటే.. 331 సిక్సర్లతో క్రిస్ గేల్ రెండోస్థానంలో కొనసాగుతున్నాడు.

రోహిత్ శర్మ 302 సిక్సర్లతో మూడో స్థానంలో ఉన్నాడు. భారత క్రికెట్ చరిత్రలో 300 సిక్సర్లు సాధించిన తొలి బ్యాటర్ రోహిత్ కాగా.. 329 సిక్సర్లతో మహేంద్ర సింగ్ ధోనీ రెండోస్థానంలో ఉన్నాడు.

**తీ-ఇన్-వన్ ..మన హిట్ మ్యాన్ !**

క్రికెట్ మూడు ఫార్మాట్ల (టెస్టు, వన్డే, టీ-20) లోనూ కలసి అత్యధిక సిక్సర్లు సాధించిన క్రిస్ గేల్ రికార్డును రోహిత్ శర్మ అధిగమించాడు. అఫ్ఘనిస్థాన్ పై 5 సిక్సర్లు, పాకిస్థాన్ పై 6 సిక్సర్లతో కలిపి మొత్తం 561 సిక్సర్లతో గేల్ పేరుతో ఉన్న 553 సిక్సర్ల రికార్డును తెరమరుగు చేశాడు.

గేల్ 483 మ్యాచ్‌ల్లో 553 సిక్సర్లు బాదితే... రోహిత్ మాత్రం కేవలం 453 మ్యాచ్‌ల్లోనే ఆ రికార్డును అధిగమించాడు.

పాకిస్థాన్‌తో ముగిసిన ప్రపంచకప్ మూడో రౌండ్ వరకూ రోహిత్ 454 మ్యాచ్‌ల్లో 561 సిక్సర్లు సాధించగలిగాడు. ప్రస్తుత ప్రపంచకప్ మిగిలిన ఆరు రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌ల్లో రోహిత్ ఇదే దూకుడు కొనసాగిస్తే 600 సిక్సర్ల రికార్డును చేరుకోడం ఏమంత కష్టం కాబోదు. ★

# మాటే మంత్రం... పాటే ప్రాణం

‘ఏటా నాకు రాఖీ కట్టిన ఏకైక వనిత గిరిజాదేవి’ ఈ మాటలన్నది అమ్జద్ అలీఖాన్. ఆమె గాయకురాలు. ఆయన వాద్యకారుడు. గాయనీమణి జీవితకాలం 88 సంవత్సరాలు. వాద్య విద్వాంసుడికి 78 ఏళ్లయినా, నిత్య ఉత్సాహి. ఆరేళ్ల కిందట – అక్టోబర్ 24న ‘ఆమె ఇక లేరు’ అని తెలిసి ఆయన దుఃఖంలో మునిగారు. ‘తనతోపాటు సంగీత యుగాన్నే తీసుకెళ్లింది’ అంటూ వ్యాఖ్యానిం చారు.ఆ ఇద్దరి మధ్య ఉన్న కళానుబంధం అంత ప్రగాఢం! సంగీతాన్ని ఆధ్యాత్మికతతో సమ్మిళితం చేయడమే గిరిజాదేవి ప్రత్యేకత. తనను ఒక వ్యవస్థగా పరిగ ణించి, మనసారా నమస్కరించినవారు ఎందరెందరో! ఆ విద్వన్మణి నేపథ్యం ఏమిటి? తన జీవితంలో ప్రత్యేకతలు ఇంకా ఎన్నెన్ని?



మహా సంగీత సమ్మాన్, సంగీత నాటక అకాడమీ అవార్డులు లభించాయి. జీవన సాఫల్య పురస్కారం గ్లోబల్ ఇండియన్ మ్యూజిక్ అకాడమీ నుంచి అందింది. వీటన్నింటినీ మించి, మన దేశంలో ‘భారతరత్న’ తదుపరి అత్యంత పరమోన్నతంగా పరిగణించే ‘పద్మవిభూషణ్’ 2016లో గిరిజాదేవిని వరించింది. ఆమె జీవిత పర్యంతం పురస్కృతులు, సత్కార సంరంభాలు నిత్యకృత్యంగా వర్ధిల్లాయి. ఎన్నెన్ని సమున్నత గౌరవాలు చేరవచ్చినా, ఎంతెంత పేరు ప్రఖ్యాతులు దక్కినా, ప్రతీరోజూ సంగీత సాధన చేయడమే ఇష్టం,అభీష్టం! ఎంత తెలిసినా ఇంకా తెలియాల్సింది ఎంతో ఉంటుంది, ఆ రోజువారీ బాధ్యతను మనకు ఎప్పటికప్పుడు గుర్తుచేస్తూ ఉండేవే బహూకృతులన్నీ అనేవారామె.

భారత ఆధ్యాత్మిక నగరంగా పేరున్న వారణాసి గిరిజమ్మ స్వస్థలం. ఎందరెందరో సంగీత ప్రసిద్ధుల జనన ప్రదేశమని, ఇక్కడి పుట్టుక ఎంతైనా భాగ్యఫలితమని అంటుండేవారు. తనది సంపన్న కుటుంబం, మీదుమిక్కిలి సంగీత కళా సమన్వితం. ఆమె తండ్రి తొలి బోధకులు. ఆయన హార్మోనియంతో అద్భుతాలు సృష్టించిన వ్యక్తి. కచేరీల సందర్భంలో అనేకానేక విన్యాసాలు కొనసాగించి వాయిద్య చరిత్రకే సరికొత్త భాష్యాలు చెప్తుండేవారు. అందుకే ఆ సన్నిధిలో అభ్యాసం గిరిజాదేవి సృజనాత్మకతను బాల్యం నుంచే ప్రవర్ధితం చేస్తూ వచ్చింది. అభ్యసించడం కష్టసాధ్యమని భావించే ‘సారంగి’ ప్రవీణతనూ పుణికిపుచ్చుకుంది. ఇరవై వసంతాల ప్రాయంలోనే అలహాబాద్ ఆకాశవాణి కేంద్రం నుంచి ఆమె సంగీత కార్యక్రమం ప్రసారమైంది. నాటి కుటుంబ, సామాజిక పరిస్థితుల్లో అలా పాడటం ఒక విధంగా సాహసోపేతమే! అటువంటి సాహసాలు చేస్తుండటమే ఆమెకి అలవాటు.

రేడియో ప్రోగ్రాం ఇచ్చిన రెండేళ్లకే మొట్టమొదటి సంగీత ప్రదర్శన, వేదిక బిహార్ ప్రాంతానికి మారింది. అక్కడ రసహృదయుల స్పందన ఆమె కళా హృదయాన్ని ఎంతగానో పరవశింపచేసింది. తాను పాడుతున్నంతసేపూ ప్రాంగణమంతటా ప్రేక్షక నిశ్శబ్దం. ఆ వెంటనే కరతాళ ధ్వనుల ద్వారా సంతోష ప్రకటనం. ఇదంతా అనంతరకాలంలో తన ప్రతిభా సామర్థ్యాలను పరివ్యాప్తం చేయగలిగింది. అంతలో మరో రాష్ట్ర ప్రాంతమైన కోల్‌కతా నుంచి ప్రత్యేక ఆహ్వానం. ఫలితంగా అక్కడి రీసెర్చి అకాడమీలో చేరిక. బోధక /శిక్షణ రంగంలో బాధ్యతల నిర్వహణ. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ ప్రాంతాల్లో విస్తరిస్తూ వెళ్లింది ఆ దీక్ష, దక్షత. వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సంగీత శాఖ కీలక సభ్యురాలయ్యారు. అనంత శ్రద్ధాసక్తులతో పాఠాలెన్నింటినో బోధించి ప్రతీ ఒక్కరికీ ప్రీతిపాత్రు రాలయ్యారు. అక్కడే కాకుండా, చాలా ప్రదేశాల్లో పర్యటనలు కొనసాగించి ‘ప్రభంజనం’ అనిపించుకున్నారు. గంగానది వంటిదే సంగీతం కూడా. దానిది సదా ప్రవాహవేగమే. అందుకనే ఎక్కడా ఒకచోట ఆగకుండా ప్రవహిస్తూనే ఉంటుందని ఆమె ఒక సభలో అభివర్ణించారు.



జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

సంప్రదాయ శాస్త్రీయ సంగీత రీతిపైనే గిరిజాదేవికి గమనింపు ఎక్కువ. విభిన్న పద్ధతులకు ప్రచారం కల్పించడమే అసలు లక్ష్యం. నాదస్వరం, పిల్లనగ్రోవి, వీణ, వేణువు, తబలా, మృదంగం, సితార, శంఖం, గోటువాద్యం, బ్రహ్మతాళం, జంత్ర, ఏకతార, తంబూర, మంజీరం వంటివి చాలామందికి తెలిసిన వాయిద్యాల పేర్లు. షెహనాయ్, సుర్నామ్, మొహురి, సరోద్, సింగా వంటి విశేష వాద్యాలూ ఉన్నాయి. వీటన్నింటి గురించీ ఎప్పుడు అవకాశముంటే అప్పుడు మాట్లాడుతుండటం

ఆ గాత్ర విద్వాంసురాలికి అభిమాన పాత్రం. జానపద గీతాల్ని ఆరాధించేవారు. వచన కవితా తీరు తెన్నులను ప్రస్ఫుటీకరించే ‘టుమ్రీ’లను పాడి శ్రోతలను మంత్రముగ్ధం చేసేవారు.

*భరతుడి ‘నాట్యశాస్త్రం’*
*కుహలుడి ‘సంగీతమేరు’*
*దత్తలుడి ‘దత్తలం’*
*మతంగుడి ‘బృహద్దేశి’*
*నారదుడి ‘సంగీత మకరందం’*
*పార్శ్వదేవుడి ‘సంగీత సమయసారం’*
*హరిపాలుడి ‘సంగీత సుధాకరం’*



*రామామాత్యుడి ‘స్వరమేళ కళానిధి’*
*సోమనాథుడి ‘రాగ విబోధం’*
*అదే విధంగా ‘సంగీత సార సంగ్రహం’*
*‘సంగ్రహం చూడామణి’*

ఇలా అనేకానేక గ్రంథాలు సంగీత ప్రశస్తిని చాటి చెప్తున్నాయి. వీటి గురించిన అన్నింటినీ తన ప్రసంగాలు, ప్రదర్శనలు, రచనల్లో విపులీకరించే వారు గిరిజాదేవి. గాత్రం, వాయిద్యం – వీటిని విశదీకరిస్తేనే; స్వర ఆధార సంబంధిత ప్రస్తావనల్నీ విశదపరచేవారు. మంద్ర, మధ్యమ, తారస్థాయుల గురించీ ఆచరణాత్మకంగా వ్యవహరించేవారు. ప్రత్యేకించి ‘త్రిస్థాయి’ని ఆమె విపులీకరిస్తుంటే, వీనుల విందుగా ఉండేది. అది గిరిజమ్మ గరిమ.

హిందుస్థానీ శాస్త్రీయ సంగీతం మన భారతీయతకు ప్రతిరూపం. ఈ ప్రక్రియ మూలాలన్నీ వేదాల్లో ఉన్నాయి. రాగం, తాళం, స్థిరతత్వంతో ఉన్నవాటిని ప్రచుర్యానికి తేవడంలో గిరిజాదేవి కృషి అనుపమానం. సంస్కృతిలో ప్రముఖ భాగమే సంగీతం. దీని ఆధారంగానే అనేకులు సేవారాధకులై తరించారు. విశేషంచి ‘టుమ్రీ రాణి’గా పేరు ప్రఖ్యాతి వహించిన ఆమె కజ్రి, తరణ, సదా, హోరీ వంటి విభాగాల్లోనూ దిట్టగా నిలిచారు. అప్పాజీగా పలువురి గౌరవాదరాలు పొందగలిగారు. ఆ పేరు, తీరు సంగీత ప్రియులందరి మదిలోనూ శాశ్వతమని సంగీత ప్రముఖులంతా స్వరాంజలి ఘటించారు. వాటిని అక్షరబద్ధం చేసి ఒక మాలికగా రూపుదిద్దితే ఇలా ఉంటుంది....

*గానలహరి, స్వరఝరి, నిరంతర మాధురి*
*భక్తి సంగీత రంగాన, ఉద్యానవనాన విరి!*
*ఆ గీతామృతానికి పులకరించని వారేరీ?*
*ఆస్వాదించని, ఆనందించని వారేరీ?*
*రమణీయ, కమనీయ, మననీయ గాత్రం*
*సాధుతత్వం, అపురూప వ్యక్తిత్వం, ఏకమూర్తిమత్వం.*
*దశాబ్దాల ఉపాధ్యాయ అనుభవం, కచేరీల నిర్వహణం*
*ఎంత ఎదిగనా ఎంతో ఒదిగి ఉండే ప్రభావ స్వభావం*
*పాడినంత కాలమూ జీవించి, జీవించినంత కాలమూ ఆలాపించి*
*జన్మను చరితార్థం చేసుకున్న వాగ్దేవి... గిరిజాదేవి*
*దిగ్గజ గాయని, గాన కళా మోహిని*
*గాయకమణులందరికీ స్వరదర్శిని*
*దేశంలో, విదేశీ ప్రాంతాలలోనూ*
*ప్రతిభా పతాక ఎగురవేసిన విజయిని!*

తండ్రి రాందేవ్; గురువులు సర్జుప్రసాద్, శ్రీచంద్. ఆరాధకులు అమిత్. ఆరాధనలు; విలక్షణ రీతిలో సరోద్ విద్వాంసుడు ఉస్తాద్ అలీఖాన్. ఆయనా పద్మవిభూషణులు. అంతటి దక్షతను అభిమానించే గిరిజాదేవి ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేళ సోదరిగా రక్షకట్టేవారు.

**కళామూర్తుల ప్రశంసల పరంపర...**

గిరిజాదేవి పేరిట వారణాసిలో నిర్మితమైన బహుళ ప్రయోజక మందిరానికి శంకుస్థాపన సమావేశం భావోద్వేగపూరితంగా మారింది. పలు విధాల అవరోధాలు ఎదురైనా, వాటిని అధిగమించిన నిబ్బరం ఆమెది. ఉత్సాహ పరచిన వారు, అందుకు భిన్నంగా వ్యవహరించిన వారు ఆమె జీవితంలో తారసిల్లారు. ఊహించిన, ఊహించని పరిణామాలెదురైనా పట్టినపట్టు విడవకుండా సాగించిన సంగీత యాత్ర ఎన్నో సత్ఫలితాలనిచ్చింది.

‘నా దృష్టిలో సంగీతానికీ, ప్రార్థనకీ తేడా లేదు’ అన్నారు ఓ సందర్భంలో. వాస్తవమే. ఆమెది సంగీత ఆరాధన. తనకు 79 ఏళ్ల ముదిమి వయసులో చెన్నైకి వచ్చి పాడారు. పదిహేను సంవత్సరాల తర్వాత చేసిన పర్యటన అది. ఆ నగరంలో ప్రేక్షక / వీక్షక / శ్రోతల ఆదరణ అద్భుతంగా ఉంటుందని ఎంతగానో ప్రశంసించారు. ‘మీరు ఎవరి కోసం పాడతారు’ అని పత్రికలవారు అడిగితే ‘దైవం కోసం. నా గురువుల కోసం. రసహృదయుల కోసం’ అని బదులిచ్చారు మరో సందర్భంలో వేదిక నుంచి. గానాన్ని మించింది ఏదీ లేదని గిరిజాదేవి ప్రగాఢ విశ్వాసం. అనుభవమూ అదే. ఆ సంగీతాన్ని, ఆమె మూర్తిమత్వాన్నీ మననం చేసుకోవటం మనకొక చక్కని అనుభూతిని కలిగిస్తుంది. రసాస్వాదన అనే పదానికి అర్థాన్ని అనుభవపూర్వకంగా మనకు తెలియచేస్తుంది. విద్య, కళ, శాస్త్రం... వీటన్నింటి ఏకరూపం సంగీతమే మరి! ★

నా దృష్టిలో సంగీతానికీ, ప్రార్థనకీ తేడా లేదు’ అన్నారు ఓ సందర్భంలో. వాస్తవమే. ఆమెది సంగీత ఆరాధన. తనకు 79 ఏళ్ల ముదిమి వయసులో చెన్నైకి వచ్చి పాడారు. పదిహేను సంవత్సరాల తర్వాత చేసిన పర్యటన అది. ఆ నగరంలో ప్రేక్షక / వీక్షక / శ్రోతల ఆదరణ అద్భుతంగా ఉంటుందని ఎంతగానో ప్రశంసించారు.

# దేశ విభజన తప్పిదమే!



భారతదేశ చరిత్రను వక్రీకరించే పనిని కొందరు వామపక్ష భావజాలం కలిగిన చరిత్రకారులు చేస్తున్నారని ఇంతకాలంగా భావిస్తున్నాం. ఇప్పుడు ఆ తిక్కతో కొందరు రాజకీయ నాయకులు కూడా పోటీ పడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ ఎంఎల్‌సీ, మాజీ మంత్రి స్వామిప్రసాద్ మౌర్య. ఇతడు ఈ మధ్య కాలంలో భయంకరమైన సంస్కర్త అవతారం ఎత్తాడు. రామచరిత మానస్‌లో కింది కులాలను కించపరిచే వ్యాఖ్యాలు ఉన్నాయంటూ కొన్ని పేజీలు దగ్ధం చేయించాడు. అంతకు ముందు కూడా కొన్ని ఇలాంటి ఘనకార్యాలు చేశాడు. ఇప్పుడు ఒక కొత్త చరిత్ర సిలబస్‌ను జాతి ముందు ఉంచాడు. 1947లో ఈ దేశాన్ని చీల్చినవాడు మహమ్మదలీ జిన్నా కాదట. ఆ పని చేసినది హిందూ మహాసభ అట. కానీ దీనికి ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రతిస్పందన వైవిధ్యభరితంగా ఉంది. అసలు భారత విభజన జరిగి ఉండవలసింది కాదని ఒవైసీ అన్నాడు. స్వామిప్రసాద్ మౌర్య పనికిమాలిన వ్యాఖ్యలకి ప్రతిస్పందనగానే ఒవైసీ ఈ మాటలు అన్నాడు. కాబట్టి ఇందులో ఎంతో కొంత మతలబే ఉంటుంది తప్ప, సదుద్దేశంతో చేసిన వ్యాఖ్యలంటే నమ్మడం చాలా కష్టం.

అక్టోబర్ 16వ తేదీన విలేకరుల సమావేశం పెట్టి మరీ ఈ సంగతి చెప్పాడు ఒవైసీ. చారిత్రకంగా ఇదొక దేశం. దీనిని విభజించకుండా ఉండవలసింది అన్నాడాయన. ఒకవేళ ఇదే అంశం మీద చర్చా గోష్ఠి కనుక ఏర్పాటు చేస్తే దేశ విభజనకు కారకులెవరో చెబుతానని కూడా ఒవైసీ చెప్పాడు. ఆ రోజులలో జరిగిన ఆ దారుణ తప్పిదం గురించి ఒక్క వాక్యంలో చెప్పడం మాత్రం సాధ్యం కాదని అన్నాడు. అసలు విభజన ప్రతిపాదనకు అంగీకరించవద్దంటూ దేశ ప్రథమ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నాటి కాంగ్రెస్ పెద్దలను ఎంతగా వేడుకున్నారో ఆయన రచన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'లో ఉందని కూడా ఒవైసీ గుర్తు చేశారు. విభజన అనేది జరిగి ఉండవలసింది కాదు. అది తప్పు. నాటి నాయకులంతా కూడా ఈ తప్పిదానికి కారకులే అని తేల్చారు ఒవైసీ. ఆనాటి కొందరు ఇస్లామిక్ పండితులు కూడా దేశ ప్రతిపాదనను వ్యతిరేకించిన సంగతిని కూడా విస్మరించలేమని ఒవైసీ అన్నారు.

ఇంతకీ స్వామిప్రసాద్ మౌర్య చరిత్ర పాఠం ఏమిటి? ఈ నెల 15న లక్నోలో జరిగిన బుద్ధ మహోత్సవ్‌లో ఆయన పాల్గొన్నాడు. హిందూరాష్ట్రం గురించి మాట్లాడేవాళ్లే ఈ దేశానికి శత్రువులని కూడా తేల్చాడు. ఈ ఉపన్యాసంలో మౌర్య ఎంత వేర్పాటువాద వైఖరి ప్రదర్శించాడో గమనిస్తే విస్తుపోతాం. మనం హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు అంతా సోదరులు అంటూ నినాదం ఇచ్చాం. అయితే ఒక హిందువు హిందూరాష్ట్రం గురించి మాట్లాడితే, అదే విషయాన్ని ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు ఎందుకు అడగకూడదు అని కూడా మౌర్య అన్నాడు. హిందూ మహాసభ నాయకుడు సావర్కర్ అనీ, ఆయనే హిందూరాష్ట్ర నినాదం ఇచ్చాడని, ఇదే ద్విజాతి సిద్ధాంతానికి దారి తీసిందని కూడా స్వామి ఉవాచ. హిందూ మహాసభ కోరినందువల్లనే భారత్, పాకిస్తాన్‌లుగా దేశం విడిపోయిందని కూడా మౌర్య వాక్రుచ్చారు. ★

# అక్కడ జోడో అంటే..!

భారత్ జోడో పేరుతో భారతదేశంలో ఎన్ని వేషాలు వేసినా చెల్లిపోతుంది. ఎలాంటి వాళ్లని వెంటేసుకుని తిరిగినా అడిగేవారు ఉండరు. జార్జ్ సోరోస్ ఏజెంటుని వెంటబెట్టుకుని కూడా యాత్ర చేయవచ్చు. కానీ అరబ్బు దేశాలలో అది కూడా మక్కా మసీదు లాంటి చోట భారత్ జోడో అంటూ ఫ్లెక్సీని ప్రదర్శిస్తే ఏమవుతుంది? తీసుకెళ్లి జైల్లో కుదేస్తారు. 25 ఏళ్ల రజాకద్రిని అడిగితే ఆ అనుభవం గురించి చెప్పగలడు. ఎందుకంటే అతడిని మక్కాలో అరెస్టు చేసి ఎనిమిది మాసాలు ఉంచి పంపించారు. అక్టోబర్ 8వ తేదీన క్షేమంగా మధ్యప్రదేశ్ చేరాడు. వాళ్ల నానమ్మను తీసుకుని మక్కా వెళ్లాడు.




రజా కద్రి నివారీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు. జనవరిలో తన నానమ్మతో మక్కా వెళ్లాడు. ఝాన్సీకి చెందిన ఒక ఏజెంట్ ద్వారా ఇతడు అక్కడికి వెళ్లాడు. జనవరి 26వ తేదీన ఇతడిని సౌదీ అరేబియా పోలీసులు తీసుకుపోయారు. ఎందుకంటే, ఇతడు మక్కా మసీదులో తీసుకున్న ఫొటోలు సామాజిక మాధ్యమాలలో అవతరించాయి. అక్కడికి వెళ్లినప్పుడు కొందరు భారత పతాకం చేబూని కనిపించిందని, అందులో ఎవరో భారత్ జోడో యాత్ర బ్యానర్ పట్టుకుని నిలబడ్డారని అందరం ఫొటోలు తీయించుకున్నామని చెప్పాడు. ఈ ఘనకార్యం భారతీయులకు తెలియకపోతే ఎలా? అందుకే మధ్యప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్రాంత్ భూరియా కూడా సామాజిక మాధ్యమాలలో ఆ ఫోటోలను పెట్టాడు. తనను అరెస్టు చేసిన తీరును కూడా రజా కద్రి వివరించాడు. హసన్‌ఖాన్ అనే ఇతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రజాను సౌదీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఫోటోతో పాటు భారతదేశంలో అతడు పాల్గొన్న రాజకీయ కార్యకలాపాల ఫోటోలను బీజేపీ ఐటీ సెల్ నాయకుడొకరు కూడా సౌదీ పోలీసులకి పంపించాడు. ఇతడొక రాజకీయ ఏజెంట్ అని ఫిర్యాదులో పేర్కొన్నారు కూడా. ★

# మళ్లీ ప్రశ్నలకు పారితోషికం రగడ

ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, ప్రధాని మోదీతో పాటుగా ద్వేషించే రాజకీయేతర వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే అది ఆదానీయే. అందుకే హిండెన్‌బర్గ్ నివేదికను విడుదల చేసిన సమయంలో దానిని పార్లమెంటులో పట్టి చూపుతూ, నైతికతపై ఉపన్యాసాలు ఇస్తూ ప్రతిపక్షాలకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చారు తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రా. ఇప్పుడు ఆమె ప్రశ్నలకు పారితోషికం అంటే ప్రశ్నకు నోటు వివాదంలో కూరుకుపోయారు. పైగా ఆదాని ప్రత్యర్థి అవసరం కోసమే ప్రశ్నలన్న మాట విని పిస్తున్నది. మహువా భాగస్వామి, న్యాయవాది జైఅనంత దేహద్‌రాయ్ ఆదానీ వ్యవహారంలో మొయిత్రా ప్రశ్నల వర్షం వెనుక ఉన్న కారణాన్ని బయిటపెట్టేశారు. ఈ ప్రశ్నలను మహువా వేయడానికి కారణం హీరానందాని అనే వ్యాపారావేత్త పంపిన ధనం, దస్కమే (అంతర్జాతీయ బ్రాండ్ బ్యాగులు, చెప్పులు, కళ్లజోళ్లు, మేకప్ సామాగ్రి, వజ్రాలు, అప్పుడప్పుడు కవర్ల నిండా క్యాష్) కారణమని అతడు ఆరోపణలు చేశాడు. పైగా, ఇందుకు సంబంధించి తన వద్ద తిరుగులేని ఆధారాలు ఉన్నాయంటూ దేహద్‌రాయ్ చెప్పారు. ఆ విషయాన్ని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే అందుకొని, లోక్‌సభ స్పీకర్‌కు రాసిన లేఖ రాశారు. దీనితో వేడందుకుంది. తనపై ఆరోపణలు చేస్తున్నవారందరికి మొయిత్రా లీగల్ నోటీసులు పంపారు. బీజేపీ సీనియర్ నాయకులు ఈ ఉదంతాన్ని పార్లమెంటు ప్రతిష్ఠకే భంగమంటుంటే, మొయిత్రా మాత్రం ఈ ఆరోపణలన్నీ తన నుంచి విడిపోయిన భాగస్వామి చేస్తున్న అబద్ధపు ఆరోపణలపై ఆధారపడినవే అంటూ తన వాగ్ధాటితో



తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ క్రమంలోనే అదానీ గ్రూపు కూడా తమ ఇమేజ్‌ను, బ్రాండ్ విలువను ఖరాబు చేసేందుకు అనేకమంది వ్యక్తులు, సమూహాలు ప్రయత్నం చేస్తున్నాయంటూ ఒక లేఖను విడుదల చేసింది. వాస్తవానికి హీరానందాని గ్రూపు అన్ని రంగాల్లోనూ అదానీ గ్రూపుతో పోటీ పడుతూ ఉంటుంది. అటువంటిది, ఆ గ్రూపు యజమాని ఒక ఎంపీతో సన్నిహితంగా ఉండడం, ఆమెపై ఇటువంటి ఆరోపణలు రావడం కొట్టిపారేయలేం. ఆమె ప్రస్తుతం కోర్టుకు వెళ్లినప్పటికీ, లోక్‌సభ స్పీకర్ దూబే ఫిర్యాదును ఎథిక్స్ కమిటీకి పంపారు. దాని నిర్ణయంతోనే ఆమెను సభ నుంచి బహిష్కరించడమా, కొనసాగించడమా అన్న విషయం ఆధారపడి ఉంటుంది.

ఎందుకంటే, 2005లో ఇటువంటి ఆరోపణలతోనే పదిమంది ఎంపీలను నాటి పార్లమెంటు ఓటింగ్ పెట్టి మరీ సస్పెండ్ చేసినప్పుడు, వారు సుప్రీం కోర్టుకు వెళ్లినా కోర్టు పార్లమెంటు నిర్ణయాన్నే సమర్థించింది. యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాని పెంపుడు పత్రిక 'కోబ్రా పోస్ట్' 11మంది ఎంపీలపై జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో వారంతా పార్లమెంటులో ప్రశ్నలు వేసేందుకు డబ్బు తీసుకుంటున్నారని బయిట పడిందంటూ వ్యాసం రాయడం, పార్లమెంటు వారందరినీ బహిష్కరించాలని ఓటింగ్ చేయడం జరిగాయి. చిత్రమేమిటంటే, ఈ 11 మంది ఎంపీలలో పదిమంది బీజేపీవారే కావడం.

ఇంత జరుగుతున్నప్పటికీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమత ఇంతవరకూ స్పందించక పోవడం విశేషమే. ప్రశ్నకు నోటు అనే ఆరోపణ పార్టీ ప్రతిష్ఠను మరింత దిగజారుస్తుందన్న విషయం ఆమె గుర్తించడం లేదా? లేక మహువాను తన గారాలపట్టిగా భావిస్తోందా అని సందేహం వస్తోంది. నిశికాంత్ దూబేను గతంలో మొయిత్ర దొంగ సర్టిఫికెట్ ఎంపీ అని ఆరోపించారు. ఇప్పుడు దూబే కూడా అదే ఆరోపణ చేస్తున్నారు. ★

# కోనసీమ జ్యేష్ఠ స్వయంసేవక్

కోనసీమ అంబేడ్కర్ జిల్లాలోని రాజోలు పట్టణమే కేంద్రంగా సరస్వతి నర్సింగ్ హోమ్ ద్వారా సేవలు అందిస్తూ, సామాజిక సేవారంగంలో ముందు ఉన్న డాక్టర్ ఆమంచి వేంకట అప్పారావు ఇకలేరు. ప్రజల డాక్టరుగా గుర్తింపు పొందిన డా. అప్పారావు అక్టోబరు 16న హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన వాగ్ధాటి, చతురలతో విశేష పరిచయం ఉన్న ఈ ప్రాంతంలో వారి మరణవార్తతో విషాదం అలుముకుంది. ఆయనకు భార్య శ్రీమతి మణి, కుమార్తెలు డా. సుధ, మాధురి, కుమారుడు డా. రామర్స్ ఉన్నారు. డాక్టర్ రామారావు కుమారుడు డా. అప్పారావు. వీరు గుంటూరు మెడికల్ కాలేజి విద్యార్థి. సరస్వతీ నర్సింగ్‌హోమ్ తండ్రి నుంచి వారసత్వంగా వచ్చినదే.

ప్రారంభం నుండి పేద, దిగువ మధ్య తరగతుల ప్రజలకు అందుబాటులో ఉంటూ దశాబ్దాల తరబడి వైద్యసేవలు అందించారు తండ్రీ కొడుకులు. అప్పారావు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్



నివాళి

తూర్పుగోదావరి జిల్లా సంఘచాలక్‌గా, ఆపై రాజమండ్రి విభాగ్ సంఘచాలక్‌గా దశాబ్దాల పాటు బాధ్యతలు నిర్వహించారు. పరమపూజనీయ శ్రీ గురూజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పరిచిన ఉత్సవ సమితి అధ్యక్షులుగా సేవలు అందించారు. రాజోలులో సంఘ కార్యకలాపాలకు వీరి ఇల్లు కేంద్రంగా ఉండేది. సమరసతా, సాహిత్య సంబంధమైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. ఈ ప్రాంతంలోని చాలా గ్రామాలలో ఆర్‌ఎస్‌ఎస్ శాఖల ఏర్పాటులో, విశ్వహిందూ పరిషత్ సభ్యునిగా ఆయన సేవలు ఎనలేనివి. రాజోలులోని ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం, కైలాసభూమి ఏర్పాటులో తన వంతు కృషి చేశారు. న్యాయవాదులు పొన్నాడ హనుమంతరావు, వాడ్రేవు పాపయ్యపంతులు సహకారంతో పట్టణాభివృద్ధికి పాటుపడ్డారు. రాజోలు పట్టణంలో జరిగే వేద, సాహిత్య సభలలో కూడా వారి పాత్ర ప్రముఖమైనది. జ్యేష్ఠ స్వయంసేవక్‌గా ఆయన ఖ్యాతి విశేషమైనది. సర్ సంఘచాలక్ మోహన్‌జీ భాగవత్ అంతర్వేది వచ్చినప్పుడు వారితో సమావేశానికి ముందస్తు అనుమతి తీసుకున్న వ్యక్తుల జాబితాలో డా. అప్పారావు పేరు లేకున్నా, ఆయనకు ఉన్న ఖ్యాతి ఆధారంగా ప్రవేశం కల్పించారు.

ప్రముఖ న్యాయవాదులు వాడ్రేవు పాపయ్య పంతులు, మైలవరపు రవిరామ్, విశ్వహిందూ పరిషత్ కోనసీమ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం, ప్రయాగ నరసింహమూర్తి, బీజేపీ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు మానేపల్లి అయ్యాజీవేమ, పార్టీ అధికార ప్రతినిధి మాలే శ్రీనివాసనగేశ్ తదితరులు డా. అప్పారావు మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ★



# ఆర్థిక భద్రతకు పొదుపు

ఒక్కొక్క బిందువు కలిస్తేనే మహా సముద్రం తయారవుతుంది అన్నది నానుడి. 'నన్ను వందకు పెంచు తరువాత నిన్ను నేను పెంచుతాను' అని ఆర్థిక పరిభాషలో ఒక్క రూపాయి అంటుంది. ఈ సామెతలు అన్నీ పొదుపు గురించి చెప్పినవే. కాలు వంకర పోకుండానే, కంటి చూపు తగ్గిపోక ముందే, వయస్సు ఉడుగక ముందే వీలైనంత కూడబెట్టు అనేది మనకు పెద్దలు ఉగ్గుపాలతో నేర్పే మొదటి ఆర్థిక సూత్రం. సాధారణంగా వాడుక భాషలో పొదుపు అంటే తాను ఆర్జించిన మొత్తంలో కొంత డబ్బును ఖర్చు పెట్టకుండా అట్టేపెట్టుకోవడం.

మనకు వచ్చే ఆదాయంలో ఖర్చు చేయగా మిగిలిందే పొదుపు. మరింత విస్తృత అర్థంలో పొదుపు అంటే ఖర్చును తగ్గించుకోవడం. పెట్టుబడుల్లో నష్టభయం (రిస్క్) ఉంటుంది కనుక ధనాన్ని ఖర్చు చేయకుండా ఉంచుకోవడమే పొదుపుకు సరైన అర్థం. వ్యవహారికంగా పొదుపు ఒక ఆలోచనా విధానం, జీవన విధానం. ప్రజలలో పొదుపు ప్రవృత్తిని పెంచడం, పొదుపు చేసేలా ప్రేరణనివ్వడం, సంపద ప్రాముఖ్యతను నిరంతరం గుర్తు చేస్తూ, పొదుపు పెంచే వాతావరణాన్ని సృష్టించడానికి అనువైన పరిస్థితులు కల్పించడం అవసరం. దేశ ఆర్థిక పురోభివృద్ధికి కావలసిన పెట్టుబడి పొదుపు ద్వారానే సాధ్యమౌతుంది అని ప్రజలకు తెలియచేయడం కూడా అవసరమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పొదుపు, పెట్టుబడి ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఆర్థిక వ్యవస్థలో మూలధనం పెరుగుదల పొదుపు రేటు మీద ఆధారపడి ఉంటుంది.

**ప్రపంచ పొదుపు దినోత్సవం చరిత్ర**

ప్రపంచ పొదుపు దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 30న నిర్వహిస్తారు. సామాన్య పౌరులకు పొదుపు ప్రాముఖ్యత, పొదుపు పద్ధతుల పట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని జరుపుతారు. స్పెయిన్‌లో 1921లో తొలి జాతీయ పొదుపు దినోత్సవం జరిగింది. 1924లో ఇటలీలోని "మిలాన్" నగరంలో జరిగిన తొలి అంతర్జాతీయ పొదుపు సమావేశంలో అక్టోబర్ 30ని 'ప్రపంచ పొదుపు దినోత్సవం'గా ప్రకటించారు. ఈ రోజును 'అంతర్జాతీయ పొదుపు దినం' అంటూ ఇటాలియన్ ప్రొఫెసర్ 'ఫిల్లిపో రవిజ్జా' ప్రకటన చేశారు.

పొదుపు కాంగ్రెస్ తీర్మానంలో 'ప్రపంచ పొదుపు దినం'గా ఆ రోజుని పాటించాలని నిర్ణయించారు. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ద్రవ్య సంస్థలు, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు పొదుపు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులన్నీ దీనిని జరుపుకోవడం ప్రారంభించాయి. ప్రస్తుతం 'ఇంటర్నేషనల్ సేవింగ్స్ బ్యాంక్ ఇనిస్టిట్యూట్‌కి' చెందిన 940 బ్యాంకులు క్రియా శీలకంగా, 'నిర్మాణాత్మకంగా ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్నాయి.

భారతదేశంలో కూడా అక్టోబర్ 30న పొదుపు దినోత్సవం జరుపుకుంటారు. స్త్రీ, పురుషులు, పెద్దలు, పిల్లలు అన్న బేధం లేకుండా అందరూ పొదుపు చేయడానికి అర్హులే. పొదుపు అనేది అన్ని విషయాలకూ వర్తిస్తుంది. విద్యుత్తు, నీరు, ఆహారాన్ని అనవసరంగా వృధా చేయకుండా పొదుపు చేసే ఉద్దేశ్యంతో పొదుపు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఇంతకు ముందు తరాల వారితో పోలిస్తే ప్రస్తుతం పొదుపుపై ప్రజల్లో అవగాహన, చైతన్యం పెరిగింది.


ఉన్న వనరులను ఒక్కసారిగా పూర్తిగా వాడకుండా తెలివిగా, జాగ్రత్తగా భవిష్యత్తు అవసరాల కోసం ఒక క్రమపద్ధతిలో ఉపయోగించడం కూడా పొదుపే. మారుతున్న పరిణామాలను గుర్తిస్తూ అందుబాటులో ఉన్న వనరులను క్రమపద్ధతిలో అభిలషణీయంగా వాడుకోవాలన్న ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ దినానికి అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మంచి స్పందన వచ్చింది.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ పొదుపు దినం ప్రాచుర్యం పొందగా, 1955–1970 మధ్య సంవత్సరాలలో పొదుపు ప్రజాదరణ పొందింది. ప్రపంచంలోనే స్థూల జాతీయ ఉత్పత్తిలో (జిడిపి) 65.9 శాతం పొదుపుతో "ఐర్లాండ్" ప్రథమ స్థానంలోనూ, 56.3 శాతం పొదుపుతో 'సింగపూర్' రెండో స్థానంలోనూ ఉన్నాయి.

"ప్రపంచ బ్యాంక్ అభివృధి నివేదిక" ప్రకారం 2019లో భారత స్థూల జాతీయ ఉత్పత్తి లో(జిడిపి) 27.99 శాతం పొదుపుగా నమోదు అయింది. మార్చి 2019లో బ్యాంక్ డిపాజిట్‌లలో గృహరంగ పొదుపు 3.8 శాతం ఉం డగా, 2018లో పొదుపు 32.4 శాతం నమోదు కావటం గమనార్హం.

**రియల్ ఎస్టేట్ రంగంలో పెరిగిన ప్రజా పెట్టుబడులు**

దీనివల్ల ఆర్థిక వ్యవస్థలోని పొదుపు రేటులో



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం



# పునాది

తగ్గుదల చోటుచేసుకుంది. ప్రజలు తమ భవిష్యత్తు అవసరాల కోసం చిన్న, పెద్ద మొత్తాలలో పొదుపు చేయడం అలవాటు చేసుకున్నారు. పొదుపు చేయడం ఆచరణాత్మకంగా కొన్ని దేశాల్లో సంప్రదాయంగా మారింది. మనం సంపాదించే దానికంటే తక్కువ ఖర్చు చేసి, భవిష్యత్తులో ఉపయోగం కోసం కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని మన పెద్దలు చెబుతారు. మన ఆదాయానికి అనుగుణంగా డబ్బు ఖర్చు చేయమని బోధిస్తారు. అంతేకాదు, ఖర్చులు మన ఆదాయానికి మించకుండా 'పిండికొద్దీ రొట్టె' అన్న సామెత మన జీవన విధానం కావాలని చెప్తుంటారు.

పొదుపు విజయానికి మార్గం. అదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయంలో ఉపయోగపడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బులు సృష్టించడానికి ఉపయోగపడుతుంది.

**అభివృద్ధిలో పోటీ**

నేడు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధిలో పోటీ నెలకొంది. దేశాల ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్యాభి వృధికి కావలసిన పెట్టుబడులను మూలధన వనరులను 'పొదుపు' సమకూరుస్తుంది. అయా దేశాల జీఎన్‌పిలో ఉపాంత ఉత్పాదక మూలధన నిష్పత్తి అనేది దేశంలో ప్రజలు చేసే పొదుపు ప్రవృత్తి మీద ఆధారపడి ఉంటుంది. కనుక, నేటి పొదుపే భవిష్యత్తు అభివృద్ధికి మదుపు అనేది కేవలం నినాదంగా కాకుండా ఒక విధానంగా ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థలు, 'ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించాలి. గృహాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పొదుపు ఎంత, ఎందుకు ముఖ్యమైందో ప్రజలకు అవగాహన కల్పించాలి. తాము చేసే పొదుపులోనే తమ భద్రత, దేశభద్రత ఇమిడి ఉందన్న వాస్తవాన్ని ప్రచారం చెయ్యాలి. ప్రతి డిపాజిటర్ పొదుపు, జాతీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఎలా తోడ్పడుతుంది అనే అంశాలపై సదస్సులను, చర్చలను, గోష్టుల ను, ఉపన్యాసాలను నిర్వహించి ప్రజలలో పొదుపు ప్రవృత్తిని పెంపొందించాలి.

కుటుంబాలను, సమాజాన్ని ఇందులో భాగస్వాములు చెయ్యాలి. సమాజంలో పొదుపు ప్రాముఖ్యత పట్ల అవగాహన కలిగిస్తారు. పొదుపును అనేక రూపాల్లో చేయవచ్చు. విద్యుత్తు ఆదా, టెలిఫోన్ ఖర్చులను తగ్గించడం, కారు ఉపయోగం పై నియంత్రణ మొదలైన వాటి ద్వారా డబ్బులను ఆదా చేయవచ్చు. ఆహార వ్యర్థాలను నివారించడం అన్నది పర్యావరణ పరిరక్షణకు, సహజవనరుల సంరక్షణకు దోహధపడుతుంది.

ఉన్న వనరులను ఒక్కసారిగా పూర్తిగా వాడకుండా తెలివిగా, జాగ్రత్తగా భవిష్యత్తు అవసరాల కోసం ఒక క్రమపద్ధతిలో ఉ పయోగించడం కూడా పొదుపే. మారుతున్న పరిణామాలను గుర్తిస్తూ అందుబాటులో ఉన్న వనరులను క్రమపద్ధతిలో అభిలషణీయంగా వాడుకోవాలన్న ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ దినానికి అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మంచి స్పందన వచ్చింది.




**పొదుపు ప్రాముఖ్యతను గుర్తించాలి**

ఆర్థిక వనరులు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండవు .దీన్ని దృష్టిలో పెట్టుకొని డబ్బును ఆదా చేయడంతో పాటు పొదుపుపై పూర్తి అవగాహన, చైతన్యం పెంచుకోవాలి. ఆర్థిక అక్షరాస్యత పరివ్యాప్తి ద్వారా పొదుపు ప్రాముఖ్యత మీద ప్రభుత్వం, పౌరసమాజం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. పొదుపు విలువ తెలియపరచడానికి ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాను ప్రభుత్వం పౌరసమాజం ఉపయోగించు కోవాలి. పొదుపు అన్ని విషయాలకు వర్తిస్తుంది. పాఠశాల, కళాశాల స్థాయిలో పొదుపు ప్రాముఖ్యత పద్ధతుల పట్ల పాఠ్యాం శాన్ని ప్రవేశపెట్టి, చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు పొదుపు చెయ్యడం అలవాటు చెయ్యాలి. డబ్బు ఆదా చేయడం నేర్పితే పెద్దయ్యాక వారికి ఉపయోగడ పడుతుంది.

**ఆర్థిక భద్రతకు భరోసా**

ప్రపంచ పొదుపు దినోత్సవం కేవలం డబ్బులు ఆదా చెయ్యడానికి మాత్రమే పరిమితం కాలేదు. దేశ పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాల అభివృద్ధికి, దేశ ఆర్థిక భద్రతను బలోపేతం చేయడానికి దోహద పడుతుంది.

**డిజిటల్ బ్యాంకింగ్ సేవలు విస్తరించాలి**

అభివృధి చెందుతున్న దేశాల్లో ప్రజలు బ్యాంకులు అందించే సేవలకు దూరంగా ఉన్నారు. పేద వర్గాలు, మహిళలు, యువత బ్యాంకింగ్ కార్యకలా పాలలో భాగస్వాములయ్యేలా 'డిజిటల్ బ్యాంకింగ్ సేవలను' విస్తరించాలి. ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల్లో జరుగుతున్న అక్రమాలను, మోసాలను అరికట్టాలి.. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా పొదుపు సంఘాలు ఈ దిశగా ఆర్థిక అక్షరాస్యతా వ్యాప్తితో పొదుపును ఉద్యమంగా కొనసాగించాలి. ప్రతి మనిషి తమ సంపాదనలో 20 శాతం పొదుపు చెయ్యాలి.

నెలవారీ పొదుపు అలవాటు చేసుకోవాలి. బడ్జెట్లో పొదుపుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆన్‌లైన్ బ్యాంకింగ్ వనరులను ఉపయోగించాలి. పోస్టాఫీసులో ఉన్న వివిధ పొదుపు పథకాల మీద, బీమా సౌకర్యాల మీద ప్రజలకు అవగాహన కలిగించాలి.

ప్రభుత్వాలు అనుత్పాదక ప్రాజెక్టను సకాలంలో (పరిమిత కాలములో) పూర్తి చెయ్యాలి. ప్రాజెక్టులను పూర్తి చేయడంలో జరుగుతున్న అనవసర జాప్యాన్ని "అవినీతిని" అరికట్టాలి. దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి ప్రభుత్వాలు అనవసర వ్యయాన్ని తగ్గించాలి. హేతుబద్ధమైన ద్రవ్య కోశ విధానాల ద్వారా ఉపాధి ఉత్పాదకతను గణనీయంగా పెంచే ఆర్థిక సంస్కరణల అమలుతో, పొదుపు రేటు పెరుగుటానికి చర్యలు తీసుకోవాలి. కేంద్ర బ్యాంక్ వడ్డీ రేట్లు రేపో, రివర్స్ రెపో రేట్ల సరళీకరణతో సమగ్రమైన ద్రవ్యవిధానాన్ని అమలు చెయ్యాలి. ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించి, ఆర్థిక వ్యవస్థలో పొదుపు రేటు ద్విగుణీకృతమయ్యే చర్యలతో కూడిన కార్యాచరణకు పూనుకోవాలి. ★

కథ

# కోణార్క

“హే! భగవాన్! ప్రపంచంలోని అంధకారాన్ని పారద్రోలి, వెలుగును ప్రసాదించే కరుణామూర్తివి నువ్వు. నీ ముఖ దర్శనం చేసినంత మాత్రానే అంధకారం పరాభవం పొంది, మానవుల్లోని చీకటి తెరలు తొలగిపోతాయి. నీ కృపా కటాక్షంతో ఎంతటి దీర్ఘరోగాలైనా మటుమాయమవుతాయి. స్వామీ! దీర్ఘ రోగముతో బాధపడుతున్న ఈ దీనుణ్ని కనికరించు ప్రభూ!” అని భక్త మయూరభట్టు ఉత్కలదేశ సముద్ర తీరంలో నిల్చుని సూర్యభగవానుని ప్రార్థించాడు. అలా ప్రార్థిస్తూ, సూర్య శతకాన్నే రచించాడు. సూర్య భగవానుడు ఆ భక్త కవి ప్రార్థనలను ఆలకించి, సూర్యశతకముతో సంతృప్తి నొంది, ఆ మహాకవిని దీర్ఘ రోగాన్నుండి కాపాడాడు.

భక్తకవి తను ప్రార్థించేటప్పుడు భక్తి పారవశ్యంలో ‘తను నిల్చున్నది ఇసుక తిన్నెమీద’ అన్న విషయాన్నే మరచిపోయాడు. అదే ఇసుక తిన్నెమీద, అదే ఉత్కల దేశ సముద్ర తీరంలో, ఆ దేశభక్త కవి నిలబడి సూర్యుణ్ని ప్రార్థించిన చోట నేడు పన్నెండు వేలమంది శిల్పవర్యులు కోణార్క దేవాలయ నిర్మాణం కోసం వేచియున్నారు. ఉత్కల దేశ రాజైన నరసింహదేవుడు పన్నెండేళ్ల రాజ్యపు ఆదాయాన్ని ఈ దేవాలయ నిర్మాణం కోసం కేటాయించాడు.

తురుష్కులు పరాభవం పొందిన తరువాత అక్కడ హిందూమతం పునరుద్ధరించబడింది. ఆ దిగ్విజయానికి చిహ్నంగా ఈ సూర్యదేవాలయ నిర్మాణానికి పూనుకున్నాడు రాజు. దేవాలయ నిర్మాణం జరుగుతుందని తెలుసుకున్న అక్కడి ప్రజలంతా ఆ దేశపు రాజుని వేనోళ్ల కొనియాడారు.

ఇంకేం, దేవాలయ నిర్మాణం, ప్రారంభించడమే తరువాయి. ప్రధాన శిల్పి ఒక్కడే ఇంకా రాలేదు. అతని రాకకోసం రాజు, పన్నెండు వేల మంది శిల్పులు, ప్రజలు అత్యంత ఆతురుతతో ఎదురు చూస్తున్నారు.

ప్రధాన శిల్పి సరిగ్గా ముహూర్తం వేళకు అక్కడికి చేరుకున్నాడు. పన్నెండు వేల మంది శిల్పులు అతనికి స్వాగతం చెప్పారు. కాని ఆ ప్రధాన శిల్పి ముఖం ఎందుకో అంత ఉత్సాహంగా లేదు. అతను బరువెక్కిన హృదయంతో వచ్చాడ క్కడికి. ఇంకా ముప్పై వసంతాలను కూడా చవిచూడని ఆ మహాశిల్పికి వివాహమై, ఇంకా రెండు సంవత్సరాలు కూడా కాలేదు. అక్కడికి వచ్చేముందే అతనికి వంశోద్ధారకుడు కలిగాడు. ఆ బిడ్డ బోసినవ్వు, భార్య మీద మోహం అతడిని బంధించివేశాయి. ఒక ప్రక్క భార్య అనురాగం, ఇంకొక ప్రక్క పుత్ర వాత్సల్యం, మరొకవైపు కళారాధన పిచ్చి! భార్యనూ, పుత్రుణ్నీ వదలిపెట్టి వచ్చేసరికి తన హృదయాన్నే అక్కడ వదలిపెట్టి వచ్చినట్లనిపించింది అతనికి.


“నాథా! నీ పునర్దర్శనం ఎప్పుడు? ఈ ముద్దుల కొడుకు ముఖం చూసే దెప్పుడు?” అతను బయల్దేరే ముందు అడిగింది భార్య.

“దేవీ! పదహారు వసంతాలు గడచిన తరువాత నా పునరాగమనం, దేవాలయ నిర్మాణం పూర్తయ్యే దాకా అక్కడి నుండి కదలనని మహారాజు గారికి వాగ్దానం చేశాను; ఆ కోణార్క దేవాలయ నిర్మాణానికి పదహారేళ్లు పట్టవచ్చని నా ఊహ!” అన్నాడు తను.

స్వామీ! నేనింక ఎవరికోసం జీవించాలి? ఎవరి కోసం ఈ ఇల్లు, ఎవరికోసం మన ఈ దాంపత్య ఫలం? ఎవరికోసం మన చెట్టులోని గంగిరేగినళ్లు” అని తన చేతులను అతని మెడకు దండగా చుట్టి ప్రశ్నల వర్షం కురిపించింది.

ప్రధాన శిల్పి కన్నీరు కార్చడం తప్ప జవాబు చెప్పలేకపోయాడు.

తన ప్రశ్నలకు జవాబు చెప్పక తన భర్త కన్నీరు కార్చడం చూసి తనూ ఉం డబట్టలేక ఏడ్చేసింది.



ఆమె భర్తకు వీడ్కోలిచ్చేటప్పుడు కొడుకును జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉండి తన కోసం నిరీక్షిస్తూ కాలం గడుపుతానంది.

* * *

ప్రధాన శిల్పి తన పని ప్రారంభించాడు. కొత్తలో ఆ శిల్పికి ప్రతి శిల్పాన్ని చెక్కేటప్పుడూ తన భార్య ముఖమే కనుపించేది. రోజులు గడచినకొద్దీ ఆ శిల్పికి కోణార్క చింత తప్పితే మరేదీ మనసులో మెదిలేది కాదు. సంవత్సరాలు దొర్లిపో తున్నాయి. పన్నెండు వేల మంది చెక్కుతున్న ఉలుల చప్పుడులో తన యింటి సంగతే మరచిపోయాడతను. శిల్పాలే అతని సంతానం. దేవాలయమే అతని భార్య.

ఉత్కల దేశం చేసిన పుణ్యఫలమో ఏమో, వందలాది మైళ్లదూరం నుంచి వచ్చే, రాళ్లన్నిటిలోనూ మృదుత్వం ఉండేది. మైనపుముద్దలా శిల్పి మలచినట్లు శిల్పాలు రూపం దాల్చేవి. ప్రతి రోజూ మహారాజు వచ్చి, దేవాలయం పని ఎంతవరకు సాగిందో చూసి పోతుండేవాడు. రథ చక్రాలు, స్తంభాలు – ఇలా ఒక్కటొక్కటే పూర్తవుతున్నకొద్దీ మహారాజు ఆనందం ద్విగుణీకృతమవుతున్నది.

రథరూప దేవాలయ సభామంటపంలో స్థాపించడం కోసం నూట ఇరవై అడుగుల ఎత్తు, ముప్పై నాలుగు వందల మణుగుల బరువు కల సింహం తయారయినది. రథచక్రాలలో చెక్కిన శిల్ప


విన్యాసం వర్ణనాతీతం. దేవాలయం పైపైకి లేవనారంభించింది. అంత పెద్ద దేవాలయం ఉత్కల దేశంలో మరెక్కడా లేదు. అందుచేతనే ఉత్కల దేశ ప్రజలందరూ తండోపతండాలుగా వచ్చి ఆ దేవాలయ నిర్మాణ కార్యాన్ని తిలకించేవారు.

రథరూపాన్ని దేవాలయంపైన నిలబెట్టడం కోసం ఇరవై అయిదు అడుగుల ఎత్తు, నూట ఇరవై వేల మణుగుల బరువుగల శిఖర భాగాన్ని నిర్మించారు. అంత అందమైన ప్రధాన శిఖరాన్ని నిర్మించిన శిల్పులను వేనోళ్ల కొనియాడారు ప్రజలు. అంత పెద్ద శిఖరాన్ని దేవాలయ పైభాగానికి ఎలా ఎక్కిస్తారా? అని అందరికీ ఆశ్చర్యం కలిగేది.

ప్రధాన శిల్పికి రాత్రి – పగలూ అనే భేదమే కనుపించడం లేదు. అతని కళ్ల ముందూ, కలల్లోనూ ఆ దేవాలయం తప్ప మరేదీ కానరావడం లేదు.

దేవాలయంలో లోపలి ప్రాకారపు గోడల మీద చిత్రాలు చెక్కడం ప్రారంభించారు. వక్షోజాల

# చెప్పిన కథ



**ఆదిత్య**

సౌందర్యాన్ని ప్రదర్శిస్తున్న పడతులు కొందరినీ, అర్ధనగ్నంగా తమ శరీర సౌందర్యాన్ని బహిర్గతం చేస్తూ వయ్యారం వలకబోస్తున్న సుందరీమణులు కొందరినీ– ఇలా అక్కడక్కడ చెక్కారు శిల్పులు. కొన్నిచోట్ల యుద్ధంలోని బీభత్సమైన దృశ్యాలూ చెక్కబడ్డాయి. అయినా అక్కడ చెక్కిన శృంగార శిల్పాలను చూసి దేవాలయానికి వచ్చేవాళ్లంతా సిగ్గుపడేవారు. కామక్రీడలు నలుపుతున్న మానవుల భంగిమలను చూసి రసికులు కూడా కళ్లు మూసుకునేవారు.

ప్రధాన శిల్పిని ఎవరో ఒకరు "శిల్పవర్యా! కామశాస్త్రాన్నే ఇక్కడి శిల్పాల ద్వారా రచిస్తున్నారేమిటి? ఇలాంటి శిల్పాలను చూసి దేవాలయానికి వచ్చే భక్తులు ఏమనుకుంటారు? అర్ధనగ్నంగా ఉన్న ఈ సుందరీమణులను చూసి యువకులు పరవశులయి పోవాలనా నీ ఉద్దేశం?" అని ప్రశ్నించాడు,

దానికి ప్రధాన శిల్పి 'కామశాస్త్రంలోని నిజరూపాన్ని చిత్రించడానికి సాహిత్యంవల్ల సాధ్యం కాదనీ, శిల్పభాషలో వీటన్నిటినీ విడదీసి చిత్రించాను. ఈ దేవాలయంలోనికి వచ్చే భక్తులు, ఈ శృంగార చిత్రాలను చూసి చూసి ఆ బంధంలో నుండి విముక్తి పొందాలి. ఈ సౌందర్యరాసుల వెనుక నిజమైన భగవంతుడు ఉన్నాడు. ఈ శృంగార మిథున శిల్పాలను చూసి కూడా చలించక, ఎవరైతే తమ చిత్తాన్ని సూర్యభగవానుని మీదే ఉంచుతారో వారే నిజమైన భక్తులు" అని జవాబు చెప్పాడు; ఆ ప్రశ్న అడిగినవాడు ప్రధాన శిల్పి బుద్ధి కౌశలానికి అచ్చెరువొంది ముక్కుమీద వేలేసుకున్నాడు.

"సాహిత్యం చెప్పలేనిదాన్ని శిల్పాలు తమలో ఇముడ్చుకుని మానవుల అజ్ఞానాన్ని తొలగించగలదనడానికి ఈ కోణార్క దేవాలయమే సాక్షి" అని వచ్చిన వాళ్లంతా చెప్పుకుని ఆ దేవాలయ కళా వైదగ్ధ్యాన్ని మెచ్చుకునేవారు.

కాలచక్రం గిర్రున తిరిగిపోతున్నది. రోజులు వారాలుగా, వారాలు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా మారిపోతున్న సంగతి అక్కడి శిల్పులకెవ్వరికీ తెలియదు. పదహారు సంవత్సరాలు తామక్కడ ఉంటామని మాటిచ్చిన విషయం కూడా మరచిపోయారు వాళ్లు.. వాళ్లకు ఆ దేవాలయ నిర్మాణకార్యం తప్ప వేరే దేనిమీదా ధ్యాస లేదు.

ప్రధాన శిల్పి కార్యభారంతో కృశించిపోయి ముసలివాడిలా తయారయ్యాడు. అక్కడ అతని భార్య ఇంకా యౌవన దశలో ఉన్నా, వయసు మళ్లిన దానిలా తయారయింది. పతిదేవుని సాగనంపినప్పుడు అద్దంలా మెరుస్తూ, పచ్చని పసిమితో కళకళలాడుతున్న ఆమె చెక్కిళ్లు ఇప్పుడు ముడతలు పడ్డాయి. కళ్లల్లోని ఆ కాంతి ఇప్పుడు లేదు. తన పదార్థాల్నిటినీ కన్నీళ్లతో అభిషేకం చేయందే తినేది కాదు.

పదహారవ వసంతంలో అడుగుపెట్టిన ఆమె కుమారుడికి ఆమె దుఃఖం చూసి విసుగెత్తిపోయింది. తన తల్లి ఎందుకు దుఃఖిస్తుందో ఎంత ఆలోచించినా అంతు పట్టేదికాదు, ఆమె కూడా తన దుఃఖకారణాన్ని చెప్పేది కాదు.

అయితే ఒకనాడు ఇక దుఃఖం భరించలేక కుమారుడితో తన కష్టాన్ని వెళ్ల బోసుకుందామె. కన్నతల్లి ఆవేదనను అర్థం చేసుకున్న ఆ బాలుడు తాను కోణార్కకు వెళ్లి తండ్రిని తీసుకువస్తానన్నాడు.

కొడుకు మాటలు విని ఆ తల్లి సంతోషించింది. కాని, వెంటనే ఆమెకు భయం పుట్టింది, "ఒకవేళ తండ్రిలాగే కొడుతూ అక్కడే ఉండిపోతే? ఇక తన జీవితం ఎవరికోసం?"

వెళ్లడానికి సిద్ధంగా వున్న కుమారుణ్ని ఆపడానికి ప్రయత్నించింది.

"నాయనా! మీ నాన్నగారు దేవాలయ నిర్మాణం పూర్తవగానే తిరిగి వస్తానని మాటిచ్చారు. ఆయనెప్పుడూ మాట తప్పరు. ఆయన వెళ్లి పదహారేళ్లు పూర్తి కావస్తున్నాయి. త్వరలోనే రాగలరు. అందుచేత నువ్వక్కడికి వెళ్లనవసరం లేదు'' అన్నదామె.

"లేదమ్మా! నాకు నాన్నగారిని చూడాలని చాలా

కోరికగా వుంది అందుకని నేనే వెళ్లి నాన్నను తీసుకొస్తాను. నన్ను ఆశీర్వదించమ్మా!" అని తల్లికి నమస్కరిం చాడు తనయుడు.

"నాయనా! వారిని తోడుకుని త్వరగా వచ్చేయి. మీరిద్దరూ లేకపోతే ఒంటరిగా నేనుండలేను. మరి నువ్వు వారిని చూడలేదు గదా, ఎలా గుర్తు పడతావు?....“ ఆఁ ఉండు; మన చెట్టులోని గంగి రేగుపళ్లని కాసిని పట్టుకెళ్లు. ఇవంటే మీ నాన్నగారికి చాలా ఇష్టం. ఇలాంటి పళ్లు ఈ చుట్టుప్రక్కల మరెక్కడా దొరకవు. వీటిని చూసి నిన్ను గుర్తుపట్ట గలరు. ఇక వెళ్లిరా నాయనా!" అని దీవించి, ఒక బుట్టలో గంగిరేగుపళ్లను పోసిచ్చింది.

కొడుకు కోణార్కకు బయలుదేరాడు. చాలా దూరం నడచివెళ్లి, కోణార్క దేవాలయాన్ని చేరుకున్నాడు. అక్కడ ఉలులు చేస్తున్న 'టిక్ టిక్' మనే చప్పుడు తప్ప మరేమీ వినిపించటంలేదు. భారీ యెత్తున వున్న రథరూప దేవాలయం, ప్రధాన శిఖరం లేకుండా అలాగే వుంది.

ఒకరు కాదు, ఇద్దరు కాదు, పన్నెండు వేల మంది శిల్పులలో తన తండ్రిని ఎలా కనుక్కోవడం? తల్లి చెప్పిన మాట జ్ఞాపకం వచ్చింది. రేగుపళ్ల బుట్ట ఆ దరిముందూ పట్టుకెళ్లాడు. కాని ఆ శిల్పులకు తమ కర్తవ్యం తప్ప మరి దేనిమీదా లక్ష్యమే లేదు ఇంకేం వాళ్లుపడ్డ శ్రమ ఫలించే కాలం ఆసన్నమయింది. ఇంక రాతితో చేసిన శిఖర భాగాన్ని దేవాలయం మీదికి ఎక్కించడమే తరువాయి. అది అయిపోతే వాళ్లు పదహారు సంవత్సరాల నుంచీ అహోరాత్రులు శ్రమించి నిర్మించిన దేవాలయం పూర్తవుతుంది.

ఆ బాలుడి చేతిలోని బుట్టవైపు ఎవరూ కన్నెత్తయినా చూడలేదు. అతనికి నిరాశ కలిగింది" 'ఇంటికి వెళ్లి తన తల్లికి ఏమని సమాధానం చెప్పాలి?" అన్న చింతపట్టుకుంది. అంతలో ఒక వ్యక్తి ఒంటరిగా కూర్చుని దీర్ఘాలోచనలో మునిగి ఉండటం కనిపించింది. ఆ వ్యక్తి బహుశా శిల్పికాదేమోన నిపించింది. అయినా చూద్దామని పళ్ల బుట్టను ఆ వ్యక్తి ముందు చూపాడు. తలవంచుకుని కూర్చున్న ఆ వ్యక్తి తలైనా ఎత్తలేదు.

బుట్ట అతనికి సరిగ్గా కనిపించలేదేమోనని మరింత దగ్గరగా వెళ్లి చూపాడు. ఆ వ్యక్తికి రేగుపళ్లు చూడగానే గత స్మృతులు గుర్తుకొచ్చాయి. తన భార్య జ్ఞాపకం వచ్చింది. ఆ బుట్టను పట్టుకున్నతని ముఖం చూద్దామని తలపైకెత్తాడు. అంతే! ఆ ముఖం తన భార్య ముఖాన్ని పోలి ఉంది, చాలా ఆశ్చర్యం కలిగిందతనికి అంతలోనే తను ఇల్లు విడిచి వచ్చినప్పుడు తనకొక కుమారుడు కలిగిన సంగతి గుర్తుకొచ్చింది.

వెంటనే ఆ అబ్బాయిని కౌగలించుకుని నువ్వెవరని అడిగాడు. ఆ అబ్బాయి సంగతంతా చెప్పాడు. ఆ ప్రధాన శిల్పికి ఎక్కడలేని సంతోషం కలిగింది.

ఆ అబ్బాయికి కూడా తన తండ్రి దొరికాడన్న ఆనందం కలిగింది. మోగక్షేమాలు తెలుసుకున్న తరువాత, తన భార్య తన కోసం విలపించుతున్న విషయాన్ని తెలుసుకుని ప్రధాన శిల్పి ఎంతో దుఃఖించాడు.

"ఈ ప్రధాన శిఖరాన్ని పైకెక్కించేస్తే ఇక నా పని అయిపోయినట్టే. ఇద్దరం కలసి ఇంటికెళ్లి పోదాం" అన్నాడు కొడుకుతో ప్రధాన శిల్పి.

తన తండ్రి విచారంగా ఉండటం గమనించిన కొడుకు "నాన్నగారూ! ఇంత బ్రహ్మాండమయిన దేవాలయాన్ని కట్టి ముగించిన తరువాత కూడా విచారంగా ఉన్నారేమిటి? అమ్మ యోగక్షేమం తెలిసిన ఈ సమయంలో ఎంతో సంతోషించాలి కదా!" అన్నాడు.

"అవును నాయనా! నువ్వు చెప్పిన మాట నిజమే. దేవాలయాన్ని నిర్మించడ మయితే అయింది. దానిమీద నిలబెట్టడానికి ఈ ప్రధాన శిఖరం కూడా నిర్మించాం. కాని ఇంత బరువుగల శిఖరాన్ని దేవాలయం మీదికి ఎలా ఎక్కించా లన్నదే ఇప్పుడున్న పెద్ద సమస్య. పన్నెండు వేలమంది శిల్పవర్యుల బుర్రలన్నీ ఖాళీ అయిపోయాయి. ఇప్పుడు మహారాజుకు ఏం జవాబు చెప్పాలో తెలియటం లేదు. ఇంత పెద్ద ఆలయాన్ని నిర్మించిన మాకు ఈ విషయంలో ఓటమి నంగీకరించడం ఇష్టంలేదు. అదీ కాకుండా ఈ శిఖరస్థాపన మరొకరి చేత జరిగితే మేము పడ్డ శ్రమకు ఫలితం దక్కకుండాపోతుంది. ఈ పన్నెండు వేల మంది శిల్పులు తమ తమ స్వంత ఊళ్లకు వెళ్లకుండా ఈ సముద్రానికి బలయి పోతారు. అందుకనే నాకింత విచారం" అని భారంగా నిట్టూర్చాడు ప్రధాన శిల్పి.

శిల్పి కొడుకు తండ్రి చెప్పిందంతా విన్నాడు. విని కాసేపు ఆలోచించాడు. అతనికి ఏం తోచిందో ఏమో దేవాలయాన్నంతా ఒకవరి కలయ చూశాడు. ప్రధాన శిఖరం ఉన్న చోటుకు వెళ్లాడు. శిఖర భాగాన్ని కూలంకషంగా పరిశీలిం చాడు. అతను శిఖరాన్ని పరీక్షించడం చూస్తుంటే అక్కడున్న శిల్పులందరికీ నవ్వు వచ్చింది. అయితే ఎవ్వరూ నవ్వలేదు. ఎందుకంటే అతను ప్రధాన శిల్పి కొడుకు, దేవుడి అనుగ్రహం వల్లే, శిల్పకళా నైపుణ్యం వంశపారంపర్యంగా సంప్రాప్తిస్తుందని పెద్దలంటారు.

ఆ శిల్పి కుమారుడు తన తండ్రికొక సలహా చెప్పాడు. అది విన్న శిల్పికి చాలా ఆశ్చర్యం కలిగింది. శిల్పమంటేనే ఏమిటో తెలియని ఆ బాలుని సలహాకు నవ్వు కూడా వచ్చింది. కాని కొడుకు చెప్పినట్టు అతనికి సహాయం చేస్తాడని మాటిచ్చాడు.

ఆ రోజు రాత్రే శిఖరస్థాపనకు మంచి ముహూర్తమని తెలిసింది. శిఖర స్థాపన ఎంత తొందరగా జరిగితే అంత తొందరగా తన తండ్రిని ఇంటికి తీసు కెళ్లవచ్చని శిల్పి కొడుకుకు కూడా ఉత్సాహంగా ఉంది.

సరే, ఆ రాత్రే శిఖరాన్ని స్థాపించడానికి నిశ్చ యించుకున్నారు. రాత్రయింది. ముహూర్తం దగ్గర పడింది. పన్నెండువేలమంది శిల్పవర్యులు సిద్ధంగా ఉన్నారు.

శిల్పి కొడుకు అక్కడికి వచ్చాడు. అతను చెప్పినట్లుగానే బలిష్ఠమైన వెదురు కర్రలను ముందే సిద్ధం చేసుకున్నారు. అతడు శిల్పులను ఆ వెదురు కర్రలతో ఏటవాలుగా తలంలాంటిది నిర్మించమని చెప్పాడు. వాళ్లు అలాగే చేశారు. దాని మీదుగా ఇనుప గొలుసులతో ప్రధాన శిఖరాన్ని దేవాలయంపైకి లాగమ న్నాడు. వాళ్లు అతను చెప్పినట్లుగానే చేశారు. ప్రధాన శిఖరం పైకెళ్లింది. దాన్ని సరిగ్గా దేవాలయం మీద నిలబెట్టమని చెప్పాడు. వాళ్లు ఏమీ కష్టం లేకుండా ప్రధాన శిఖరాన్ని దేవాలయంమీద నిలబెట్టారు.

అది పూర్తయిన వెంటనే పన్నెండు వేల మంది శిల్పులు జయధ్వానాలు చేశారు. తాము వచ్చిన పని పూర్తయిందని సంతోషపడ్డారు. ఆ మర్నాడే వాళ్లం దరికీ రాజు దగ్గరి నుండి కానుకలు సమర్పించ బడుతాయి. కానుకలను స్వీకరించి తమ తమ ఊళ్లకు వెళ్లిపోతారు.

అందరికంటే ఎక్కువ ఆనందం ప్రధాన శిల్పికి కలిగింది. తన కొడుకు పట్ల వాత్సల్యం పొంగు

**ఒకరు కాదు, ఇద్దరు కాదు, పన్నెండు వేల మంది శిల్పులలో తన తండ్రిని ఎలా కనుక్కోవడం? తల్లి చెప్పిన మాట జ్ఞాపకం వచ్చింది. రేగుపళ్ల బుట్ట ఆ దరిముందూ పట్టుకెళ్లాడు. కాని ఆ శిల్పులకు తమ కర్తవ్యం తప్ప మరి దేనిమీదా లక్ష్యమే లేదు ఇంకేం వాళ్లుపడ్డ శ్రమ ఫలించే కాలం ఆసన్నమయింది. ఇంక రాతితో చేసిన శిఖర భాగాన్ని దేవాలయం మీదికి ఎక్కించడమే తరువాయి. అది అయిపోతే వాళ్లు పదహారు సంవత్సరాల నుంచీ అహోరాత్రులు శ్రమించి నిర్మించిన దేవాలయం పూర్తవుతుంది.**



కొచ్చింది. సూర్యభగవానుడి కృపాకటాక్షంవల్ల జన్మించిన తన కుమారుడు తనకన్నా గొప్పవాడవు తాడని సంతోషం కలిగింది. ఆనందాతిరేకం తగ్గగానే శిల్పులందరికీ అసంతృప్తి కలిగింది. "పదహారు సంవత్సరాలు అహోరాత్రులు కష్టపడి చేసిన పనికి ఫలితం దక్కినా కీర్తి మాత్రం ఒక్క రోజులో ఈ పసిబాలునికి దక్కిందే!" అన్న చింత వాళ్లను పట్టుకుంది.

ప్రధాన శిల్పి మనసులో కూడా ఇవే ఆలోచనలు కలిగాయి.

"మహారాజుకు ఈ విషయం తెలిస్తే ఏం సమాధానం చెప్పాలి? తమ ఇన్నేళ్లుగా పడ్డ శ్రమంతా వృథా అయిపోయింది కదా? బ్రహ్మాండమయిన దేవాలయాన్ని నిర్మించగలిగిన శిల్పులకు శిఖరాన్ని దేవాలయం మీద నిలబెట్టడానికి చేతకాలేదంటే ఏమన్నమాట? ప్రజలందరూ అపహాస్యం చేయరా? పదహారేళ్ల పడ్డ శ్రమ ఫలించడానికి ఒక బాలుని సహాయం కావలసి వచ్చింది కదా! ఛీ..! జీవితమే దండగ" అనిపించిందతనికి.

శిఖర స్థాపన జరిగినా తండ్రి మొహం వికసించలేదేమని కొడుకుకు విచారం కలిగింది. తక్కిన శిల్పులందరూ అనుకుంటున్న మాటలు అతనికి వినిపించాయి. విని బాధపడ్డాడు. కాసేపు ఆలోచించిన తరువాత వాళ్లనుకుంటున్న మాటల్లో తప్పులేదు అనుకున్నాడు.

"వాళ్లకు చెందవలసిన కీర్తిని తను అపహరించి నట్లయింది కదా! పన్నెండువేల మందికి చెందాల్సిన కీర్తి ప్రతిష్టలు తనొక్కడే దక్కించుకోవడం తప్పే!" అనిపించిందతనికి. అయితే ఇప్పుడు సమయం మించిపోయింది. పోని మహారాజు దగ్గరికి వెళ్లి "ఈ శిఖరాన్ని నేను నిలబెట్టలేదు. నేను వాళ్లకు సలహా ఇవ్వలేదు, అంతా వాళ్లే చేశారు. నాకు దానితో సంబంధం లేదు. దేవాలయాన్ని నిర్మించిన కీర్తంతా వాళ్లకే చెందాలి" అని చెప్పాలనుకున్నాడు.

"అయినా ప్రజలకు ఈ వార్త తెలిసిందంటే మహారాజుకు చెప్పకుండా వుంటారా?" – ఇలా సాగిపోతున్నాయి ఆలోచనలు.

ఇప్పుడు తనేం చేయాలి?

రాత్రి గడచిన కొద్దీ శిల్పకుమారుని మదిలో చెలరేగిన సంఘర్షణ ఎక్కువ యిందే కాని తగ్గలేదు. తన భవిష్యత్తును ఊహించుకొని శిల్పులు విడుస్తున్న నిట్టూర్పులతో అతని చెవులు బద్దలయిపోతున్నాయి. పడుకున్నవాడు లేచి ఒకసారి తండ్రివైపు చూశాడు. ప్రొద్దుటి నుంచి కష్టపడి అలసిపోయిన తండ్రి గాఢంగా నిద్రపోతున్నాడు, మళ్లీ పడుకున్నాడు ఎంత ప్రయత్నించినా నిద్ర రావటం లేదతనికి.

"పన్నెండు వేలమంది శిల్పవర్యుల పదహారు సంవత్సరాల శ్రమ సమాధిపైన ఒక్క రాత్రిలో తను సంపాదించిన విజయపతాకను ఎగురవేయడమా?

**ఆ మర్నాడు సూర్యోదయ వేళకు కోణార్కలో నవ చైతన్యం వెల్లి విరిసింది. సూర్యభగవానుని ప్రతిష్ఠాపనా మహోత్సవానికి దేశదేశాల నుండి రాజ మహారాజులూ, మహాశిల్పులూ ఏతెంచారు. కాని ప్రధాన శిల్పి మటుకు రాలేదు. అతడు అక్కడికి కొద్దిదూరంలో ప్రవహిస్తున్న చంద్రబాగా నది ఒడ్డున కొడుకు శవాన్ని ఒళ్లో పెట్టుకు కూర్చొని దుఃఖిస్తున్నాడు.**

**మంచి ముహూర్తమని ఆ రోజే దేవాలయ ప్రతిష్ఠాపన జరిగింది. ప్రధాన శిల్పి కుమారుడు కూడా ఆ రోజే తన అంతిమయాత్రకు మంచి ముహూర్తమను కున్నాడేమో! మహారాజుకు శిఖరస్థాపన విషయం తెలియక పోయినా, చరిత్ర ఆ విషయాన్ని దాయలేదు కదా!**

వద్దు....! రేపు ఈ విషయం మహారాజుకు తెలిసి శిల్పవర్యులను అవమానపరిస్తే? శిక్షిస్తే?"

ఇలా ఆలోచించి ఆలోచించి ఒక్క నిర్ణయానికి వచ్చాడు.

"తనవల్ల వాళ్లందరికీ జరిగే అవమానాన్ని చూడడానికి ఈ కళ్లుండరాదు". శిల్పులందరినీ శిక్షించండి" అని మహారాజుగారు చెప్పే ఆజ్ఞను వినడానికి ఈ చెవులు వుండకూడదు." అనుకుని నిద్రపోతున్న తండ్రికి నమస్కరించాడు. తన తల్లికి వున్న చోట నుండే ప్రణామము లర్పించి, ఇంకొక క్షణమూ అక్కడుండకుండా ఆ చీకటి రాత్రిలో కలిసిపోయాడు శిల్పకుమారుడు.

* * *

ఆ మర్నాడు సూర్యోదయ వేళకు కోణార్కలో నవ చైతన్యం వెల్లి విరిసింది. సూర్యభగవానుని ప్రతిష్ఠాపనా మహోత్సవానికి దేశదేశాల నుండి రాజ మహారాజులూ, మహాశిల్పులూ ఏతెంచారు. కాని ప్రధాన శిల్పి మటుకు రాలేదు. అతడు అక్కడికి కొద్దిదూరంలో ప్రవహిస్తున్న చంద్రబాగా నది ఒడ్డున కొడుకు శవాన్ని ఒళ్లో పెట్టుకు కూర్చొని దుఃఖిస్తున్నాడు.

మంచి ముహూర్తమని ఆ రోజే దేవాలయ ప్రతిష్ఠాపన జరిగింది. ప్రధాన శిల్పి కుమారుడు కూడా ఆ రోజే తన అంతిమయాత్రకు మంచి ముహూర్తమను కున్నాడేమో!

మహారాజుకు శిఖరస్థాపన విషయం తెలియక పోయినా, చరిత్ర ఆ విషయాన్ని దాయలేదు కదా!


స్వర్గలోకానికి వెళ్లదల్చుకున్న ఆ సూర్యరథం, విషాదనీయమైన ఆ బాలుని ప్రాణత్యాగాన్ని చూసి, శిలగా మారి అక్కడే ఆగిపోయిందట. ఆ రథ రూప దేవాలయాన్ని చూడదల్చుకుంటే ఇప్పటికీ ఉత్కళదేశ సముద్ర తీరంలో ఉన్న కోణార్కకు వెళ్లి చూడవచ్చు.

ఓ కోణార్క బంధూ!<br>
ఓ కోణార్క సింధూ॥<br>
కదిపించు నీస్వగత శిలారథాన్ని<br>
చిదిపించు నీ అగ్ని శిలాపథాన్ని<br>
జడిపించు నీ సప్తాశ్వాలను<br>
విడిపించు నీ సుప్తాశ్వాలను

**(శ్రీఅరిపిరాల విశ్వంగారికి కృతజ్ఞతతో)**

**1.12.1961 జాగృతి నుండి**

**'కార్టూన్ పోటీ - 2023'లో సాధారణ ప్రచురణకు ఎంపికైనది**



డి. అరుణ

ఆ భగవంతుడి సుందర సృష్టి ఈ ప్రకృతి... సృజనాత్మకతకు ప్రతీక. మనసుకు ప్రశాంతతను కల్పిస్తూ, నయనానందకరమైన వర్ణాలతో ఆవిష్కృత మైన ప్రకృతిని దర్శించగలగడం ఒక భాగ్యం. నిర్మలమైన ఆకాశం, ఏపుగా పెరిగిన చెట్లు, చల్లని వాయువు, మంద్రంగా వినిపించే సముద్రపు హోరు... వీక్షించి, అనుభూతిచెందిన క్షణాలలో అదో వరంలా అనిపించకమానదు. ఈ అనుభవాలన్నీ మనకు సుందర శ్రీలంకలో కలుగుతాయి. అందమైన ప్రకృతి నడుమ ఆధ్యాత్మిక శోభ పర్యాటకులకు, యాత్రికులకు అలౌకికమైన ఆనందాన్నిస్తుంది.

పరిణామాలు చోటు చేసుకునేవి కావ'ని భావిస్తారు. సీతమ్మను రావణుడు పుష్పక విమానంలో తీసుకువెళ్లాడని రామాయణం చెప్తుంది. దానినే శ్రీలంకవాసులు 'దండు మోనర యంత్రనయ' లేదా 'పెద్ద నెమలి యంత్రం' అంటారు.

రామాయణం తరతరాలను ప్రభావితం చేయడమే కాక భారతీయ ఉపఖండం, వాయవ్య ఆసియాలో తనదైన ముద్ర వేసింది. వేలాది సంవత్సరాలుగా ఆసియాకు చెందిన కోట్లాది మంది విశ్వాసాన్ని చూరగొన్న ఇతిహాసం రామాయణం. కశ్మీరీ పండిట్ల నుంచి కంబోడియా మత్స్యకారుల వరకూ సార్వత్రిక వారసత్వంగా కొనసాగుతూ వస్తోన్న మహాకావ్యం.

అటువంటి రామాయణానికి సంబంధించి దాదాపు 50 ప్రదేశాలు శ్రీలంకలో ఉన్నాయి.

నప్పటికీ, చరిత్ర ప్రకారం అది ప్రముఖ శివాలయం కూడా. అందుకే, ఇది కోనేశ్వర ఆలయంగా ప్రసిద్ధి చెందింది. సరిగ్గా కైలాస పర్వత (మౌంట్ కైలాస్ – శివుడి ప్రాథమిక ఆవాసం) రేఖాంశంలో ఉన్నందున ఈ ఆలయాన్ని 'దక్షిణ కైలాసం'గా వ్యవహరిస్తారు. ఇక్కడ నల్లరాతితో చెక్కిన కళాకృతులు, శిల్పాలు భారత్‌లోని కైలాసనాథ ఆలయాల శిల్పకళా రీతులను పోలి ఉంటాయి. కైలాస పర్వతం, చిదంబరంలోని ఆలయం తర్వాత అత్యంత ముఖ్యమైన శివుని ఆలయాలలో కోనేశ్వరం ఒకటని భక్తుల విశ్వాసం. రావణుడి భక్తికి మెచ్చిన శివుడి ఆదేశాల మేరకు అగస్త్య మహర్షి ఈ ఆలయాన్ని నిర్మించాడని కూడా ప్రశస్తి. పౌరాణిక ప్రాముఖ్యం కలిగిన ఈ ఆలయాన్ని తమిళ సంగమ కాలంలో నిర్మించారని కొందరి భావన. శ్రీరాముడు బ్రహ్మ హత్యా దోషం నుంచి

# ఆధ్యాత్మిక, చారిత్రకతల మేళవింపు



కోనేశ్వరాలయం– శాంకరి శక్తిపీఠం

లంక అనగానే మనకు వెంటనే గుర్తుకొచ్చేది రామాయణం. అందులోనూ రావణుడు. లంకను పాలించిన ఆయన గొప్ప శివభక్తుడు కూడా. తన భక్తితో శివుని మెప్పించి ఆత్మలింగాన్ని పొందిన వాడు. ప్రజలకు ఎటువంటి లోటూ లేకుండా పాలించిన వాడు. ఇంద్రాదులు సయితం తన రాజ్యం వైపు కన్నెత్తి చూడడానికి భయపడే శౌర్యశాలి. ఇలా ఎన్నో విశిష్ట లక్షణాలు ఉన్నా, సీతమ్మను అపహరించుకు రావడమే ఆయనకు చేటు తెచ్చింది. ఆ ఏకైక బలహీనతకు బలైపోయాడు.

కానీ శ్రీలంకవాసుల దృష్టిలో ఇప్పటికీ రావణుడు గొప్ప రాజు. అతడికి దేవుడి స్థాయి ఇవ్వనప్పటికీ, దాడులను నిలువరించిన వీరుడిగా ఆయనను కొనియాడుతారు. సీతమ్మ వారిని ఎత్తుకువెళ్లకపోయి ఉంటే, రావణుడి వధ జరిగి ఉండేది కాదని మనం భావిస్తాం, కానీ శ్రీలంకేయులు మాత్రం 'లక్ష్మణుడు శూర్పణక ముక్కు చెవులు కోసి ఉండకపోతే తరువాతి

సీతమ్మను బందీగా ఉంచిన అశోకవాటిక నుంచి యుద్ధ భూములు, హనుమంతుడు వదిలిన ఔషధ మొక్కల వనాలతో శ్రీలంక ప్రత్యేకతను సంతరించు కుంది. ఏది ఏమైనా, రావణుడి కోటలు, ఉద్యానవనాలు మనకు కనిపిస్తాయి కానీ, ఆయనకు ఆలయాలు ఎక్కడా కనిపించవు. అయితే శివుడు, విష్ణువుకు అక్కడ ఆలయాలు ఉన్నాయి.

**శాంకరి శక్తిపీఠం**

హిందువులు అత్యంత పవిత్రంగా భావించే అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటి శాంకరి శక్తిపీఠం. ఇది శ్రీలంకలోనే ట్రింకోమలీలో ఉంది. అమ్మవారి శరీర ఖండాలలో తొడభాగం ఇక్కడ పడిందని భక్తులు విశ్వసిస్తారు. ఆది శంకరాచార్య తన స్తోత్రంలో అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటిగా 'శాంకరి'ని కీర్తించారు. నల్లరాతితో చెక్కిన అమ్మవారి ప్రతిమ ఇక్కడ భక్తులను ఆశీర్వదిస్తూ దర్శనమిస్తుంది. శాక్తేయులు దానిని దేవీ ఆలయంగా భావించి

విముక్తి పొందేందుకు రామేశ్వరం తర్వాత ఇక్కడ రెండవ లింగాన్ని ప్రతిష్ఠించాడని కూడా కొందరు భక్తుల వాదన. దీనిని శ్రీలంకలోని పంచ ఈశ్వరాలలో ఒకటిగా భావిస్తారు.

కాగా, 1956లో ఫోటోగ్రాఫర్ మైక్ విల్సన్, రచయిత ఆర్థర్ క్లార్క్‌లు స్కూబా డైవింగ్ చేస్తున్న సమయంలో, మునిగిపోయిన అసలు ఆలయాన్ని సముద్రం అడుగున కనుగొన్నారట. దీనితోపాటు తాము కనుగొన్న స్వయంభువు లింగంగా ప్రసిద్ధి చెందిన లింగాన్ని కూడా బయటకు తెచ్చి, కోనేశ్వరంలో తిరిగి ప్రతిష్ఠించారు. పురాణాల ప్రకారం స్వయంభువుగా ఉద్భవించిన 69 లింగాలలో ఇది ఒకటి. దీనిని రావణుడు కైలాస పర్వతం నుంచి ఇక్కడకు తెచ్చి ప్రతిష్ఠించాడని నమ్ముతారు.

**రన్మసు ఉయన**

అనురాధపురం సమీపంలో ఉండే ఈ



రన్మసు ఉయనలో
సక్వల చక్రాయ



రావణ ఎల్ల

ఉద్యానవనం పచ్చటి చెట్లతో, పక్షుల కిచకిచలతో, ఐతిహాసిక, చారిత్రిక కొండ గుహలతో అలరారుతూ ఉంటుంది. ఈ ఉద్యానవనంలో స్నానవాటికలు, విశ్రాంతి గృహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. నాడే అత్యంత గొప్ప సాంకేతికతను వినియోగించి వీటిని నిర్మించారు. ఆధునిక 'బాత్ హౌజ్'లుగా వర్ణించే, స్నానవాటికలు అక్కడ కనిపిస్తాయి. అలాగే, రావణుడు విశ్రమించేవాడని చెప్పే గుహలు, వారు శయనించినట్టుగా చూపేలా రాతితో చెక్కిన శయ్యలు కనిపిస్తాయి.

**సక్వల చక్రాయ**

ఈ ఉద్యానవనంలో ఆధ్యాత్మికమైన ప్రదేశం కూడా ఉంది. దానిని 'రవనసు ఉయన సక్వల చక్రాయ' అని అంటారు. అంటే, మన ఆధునిక కాలంలో 'స్టార్ గేట్' (మరొక విశ్వానికి మనను తీసుకువెళ్లే యంత్ర మార్గం) వంటిదని విశ్వసిస్తారు. ఈ చక్రం కేంద్రీకృత వలయాలతో కూడిన పెద్ద వృత్తంతో నిండి ఉంటుంది. ఈ చక్ర పురావస్తు ప్రాముఖ్యతను తొలిసారి కనుగొన్న హెచ్‌సీపీ బెల్ దానిని ప్రపంచపు పురాతన మాప్ అని, ఉనికిలో ఉన్నవాటిలో అత్యంత ప్రాచీనమైనదని అభివర్ణించాడు. కాగా, రావణుడు ఇక్కడ ధ్యానం చేసుకుని మరొక విశ్వంలో ఉన్నవారితో సంభాషించడం, కలవడం చేసేవాడని శ్రీలంకవాసులు విశ్వసిస్తారు. అందుకు అవకాశముందని ఆధునిక సైన్సు చెబుతున్నందున వారి విశ్వాసాన్ని తోసిపుచ్చలేం.

**కన్నియ వేడినీటి బుగ్గలు**

ట్రింకోమలీకి సమీపంలో ఉండే వేడినీటి బుగ్గలకు ఒక విశిష్టత ఉంది. కేవలం 3-4 అడుగుల లోతులో ఉండే ఏడు బావులు ఇక్కడ మనకు కనిపిస్తాయి. వీటి అట్టడుగు భాగం మనకు స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది. ఈ బావులన్నింటిలోనూ వేడి నీరు వస్తున్నా, వాటి ఉష్ణోగ్రతల్లో స్వల్ప తేడాలు ఉండడం మరో ప్రత్యేకత. దీనిని రావణుడికి సంబంధం గల ప్రదేశంగా స్థానికులు చెబుతారు. ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం, రావణుడు, ఆయన తల్లి కైకసి కోనేశ్వరంలోని శివుడిని ఆరాధించేవారు. అయినప్పటికీ, తల్లి అనారోగ్యం పాలుకావడంతో ఆగ్రహించిన రావణుడు ఆ ఆలయాన్ని తొలగించే యత్నంలో ఉండగా, శివుడు అతడి కత్తి జారి పడేలా చేశాడుట. రావణుడి తల్లికి ఈ వార్త తెలిసిన వెంటనే ఆమె శోకంలో మునిగిపోయింది. రావణుడు తిరిగి తన ప్రాసాదానికి వచ్చేసరికి తల్లి మరణించింది. దిగ్భ్రమ చెందిన రావణుడు తల్లి అంతిమ సంస్కారాల నిర్వహణకు తన కత్తితో పలుచోట్ల భూమిని పొడిచాడట. దీనితో ఆ ప్రదేశాలలో అనేక నీటి బుగ్గలు పుట్టుకు వచ్చాయిట. దీనికి సంబంధించిన తొలి ప్రస్తావనలు రామాయణంలో కనిపిస్తాయి. కనుక ఇవి రావణుని కాలానికి చెందినవని విశ్వసిస్తారు. శ్రీలంకవాసులు తమ పూర్వికుల కర్మకాండలను ఇక్కడ నిర్వహిస్తారు.



అశోక వాటిక



కన్నియ
వేడినీటి బుగ్గలు

కాగా, అక్కడ జరిపిన తవ్వకాలలో లభ్యమైన క్రీ.శ.1 లేదా 2వ శతాబ్దాల కాలానికి చెందిన అంటే తొలి అనురాధపుర కాలానికి చెందిన ఒక స్థూపం, శాసనం ప్రకారం, అక్కడ గల విహారంలో నివసిస్తున్న బౌద్ధ సన్యాసుల కోసం అందులో ఐదు బావులను ప్రత్యేకంగా కేటాయించారు.

**అశోక వాటిక లేదా సీతా ఎలియ**

రావణుడు సీతమ్మవారిని అశోక వాటికలో బందీగా ఉంచాడని మనందరికీ తెలిసిన విషయమే. శ్రీలంకకు వెళ్లిన హిందువులు చేసే 'రామాయణ యాత్ర'లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రదేశం అశోకవాటి. నువార ఎలియా ప్రాంతంలో సీతాదేవి నిర్దిష్టంగా ఎక్కడ ఉన్నారన్నది ఎవరికీ తెలియని విషయమే. రావణ ప్రాసాదంలో ఉండటానికి నిరాకరించిన ఆమె అక్కడి ఉద్యానవనంలోని అశోక చెట్టు కింద ఉన్నదట. ఆమెను వెతుక్కుంటూ లంకకు వచ్చిన హనుమంతుడు అశోకవాటికలో ఆమెని తొలిసారి చూశాడట. రామ- రావణ యుద్ధం ముగిసేంతవరకు సీతమ్మ అదే ప్రాంతంలో ఉన్నదంటారు. ఆమె నివసించిందని చెప్పే ప్రదేశంలో ఆలయాన్ని నిర్మించారు. అందులో రామలక్ష్మణులతో పాటు సీతాదేవి ఆశీనురాలై కనిపిస్తుంది. హనుమంతుడికి, వినాయకుడికి కూడా చిన్న గుడులు ఆ ఆవరణలో కనిపిస్తాయి.


పక్కనే ఉన్న సెలయేరుపై నుంచి వచ్చే చల్లని గాలులు యాత్రికులకు సేదతీరుస్తాయి. సీతమ్మ వారు ఆ సెలయేరు వద్ద స్నానం చేసేదని చెప్తారు. అక్కడి ఒక పెద్ద బండపైగల పాదముద్ర, హనుమంతుడు తొలిసారి అశోకవాటికకు వచ్చినప్పుడు పడినదని స్థానికులు చెబుతారు. పక్కనే ఉన్న హక్‌గలా బొటానికల్ గార్డెన్స్ కూడా సందర్శించదగినవి.

**రావణ ఎల్ల**

రావణ ఎల్ల అనేది ఒక సుందర జలపాతం. నువార ఎలియా సమీపంలో గల దీనికి పౌరాణిక ప్రాముఖ్యత ఉంది. స్థానికుల కథనం ప్రకారం, సీతను అపహరించుకు వచ్చిన రావణుడు ఆమె ఎవరికీ కనిపించకుండా ఈ జలపాతం వెనుక గల గుహలో ఉంచాడట. ఒకప్పుడు ఆ ప్రాంతమంతా



గాయత్రీ పీఠం



సిగిరయ – సింహద్వారం

దట్టమైన చెట్లతో నిండి ఉండేదని చెప్తారు. రావణ ఎల్లకు, సీతా వాటికకు పెద్దగా దూరం ఉండదు. ఈ గుహలో తవ్వకాలు జరిపిన పురావస్తు శాస్త్రవేత్తలు, 25 వేల ఏళ్ల కిందటి మనుషుల ఆవాసానికి సంబంధించిన ఆధారాలను కనుగొన్నారు. ఫుటాకార శిలల నుంచి ఈ జలపాతం పారుతుంది. ఎండాకాలంలో నీరు అంత ఎక్కువగా కనిపించదని, వానా కాలంలో నీటితో దుముకుతూ విడిపోతున్న పోకచెట్టు పువ్వును పోలి ఉంటుందని స్థానికులు చెబుతారు.

**గాయత్రీ పీఠం**

నువార ఎలియలో మరొక చూడదగిన, రామాయణంతో సంబంధం కలిగినదిగా విశ్వసించే ప్రదేశం గాయత్రీ పీఠం. శ్రీలంకాధీశ్వరార్ ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని గాయత్రీ దేవికి అంకితం చేశారు. ఇంద్రజిత్‌గా ప్రసిద్ధుడైన రావణుడి కుమారుడు మేఘనాథుడు శివుని అనుగ్రహం కోసం ఇక్కడ ఘోర తపస్సు చేసి, నికుంబల యజ్ఞాన్ని నిర్వహించాడు. దానితో ప్రసన్నులైన త్రిమూర్తులు ప్రత్యక్షమై ఆతనిని ఆశీర్వదించారుట. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయాన్ని దర్శించాలని ప్రతి ఆస్తికుడు భావిస్తాడు.


**సిగిరయ లేదా సింహగిరి కోట**

అటు పౌరాణిక, చారిత్రిక ప్రాశస్త్యాన్ని కలిగిన సిగిరియ లేక సింహగిరి కోట ఉత్తర మాతలే జిల్లాలో దంబుల్లా పట్టణం వద్ద మధ్య ప్రావిన్సులోని అత్యంత ప్రాచీనమైన కోట. సిగిరియ అన్నపేరు అక్కడ గల రాతి సింహం నుంచి వచ్చిందంటారు. దీనిని చల్లారిన అగ్నిపర్వతంపై నిర్మించారు. చుట్టూ ఉన్న అడవికి రెండువందల మీటర్ల ఎత్తులో ప్రకృతి సౌందర్యంతో విరాజిల్లే ఈ రాతి కట్టడాన్ని స్థానికులు ప్రపంచంలోని ఎనిమిదవ వింత అని చెప్తుంటారు. కొండపై గల కోటను కింద నుంచి చూసినప్పుడు 180 మీటర్ల ఎత్తులో ఉన్న గ్రానైట్ కనిపిస్తుంది. ప్రపంచ అద్భుతాల్లో ఒకటైన 'మాచుపిచు' (పెరు)తో ఆసియా ఖండంలోని సిగిరియాను పోల్చవచ్చు. ప్రతి ఏడాది వేలాది మంది ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు.

**రావణుని స్వర్ణలంక?:**

స్థానికుల విశ్వాసం ప్రకారం రావణుని కోసం కుబేరుడు 'అలకమందవ' పేరుతో ఈ రాజ ప్రసాదాన్ని నిర్మించాడని, పూర్తిగా బంగారాన్ని ఉపయోగించి దీనిని కట్టాడని ఇతిహాసం. అందుకే బహుశ వాల్మీకి దీనిని 'సువర్ణలంక' గా అభివర్ణించి ఉంటారు. అలాగే, రాజప్రాసాదంలో నైపెన గుహవా అని పిలిచే సర్పపడగలా ఉండే గుహలో సీతను లంకకు తెచ్చిన వెంటనే అక్కడ ఉంచారని అంటారు. అక్కడి రాతికుడ్యాలపై కనిపించే మహిళ చిత్రాలు నాటి కాలానికి చెందిన వారి ప్రతీకలుగా చెబుతారు. దీనిని మహారాజు రాజప్రాసాదాలలో ఒకటిగా ఉండేదని చెప్తారు. 'రావణవధ' అనే తాళ పత్ర గ్రంథాల ప్రకారం, రాజైన విస్తవాస సూచనల కింద సిగిరయను నిర్మించారు.

**'సింహద్వారం':** చారిత్రికంగా చూసినప్పుడు ఈ ప్రాంతంలో క్రీ.పూ. 3వ శతాబ్దం నుంచే మనుషులు నివసించిన ఆనవాళ్లు లభించాయి. ఆ కొండలలో గుహలలో బౌద్ధ సన్యాసులు జీవించినట్టు అక్కడి రాళ్లపై గల శిలా శాసనాలు చెబుతున్నాయి. కాగా, క్రీ.శ. 477–495 మధ్య దానిని తన నూతన రాజధానిగా చేసుకుని, అక్కడ రాజప్రాసాదాన్ని నిర్మించి, వర్ణమయమైన కుడ్యచిత్రాలతో అలంకరింపచేశాడు. ఈజిప్టులో మనం చెప్పుకునే 'గ్రేట్ స్పినిక్స్' రీతిలోనే భారీ సింహాన్ని దీనికి ముఖద్వారంగా చెక్కించాడు. అలా దానికి సింహగిరి అనే పేరు వచ్చింది. రాజు మరణానంతరం ఆ ప్రసాదాన్ని, నగరాన్ని రాచకుటుంబం, ప్రజలు త్యజించటంతో, బౌద్ధులు దానిని 14వ శతాబ్దం వరకు తమ సంఘారామంగా ఉపయోగించుకున్నారు. నేడు ఆ ప్రదేశం యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఒకటిగా ఉంది.



సిగిరయ కోటలో స్నానఘట్టం

**మిర్రర్ వాల్:** ఇక్కడ ప్రధానంగా చూడవలసిన ప్రదేశాలలో ప్రముఖమైనది, సిగిరియా మిర్రర్ వాల్' (అద్దంగోడ). దీనికి చాలా సునిశితంగా పాలిష్ పెట్టడంతో, మనుషుల ప్రతిబింబాలు అందులో కనిపించేవట.

**రాతి సింహం:** ఇది మరొక ఆకర్షణీయమైన ప్రాంతం. 1898లో ఈ ప్రాంతంలో పురావస్తు శాఖ జరిపిన తవ్వకాలలో రెండు భారీ సింహపు పాదాలను కనుగొన్నారుట. కోటపైకి ఈ రెండు పాదాల గుండా దాని నోట్లోకి వెళ్లేలా నిర్మించారంటారు. అయితే, 5వశతాబ్దానికి చెందిన ఈ సింహం మాయమై, తొలి మెట్లు కొన్ని, పాదాలు మిగిలాయి.

**కుడ్యాలు:** అక్కడి ఉద్యానవనాల నుంచి వెళ్లి, సిగిరియా రాతిని ఎక్కిన తర్వాత అత్యంత ప్రాచీనమైన రాతి కుడ్యాలు గుహల గోడలపై కనిపిస్తాయి. ఈ పెయింటింగ్‌లు అనురాధపుర కాలానికి చెందిన వాటిని పోలి ఉంటాయి. ఈ కోటలో మనకు కనిపించే రకరకాల అందమైన ఉద్యానవనాలలో నీటి తోటలు, గుహలు, రాతి తోట, పైకప్పు తోటలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన సుందరమైన వనాలలో ఇది ఒకటి. అటు ఐతిహాసిక, ఇటు చారిత్రిక ప్రాధాన్యం కలిగిన శ్రీలంక ఎన్నో ఆధ్యాత్మిక అనుభూతులు కలిగించడమే కాదు.. నేడు అత్యంత ఆధునికంగా భావించుకునే సాంకేతికతను మించిన నాటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తుంది. ★

అరుణ

సంక్రాంతి తర్వాత సినిమా రంగం బాగా కలిచివచ్చే సీజన్‌గా భావించేది దసరానే! దేవీ నవరాత్రుల సందర్భంగా విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో ప్రతి ఇంటిలోనూ పండగ వాతావరణం నెలకొనడమే కాదు... కుటుంబ సమేతంగా సినిమాలు చూసి ఆనందించే ఆస్కారం కూడా ఉండటమే దీనికి కారణం. ఇవాళ పాన్ ఇండియా కాన్సెప్ట్ పెరిగిపోయిన తర్వాత ఇలాంటి ఫెస్టివల్ సీజన్‌లో తమ చిత్రాలను వివిధ భాషల్లో ఒకేసారి విడుదల చేస్తే విజయానికి ఢోకా ఉండదనే భావనలో నిర్మాతలు ఉంటున్నారు. దాంతో ఆ తరహా భారీ చిత్రాలూ దసరాకే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఈసారి దసరాకు వచ్చిన వాటిలో చెప్పుకోదగ్గ తెలుగు చిత్రాలు రెండు కాగా అనువాద చిత్రాలు మరో రెండు ఉన్నాయి.




# దసరా బరిలో నిలిచి గెలిచేదెవరు ?

నందమూరి బాలకృష్ణ ఈ యేడాది సంక్రాంతికి 'వీరసింహారెడ్డి'తో సందడి చేశాడు. చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'తో పోటీ పడ్డాడు. ఇద్దరి చిత్రాలూ విజయం సాధించినా... 'వాల్తేరు వీరయ్య'ది పైచేయి అయ్యింది. ఈ నేపథ్యంలో చిరంజీవి నటించిన 'భోళాశంకర్' ఆ మధ్య విడుదలై పరాజయం పాలైంది. ఇక ఈ యేడాది వచ్చిన బాలకృష్ణ రెండో సినిమా 'భగవంత్ కేసరి' ఈ నెల 19న విడుదలైంది. ఆయన సరసన కాజల్ నాయికగా నటించింది. అలానే అతని కూతురు కానీ కూతురు పాత్రను శ్రీలీల పోషించింది. ఎప్పటి నుండో బాలకృష్ణను డైరెక్ట్ చేయాలన్న అనిల్ రావిపూడి కోరిక ఈ సినిమాతో తీరింది. ఈ సినిమా భారీ అంచనాల నడుమ విడుదల కావడం విశేషం. ఈ సినిమాతో పోటీ పడటం ఇష్టం లేకే రామ్ 'స్కంద' మూవీని ప్రీపోన్ చేసుకుని గత నెలలోనే రిలీజ్ చేశారు. అయితే దానికి ప్రతికూల ఫలితమే లభించింది. తమన్ అటు 'స్కంద'కు ఇటు 'భగవంత్ కేసరి'కి సంగీత దర్శకుడు కావడం విశేషం.

ఇక దసరా కానుకగా ఈ నెల 20న జనం ముందుకు వచ్చింది 'టైగర్ నాగేశ్వరరావు' సినిమా. స్టూవర్ట్ పురంకి చెందిన దోపిడీ దారుడు నాగేశ్వరరావు జీవిత సంఘటనల ఆధారంగా వంశీ ఈ సినిమాను తెరకెక్కించాడు. 'ది కశ్మీర్ ఫైల్స్' చిత్ర నిర్మాత అభిషేక్ అగర్వాల్ దీనికి నిర్మాత. బందిపోటు దొంగల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేసిన గోరా గారి కోడలు, లవణం గారి భార్య హేమలత (గుర్రం జాషువా గారి అమ్మాయి) పాత్రను ఇందులో రేణుదేశాయ్ పోషించడం విశేషం. అలానే కృతీసనన్ సోదరి నుపుర్ సనన్ ఈ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'భగవంత్ కేసరి' సినిమాను మేకర్స్ కేవలం తెలుగులో విడుదల చేస్తే 'టైగర్ నాగేశ్వరరావు' మాత్రం పాన్ ఇండియా మూవీగా విడుదలైంది.

విశేషం ఏమంటే... ఈ రెండు తెలుగు సినిమాలతో పాటే దసరాకు మరో మూడు సినిమాలు తెలుగులో విడుదల కావాల్సి వుంది. కానీ రెండే విడుదల అయ్యాయి. ఈ సినిమాలకు ఓ ఇంటర్ లింక్ కూడా ఉంది. అందులో మొదటిది కన్నడ సినిమా 'ఘోస్ట్'. శివరాజ్ కుమార్ నటించిన ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో ఈ నెల 19న విడుదల చేశారు. కానీ తెలుగులో థియేటర్ల కొరత కారణంగా ఇది 27కి వాయిదా వేశారు.

శివరాజ్ కుమార్ తన వయసుకు తగిన పాత్ర చేయడమేకాదు. యంగ్ క్యారెక్టర్‌నూ పోషించాడు. అతన్ని తెర మీద చూసిన వాళ్లంతా ఇటీవల కన్నుమూసిన పునీత్‌రాజ్ కుమార్‌ను చూసిన ట్టుందని చెబుతున్నారు. 48 గంటల వ్యవధిలో జరిగే యాక్షన్ డ్రామాగా 'ఘోస్ట్' ను శ్రీని తెరకెక్కించాడు. ఇందులో హీరోయిన్ ఎవరూ లేరు. దాంతో యుగళ గీతాలకు ఆస్కారం లేకపో యింది. కమల్ హాసన్ 'విక్రమ్', రజనీకాంత్ 'జైలర్' సినిమాలు సక్సెస్ సాధించిన నేపథ్యంలో యాక్షన్ జానర్‌పై సీనియర్ హీరోలందరూ మరోసారి దృష్టిపెట్టినట్టు అయింది. 'టైగర్ నాగేశ్వరరావు'లో కీలక పాత్ర పోషించిన అనుపమ్ ఖేర్ కన్నడ చిత్రం 'ఘోస్ట్'లోనూ కీ-రోల్ ప్లే చేశాడు.

ఈ దసరాకు హిందీలో వచ్చిన చెప్పుకోదగ్గ సినిమా 'గణపథ్'. 'హీరోపంతీ'తో హీరోగా ఎంట్రీ ఇచ్చిన జాకీష్రాఫ్ తనయుడు టైగర్ ఇందులో హీరో. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన కృతీసనన్ ఎనిమిదేళ్ళ తర్వాత మరోసారి టైగర్ తో జోడీకట్టింది. విశేషం ఏమంటే... ఈ సినిమాతో కృతీ, 'టైగర్ నాగేశ్వరరావు'తో ఆమె చెల్లి నుపుర్ సనన్ ఒకరితో ఒకరు బాక్సాఫీస్ బరిలో పోటీ పడుతున్నారు. 'గణపథ్'లో బిగ్ బి అమితాబ్ బచ్చన్ సైతం కీలక పాత్ర పోషించారు. ఇది హిందీతో పాటు నాలుగు ఇతర భాషల్లోనూ ఈ నెల 20న విడుదలైంది.

దసరా సినిమాల్లో తప్పనిసరిగా చెప్పుకోవాల్సిన మరో అనువాద చిత్రం 'లియో'. విజయ్ హీరోగా లోకేశ్ కనకరాజ్ తెరకెక్కించిన ఈసినిమా 19న విడుదలైంది. 'విక్రమ్' గ్రాండ్ సక్సెస్‌తో లోకేశ్ మీద అందరికీ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దానికి తగ్గట్టుగానే 'లియో'ను అతను తెరకెక్కించాడు. త్రిష నాయికగా నటించిన ఈ సినిమాలో చాలామంది నటీనటులు కీలక పాత్రలు పోషించారు. విజయ్-సంగీత దర్శకుడు అనిరుధ్‌ది సూపర్ హిట్ కాంబినేషన్. అది 'లియో'తో మరోసారి రుజువైంది. ఈ రకంగా రెండు స్ట్రయిట్, రెండు అనువాద చిత్రాలు దసరా కానుకగా తెలుగువారి ముందుకు వచ్చాయి. ఈ సినిమాలు సాధించిన విజయాలు, వాటికి లభిస్తున్న ఆదరణ గురించి వచ్చే వారం ముచ్చటించుకుందాం.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# సేంద్రియ సేద్యంతోనే




**అల్లూరి సీతారామరాజు జిల్లా:** సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్యాన్ని కాపాడుకో గలుగుతామని, భవిష్యత్తులో వ్యవసాయానికి ప్రతి ఒక్కరు పెద్ద పీట వేయాలని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు వారి బాధ్య తలను నిర్వర్తించాలని ఆర్‌ఎస్‌ఎస్ అఖిల భారత కార్యకారిణి సదస్యులు మాననీయ వడ్ల భాగయ్య పిలుపునిచ్చారు. సమాజంలో మార్పులు తీసుకు రావడం కోసం అందరం ఐక్యంగా పనిచేయాలనీ; నేను, నాది, నా ఇల్లు అన్నట్టుగా కాకుండా మనం, మనది, మన దేశం అనే భావనతో నిస్వార్థంగా పనిచేయాలని భాగయ్య కోరారు. గోదావరి వరదలలో, కరోనా కాలంలో పూర్వ విద్యార్థులు సేవాభారతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఆదివాసులను చైతన్యవంతం చేయడంలో తమవైన సేవలు అందిస్తున్నారని ఆయన శ్లాఘించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాలకు చెందిన పూర్వ విద్యార్థులతో సేవాభారతి, విద్యామిత్ర ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిమ్మలగుడెం రోడ్‌లోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో అక్టోబర్ 15న చింతూరు మండలంలో గిరిజన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల నడుమ సాగింది.

వివిధ రకాల ఆశ్రమాల నిర్వహణతో పాటు దేశం మొత్తం మీద సేవాభారతి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, ప్రత్యేకించి షెడ్యూల్ ఏరియా ప్రాంతాలలో విస్తృతంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు, రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్స్ నిర్వహిస్తున్నారని భాగయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సేవాభారతి నిస్వార్థంగా పనిచేస్తున్నదని ఆయన చెప్పారు. దీనికోసం దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నారనీ, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలనీ చెప్పారు.

సేవాభారతి అధ్యక్షులు డాక్టర్ సాయికిషోర్, ఆరోగ్యభారతి అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్. పీఎస్ రావు, ఆరోగ్యమిత్ర అఖిల భారతీయ సంయోజక్ డా॥ మురళీకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవా భారతి విద్యామిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పది సంవత్సరాలుగా ఏజెన్సీలో ఉన్న నిరుపేద ఆదివాసి పిల్లలకు నర్సింగ్ కోర్సులలో ఉచిత విద్యను అందిం చింది. వారు ఉద్యోగాలు పొందే విధంగా కృషి చేసింది. ఫలితంగా సుమారు వందమందికి పైగా ఈ నాలుగు మండలాల నుంచి ఉద్యోగాలు సంపా



# సేవాభారతి మెగా వైద్య శిబిరం

**భాగ్యనగర్ సంభాగ్ :** సీతారాంబాగ్, సనత్‌నగర్, బోరబండ, అంబర్‌పేట, కవాడిగూడ, ఖైరతాబాద్ వంటి ప్రాంతాలలోని పేద బస్తీలలో సేవాభారతి రెండువారాల మెగా వైద్య శిబిరం నిర్వహించింది. బిడిఎల్ సహకారంతో అక్టోబర్ 2న ఇది ప్రారంభ మైంది. ఉచిత వైద్యపరీక్షలతో పాటు, వైద్యుల సూచన మేరకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం. వైద్య పరీక్షలతో కాయకష్టం చేసుకునేవారు ఆరోగ్యం పట్ల అప్రమత్తం ఉంటారని, అవగాహన పెరిగి జాగ్రత్తలు తీసుకోవ డానికి ఇది చక్కటి అవకాశమని సేవాభారతి సంఘ టనా కార్యదర్శి వాసు వివరిం చారు. షుగర్, బీపీ మొదలైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని వివరించారు. సేవాభారతి కార్యకర్తలు, జీడీఏ విద్యార్థులు బస్తీలలో సర్వే చేసి ఆరోగ్య వివరాలు సేకరించారు. వాటి ఆధారంగా సీతారాంబాగ్‌లోని సేవాభారతి డయాగ్నోస్టిక్స్‌లో పరీక్షలు నిర్వహిం చారు. ఈ విధంగా 15వేల మందికి వివిధ సమస్య లకు పరీక్షలు, మందులు అందించారు. చిన్న పిల్లల వైద్యులు, ఎముకల, దంత వైద్యులు, కంటివైద్యులు, గుండె సంబంధిత, చర్మ సంబంధిత, ఊపిరితిత్తుల సంబంధిత, చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్యులు, ఫిజియోథెరపిస్టులు, అపోలో, కిమ్స్, ఈఎస్ఐ హాస్పిటల్, ఏఐఐఎమ్ఎస్ హాస్పిటల్, ప్రతిమా హాస్పిటల్, సియాలై హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్లు, సేవాభారతి అనుబంధ వైద్యులు మొత్తం 105 మంది, 140మంది నర్సులు పాల్గొన్నారు. 200 మంది సేవాభారతి కార్యకర్తలు శిబిరాల వద్ద సౌకర్యాలు సమకూర్చారు. ★

**ప**ల్నాడు జిల్లాలో, ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే రెంటచింతల గ్రామంలో 1958 ఆగస్టు 15వ తేదీన నారాయణరెడ్డి, సైదమ్మ దంపతులకు కాయితి సైదారెడ్డి జన్మించారు. ఆయన అక్టోబర్ 12 న (65 సంవత్సరాలు) హఠాన్మరణం చెందారు.

తాను ఎంచుకున్న మార్గం, సేవ పట్ల అంకిత భావం, సంబంధిత పరిజ్ఞానాన్ని సాధించడంలో ఆయన దిట్ట. అతడి జన్మస్థలం ప్రశాంతమైన, ప్రకృతి దృశ్యాల నుండి రాజకీయ, సామాజిక క్రియాశీలత సందడిగా ఉండే కేంద్రాలకు అతన్ని నడిపించింది. ఇక్కడ, అతను తన ప్రధానోపా ధ్యాయుడు, దివంగత కంభంపాటి నాగ భూషణశాస్త్రి, అతని గురువు దివంగత సుబ్రహ్మణ్యం మార్గ దర్శనంతో సామాజిక కార్యకలాపాల దిశగా అడుగులు వేసాడు.

టిజెపిఎస్ కళాశాలలో డిగ్రీ చదువుతున్నప్పుడే పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నాడు.

ఏది ఏమైనప్పటికీ, భారతదేశంలో తీవ్రమైన రాజకీయ గందరగోళం ఉన్న ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు అయ్యి, జైలు పాలైనప్పుడు జీవితం నాటకీయ మలుపు తిరిగింది. ఎమర్జెన్సీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడంతో అతని అరెస్టు అన్ని పరివార్ సంస్థలోని పెద్దల దృష్టికి తీసుకెళ్లింది.

సంప్రదాయంగా కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న కుటుంబమైనప్పటికీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ కార్యకర్త, తన ప్రియమైన ప్రధానోపా ధ్యాయుడు

# ఆరోగ్యానికి రక్షణ

## ఏజెన్సీ ప్రాంత పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వి. భాగయ్య



దించుకున్నారు. ప్రస్తుతం మరొక 100 మంది ఆ కోర్సులు చదువుకుంటున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరూ వారి అనుభవాలను వివరించారు. సమ్మేళనం నిర్వాహకులు డాక్టర్ మురళీకృష్ణ, చింతూరు సేవాభారతి వైద్యులు డాక్టర్ గంగాధర ప్రసాద్, పూర్వ విద్యార్థుల సమన్వయకర్త కన్నా రాజు సోయం, రాజు మోసం, రాంబాబు, జోగారావు, కళ్యాణ్ తదితరులు అనుభవాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. కాకినాడ, రాజమండ్రి నుంచి సేవాభారతి జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులు కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించి, పూర్వ విద్యార్థులు విజయవంతం చేశారని, భవిష్యత్తులో మరెన్నో సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఆరోగ్య శాఖలో, ఉపాధ్యాయ వృత్తిలో, సచివాలయంలో, పోలీస్‌శాఖలో పనిచేస్తున్నవారు ఉన్నారు. ఇలాంటి వారు సుమారు వందమంది ఉన్నారు. సుమారు 20 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వేల మందిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో సేవాభారతి సేవలు అమూల్యమైనవి.

అల్లూరి సీతారామరాజు జిల్లా సేవాభారతి ప్రతినిధి కట్టం ముత్తయ్య, ఆవుల సుబ్బారావుల సేవలను వక్తలు  కొనియాడారు. విజయవాడ నుంచి సేవాభారతి రామకృష్ణ, రాజమండ్రి నుంచి ఓలేటి సత్యనారాయణ, కాకినాడ నుంచి రాజా రామచంద్రమూర్తి, విజయాదిత్య, కాటేపల్లి లక్ష్మీ నారాయణ, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ★


# నిబద్ధతకు మారుపేరు సైదారెడ్డి

కంభంపాటి నాగభూషణ శాస్త్రి గారి మార్గదర్శకత్వాన్ని కోరింది. అతని సలహా మేరకు, సైదారెడ్డి తదుపరి విద్యాభ్యాసం కోసం నాగ్‌పూర్‌కు వెళ్లారు, అది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్  ప్రధాన కేంద్రం.

సైదారెడ్డి నాగ్‌పూర్‌లో గడిపిన సమయం అతని జీవితంలో ఒక పరివర్తన అధ్యాయం. స్థానికేతర, హిందీ మాట్లాడని వాడు అయినప్పటికీ ఉద్వేగ భరితంగా ఏబీవీపీ కార్యక్రమాల్లో మునిగి చివరికి సంస్థ పెద్దల దృష్టిని ఆకర్షించాడు. అతని చురుకైన ప్రమేయం అతని పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ మొదటి సంవత్సరంలోనే సిటీ వైస్ ప్రెసిడెంట్‌గా నియామకానికి దారితీసింది.

పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో రెండవ సంవత్సరంలో నగర కార్యదర్శిగా నియమితులైన కాయితి సైదారెడ్డి, అంకితమైన  ప్రయాణం కొనసాగింది. నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బి (న్యాయవాద)డిగ్రీని అభ్యసిస్తున్న సమయంలో నితిన్ గడ్కరీ తర్వాత రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, సేవ పట్ల ఈ నిబద్ధత కొత్త శిఖరాలకు చేరుకుంది.

1981లో  ఏ.బి.వి.పి. సంస్థ ఒక ముఖ్యమైన ప్రయత్నాన్ని ప్రారంభించింది. నాగ్‌పూర్‌లో జాతీయ సదస్సును నిర్వహించడం. ప్రాంత (ప్రావిన్స్)లో పూర్తి సమయం సభ్యులు లేకపోవడంతో, సదస్సు




**15.08.1958 – 12.10.2023**

విజయవంతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ, రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి పాత్రను సైదారెడ్డికి అప్పగించారు. అతను 1981 నుండి 1986 వరకు మహారాష్ట్ర ఏ.బి.వి.పి. విదర్భ ప్రాంత సంఘటనా మంత్రిగా నియమితుడైనప్పుడు అతని పాత్ర మరింత అభివృద్ధి చెందింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక న్యాయవాదిగా, న్యాయవాద పరిషద్ అనే సంస్థ ప్రారంభ సమయంలో సుస్థిరత కోసం ఎంతో కృషిచేశారు. ఒక స్వయంసేవక్‌గా ఆర్.ఎస్.ఎస్. అన్ని కార్యక్రమాలలో పాల్గొని తనదైన శైలిలో యువ కార్యకర్తలను తన భాషతో చైతన్యవంతం చేసేవారు. పరివార్ సంస్థలకు తోడుగా ఉండి అన్ని క్లిష్ట సమయాలలో ముందుండి నడిపించేవారు. ప్రస్తుతం బిజెపిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ ఛైర్మన్‌గా బాధ్యతలో ఉన్నారు. ఆర్.ఎస్.ఎస్ జేష్ఠప్రచారక్, సహ సర్‌కార్యవాహ్‌గా ఉన్న మదన్ దాస్ మార్గదర్శకత్వంలో పనిచేసిన అనుభవంఉంది.

విద్య, సేవ, సామాజిక, రాజకీయ చైతన్యం పట్ల ఆయనకున్న తిరుగులేని నిబద్ధతకు నేడు కాయితి సైదా రెడ్డి జీవన ప్రయాణం నిదర్శనం. అతని జీవిత గమనం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామం నుండి నాగపూర్ వరకు, చేసిన ప్రయాణం.. అన్నీ అతడి జీవితాన్ని ప్రభావితం చేశాయి.  సామాజిక పరివర్తనను తెచ్చేందుకు ఆయన  వ్యక్తిగత సామర్థ్యాన్ని ప్రదర్శించారు.

సైదారెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో గౌరీశంకర్‌జీతో కలిసి ఏ.బి.వి.పిలో  పనిచేశారు.  మోహన్‌భాగవత్‌జీ, దత్తాత్రేయ దిదోల్కర్, గంగాధర్ ఫడ్నవీస్ (మహారాష్ట్ర ప్రస్తుత ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తండ్రి) వంటి అనేకమంది ప్రముఖుల మార్గదర్శకత్వంలో నాగపూర్‌లో పనిచేశాడు. బిజెపి గుంటూరు అర్బన్ అధ్యక్షుడిగా, నెల్లూరు ఎన్నికల్ ఇంచార్జ్‌గా కూడా పనిచేశాడు.

భార్య కాయితి రమాదేవి (న్యాయవాది) బిజెపి కార్యకర్త, కుమారుడు కాయితి ప్రదీప్ (విద్యార్థి పరిషత్ కార్యకర్త.) ★

# బాలజాగృతి

## గుహ్యేశ్వరి ఆలయం

తెలుసుకుందాం



నేపాల్ రాజధాని ఖాట్మండులో ఈ ఆలయం కొలువై ఉంది. దీనిని గుహ్యేశ్వరి ఆలయం అని కూడా పిలుస్తారు. దీనిని ఆదిశక్తి దేవి (దుర్గా దేవి)కి అంకితమిచ్చారు. ఈ ఆలయం నేపాల్‌లో ప్రసిద్ధ శక్తి పీఠంగా విలసిల్లుతోంది. పశుపతినాథ్ ఆలయానికి తూర్పున ఒక కిమీ దూరంలో, భాగమతి నది దక్షిణ ఒడ్డున ఇది ఉంది. 17వ శతాబ్దంలో రాజు ప్రతాప్ మల్లా ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి.

## కథ | కోతి - కొయ్యదూలం



అనగనగా మగధ దేశంలో ఒక ఊరు ఉంది. ఆ ఊరు దగ్గర ఒక వనం ఉంది.

ఓ వ్యాపారి, ఆ వనంలో దేవాలయం కట్టిస్తున్నాడు.

కొన్ని వందల మంది పనివాళ్లు అక్కడ పనిచేస్తున్నారు.

ఒక రోజు మధ్యాహ్నం సమయంలో పనివాళ్లు భోజనం కోసం పక్కనున్న పట్టణానికి వెళ్లారు. భోజనం చేసి అక్కడే కాసేపు విశ్రాంతి తీసుకున్నారు.

ఇంతలో అటుగా ఓ కోతులగుంపు వచ్చింది. ఇక వాటి సంగతి తెలిసిందే కదా!

చెట్ల కొమ్మలమీద ఎగిరి దూకుతూ కోతి చేష్టలు చేయసాగాయి. ఆ చెట్లకున్న పండ్లను తినసాగాయి.

ఇంతలో ఓ చిలిపి కోతి, దేవాలయం వద్దకు వచ్చింది.




నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్య్ర సమరయోధులు

### యశోధర దానప్ప



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, గాంధేయవాది. **1905**, మే **28**న కర్ణాటకలో జన్మించారు. అటవీ సత్యాగ్రహ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఉద్యమ కార్యకలాపాలకు యశోధర ఇల్లు ఒక సమావేశ స్థానంగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం రాజకీయాల్లోనూ రాణించారు. సమాజానికి ఆమె చేసిన కృషికి భారత ప్రభుత్వం **1972**లో 'పద్మభూషణ్'ను ప్రదానం చేసింది.



అక్కడ పనివాళ్లు వదిలిపెట్టిన ఒక పెద్ద కొయ్యదూలం సగం కోసి దాని మధ్యలో గూటం పెట్టి ఉంది.

ఆ కోతికి అదేదో తెలుసుకోవాలని, దానిలోకి దూరాలని ఆతురత కలిగింది. ఆ చెక్కమొద్దు మధ్యలో కాళ్లు వేసి కూర్చుంది. అంతటితో ఆగలేదు. ఊరికే ఉండక ఆ గూటాన్ని కదిలిస్తూ ఆడుకో సాగింది.

కొద్దిసేపటికి గూటం కాస్తా, ఊడి పైకి వచ్చింది. కోతి కాళ్లు పెద్ద చెక్కమొద్దు సందులో ఇరుక్కున్నాయి.

దాంతో అది 'కుయ్యో మొర్రో' అని అరుస్తూ, చివరికి నొప్పి తాళలేక ప్రాణాలు విడిచింది. ★

## జనరల్ నాలెడ్జ్

1. వైశాల్యం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం ఏది?
2. కంగారూలు ఎక్కువగా ఏ దేశంలో కనిపిస్తాయి?
3. అత్యధిక దేశాలు కలిగిన ఖండం ఏది?

జవాబులు : 1. రష్యా; 2. ఆస్ట్రేలియా; 3. ఆఫ్రికా

## మెదడుకు మేత

వ్యాపారికి ముద్దు,
న్యాయానికి గుర్తు..
తల తీస్తే
పాలిస్తానంటుంది.
ఏమిటది?

జవాబు : త్రాసు

## మంచిమాట

విజేత వెనుక ఉండేది
అదృష్టమో,
మంత్రదండమో కాదు,
కఠిన శ్రమ,
అంకితభావం




# వారఫలాలు

23-29 అక్టోబర్ 2023

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ముఖ్యమైన కార్యక్రమాలను సజావుగా పూర్తి చేస్తారు. కొత్త కాంట్రాక్టులు సైతం దక్కించుకుంటారు. వాహనసౌఖ్యం. మీ నిర్ణయాలను అంతా సమర్థిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు కలిసివస్తాయి. వ్యాపారులు కొత్త పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు అనుకోని హోదాలు రావచ్చు. రాజకీయవేత్తలు, కళాకారులకు సన్మానయోగం. 26,27తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. చేపట్టిన కార్యక్రమాలు విజయ వంతంగా సాగుతాయి. ఆస్తులు కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు దక్కుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 23,24తేదీలలో బంధువిరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

వ్యయప్రయాసలు ఎదురైనా అవలీలగా అధిగమిస్తారు. ఆదాయం ఆశాజనకంగా ఉండి అప్పులు సైతం తీరతాయి. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు పొందుతారు. ఇంటి నిర్మాణాలలో ఇబ్బందులు తొలగుతాయి. నూతన ఉద్యోగప్రాప్తి. వ్యాపారులు గతంకంటే మెరుగైన లాభాలు ఆర్జిస్తారు. 24,25తేదీల్లో దుబారా వ్యయం. స్వల్ప అనారోగ్యం. దైవదర్శనాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆదాయం గతం కంటే మరింత మెరుగ్గా ఉంటుంది. విద్యార్థులు, నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు కలిసివస్తాయి. వ్యాపారులకు మరింతగా లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు రావచ్చు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అరుదైన సన్మానాలు. 26,27తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆదాయానికి లోటు రాదు. రుణదాతల ఒత్తిడులు సైతం తగ్గుతాయి. వాహనాలు, భూములు కొనుగోలుచేస్తారు. కాంట్రాక్టర్లకు అనుకూలం. ఉద్యోగులకు ఉన్నత హోదాలు రాగలవు. పారిశ్రామికవేత్తలు, రచయితలు అనుకున్నది సాధిస్తారు. 28,29 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధువిరోధాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

నూతనంగా చేపట్టిన కార్యక్రమాలు కొంత నిదానంగా సాగుతాయి. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. రుణాలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వాహన,కుటుంబ సౌఖ్యం. మీ అంచనాలు నిజం చేసుకుంటారు. విద్యార్థుల యత్నాలు సఫలమై ఊరట చెందుతారు. ఉద్యోగులు క్లిష్టసమస్యలనుంచి బయటపడతారు. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. విద్యార్థుల నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. అదనపు ఆదాయం సమకూరుతుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కారమవుతాయి. ఇంటి నిర్మాణాలు చేపడతారు. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు, లాభాలు అందుకుంటారు. రాజకీయవేత్తలు, రచ యితలు సత్తా చాటుకుంటారు. 25,26తేదీలలో అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఊహించని విధంగా కార్యక్రమాలు పూర్తి కాగలవు. ఆదాయానికి ఎటువంటి లోటు లేకుండా గడుపుతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పండితులు, స్వామీజీలను కలుసుకుంటారు. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగస్తులకు ఉన్నత హోదాలు రావచ్చు. రాజకీయవేత్తలు, రచయితలు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారు. 26,27 తేదీల్లో వృథా ఖర్చులు. బంధువిరోధాలు. లక్ష్మీస్తుతి మంచిది.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆదాయానికి మించి ఖర్చులు మీదపడవచ్చు.



సింహంభట్ల సుబ్బారావు
6300674054

ముఖ్యకార్యక్రమాలు కొంత నిదానిస్తాయి. నిర్ణయాలు కూడా తరచూ మార్చుకుంటారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముందుకు సాగవు. వ్యాపారులు కొద్దిపాటి లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు. రాజకీయ వేత్తలు, రచయితల కృషి ఫలిస్తుంది. 27,28 తేదీలలో శుభవార్తలు. నూతన వ్యక్తుల పరిచయం. ఆదిత్య హృదయం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఇంతకాలం పడిన కష్టాలు, ఇబ్బందులు క్రమేపీ తొలగుతాయి. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు సానుకూలమవుతాయి. కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. వ్యాపారులకు లాభనష్టాలు సమానంగా దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అవార్డులు అందుతాయి. 28,29 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. విష్ణు సహస్రనామ పారాయణ చేయండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

గతంలోని పొరపాట్లు సరిదిద్దుకుని కార్యక్రమాలు పూర్తిచేస్తారు. ఆత్మీయుల నుంచి కీలక సమాచారం. రావలసిన డబ్బు సకాలంలో అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు,కళాకారులు, రచయితలకు అరుదైన సత్కారాలు. 23,24తేదీలలో దూరప్రయాణాలు. కుటుంబ, ఆరోగ్య సమస్యలు. హనుమాన్ పూజలు చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొత్త కార్యక్రమాలు ప్రారంభించి సమయానికి పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి లభిస్తుంది. నిరుద్యోగులు అనుకున్న అవకాశాలు సాధిస్తారు. అనుకున్న ఆదాయం సమకూరి ఉత్సాహంగా గడుపుతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఉద్యోగులు సమర్థతను చాటుకుంటారు. పారిశ్రామికవేత్తలు, రచయితలకు విశేష అభివృద్ధి కనిపిస్తుంది. 25,26తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

# పదరసం-438

## ఆధారాలు

**అడ్డం**

1. కన్యాశుల్క నాటక రచయిత (8)
6. ఖర్చు (2)
7. కాపలా (3)
8. ఎన్నో రకాలుగా (7)
10. ..... తో పాటు స్వకార్యం అనడం వాడుక (4)
11. తగవుల మారి (5)
15. తండ్రి సోదరి తిరగబడింది (3)
17. ఈ ఆకులేనిదే ఏ శుభకార్యం లేదు (5)
19. శ్రీకృష్ణుడు ఎత్తిన కొండ (6)
21. ఇబ్బందులు, విఘ్నాలు లేకుండా (4)

**నిలువు**

1. వాడుక భాషలో దొంగిలించడం లేదా మింగెయ్యడం (6)
2. చందమామ (3)
3. త్వరగా వెళ్లే దగ్గర దారి (4)
4. దూత (4)
5. తోడ్పాటు (2)
6. సమయం, వీలు, అవకాశం (4)
8. వరకు, దాకా (3)
9. పిల్లలు రాసేది పగిలింది (3)
12. స్త్రీలు చేతులకు కాళ్లకు పెట్టుకునే లత్తుక సరిగా లేదు (4)
13. వట్టి, కల్ల (2)
14. నిప్పుతో – ఆడకూడదంటారు (4)
16. వెదురుబద్దల పనివాడు (3)
17. స్త్రీ సరిగాలేదు (3)
18. మూడుపైసలు (3)
20. కోడె, ఎద్దు (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | | ✠ | 5 |
| | ✠ | | ✠ | | ✠ | | ✠ | 6 | |
| 7 | | | ✠ | | ✠ | | ✠ | | ✠ |
| | ✠ | ✠ | 8 | | 9 | | | | |
| 10 | | | | ✠ | | ✠ | ✠ | | ✠ |
| | ✠ | ✠ | 11 | 12 | | | 13 | ✠ | ✠ |
| ✠ | ✠ | 14 | ✠ | | ✠ | ✠ | 15 | | 16 |
| 17 | | | | | ✠ | 18 | ✠ | ✠ | |
| | ✠ | | ✠ | 19 | | | | 20 | |
| 21 | | | | ✠ | ✠ | | ✠ | | ✠ |

పదరసం – 438

పేరు : ..............................................................................................

చిరునామా:..........................................................................................

..........................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం.వేసి 2023 నవంబర్ 06 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 434 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 బా | ల | 2 గం | గా | ధ | 3 ర | తి | 4 ల | క్ | ✠ |
| ద | ✠ | గా | ✠ | ✠ | తి | ✠ | య | ✠ | 5 కో |
| 6 రా | సూ | జ | ము | 7 య | ✠ | 8 ఠ | కా | హం | ము |
| య | ✠ | లం | ✠ | ము | ✠ | ✠ | రు | ✠ | పా |
| 9 ణు | క | ✠ | 10 మం | ధ | ర | ✠ | 11 డు | ష్ట | డు |
| డు | ✠ | 12 అ | ✠ | ర్శ | ✠ | 13 అ | ✠ | ✠ | డు |
| ✠ | 14 స | త్య | నా | రా | య | ణ | వ్ర | 15 తం | ✠ |
| 16 వె | ✠ | వ | ✠ | జా | ✠ | కు | ✠ | బూ | ✠ |
| 17 మ | య | స | భ | ✠ | 18 అ | వ | 19 త | ర | 20 బి |
| లి | ✠ | రం | ✠ | 21 నే | ల | ✠ | ళ్లి | ✠ | బీ |

**విజేతలు:** యస్.రాజు, పెయ్యేటి సీతామహాలక్ష్మి, రాయవరపు శేషు, భాగవతుల రామచంద్రమూర్తి, నేమాన సుభాష్‌చంద్రబోస్, శ్రీరాముల విజయకుమార్, చింతపల్లి సుబ్రహ్మణ్యం, ఎ.ప్రదీప కుమార్, టి.రామలింగయ్య, టి.వెంకాయమ్మ, ఆర్.వి.సి. హెచ్.నాగేశ్వరరావు, అంజనీదేవి, ఫణిమంజరి, మత్స్యరాజ విజయలక్ష్మి, వై.హనుమంతరావు, చింతకుంట దేవలక్ష్మి, కన్నెకంటి సత్యప్రసాద్, కమ్మర లోకేశ్వరచారి, ఎస్.నర్సింగ్‌రావు బోర్లం, పి.శాంతకుమారి, కె.సత్యనారాయణ, ఎస్.వికాస్‌చౌదరి, వి.యం.రామలింగా చారి, తిరుమల ద్వారకానాథ్, తుమ్మల శివశంకర్, జి.సీతామహాలక్ష్మి, వై.రాధాకిషన్, కె.సూర్యప్రభ, ఎన్.బాలశైలజం, ధన్వంతరి **ఈ వారం విజేత : బి.ఇందుశేఖర్, హైదరాబాద్**

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**


LAWYERS GRID
(A LAW FIRM) K. RAMAKRISHNA Advocate
HATTIESBURG MUNICIPAL COURT
We deal with Court litigation, Solicitors,
Contracts, Legal opinion Mediation & Arbitration,
Drafting & Pleadings etc,We also provide services
in Court cases with regard to Supreme Court,
Hight Court, Civil, Criminal,
Family Matters, Tribunals etc,
Happy
VIJAYA DASHAMI
H.No.GA-73, SBH Colony, Venture-I, Gaddiannaram, Dilusikhnagar, HYD-500 060
Email: lawyersgrid@gmail.com Office: 04035599075 / Ph: 9642460505


యాదేవి సర్వ భూతేషు, శక్తి రూపేణ సంస్థిత నమస్తస్మై నమో నమః
స్వర్గీయ ఎ. నరేంద్ర
మాజీ కేంద్రమంత్రి వర్యులు
దుర్గా మాత ఆశీస్సులతో అందరు సుఖశాంతులతో
ఉండాలని కోరుకుంటూ.....
విజయదశమి
&
దీపావళి
శుభాకాంక్షలు
ఎ. పావని వినయ్ కుమార్, బి.ఎస్సి. హార్టికల్చర్
గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్, ముషీరాబాద్ నియోజకవర్గం

# అయోధ్య కాదు కోల్‌కతా

వర్తమానంలో జీవించడఅయోధ్య రామమందిరం నమూనా ఇప్పుడు దేశానికి సుపరిచితం. రామ మందిరం జనవరికి సిద్ధమవుతున్నది. కానీ అంతకంటే ముందే మరొక రామ మందిరం నమూనాలో ఉండే ఆకృతి ఇప్పుడే దేశం ముందుకు వచ్చింది. అదే పశ్చిమ బెంగాల్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మంటపం. శరన్నవరాత్రులు సందర్భంగా అచ్చు అయోధ్య మందిరం నమూనాతో దీనిని నిర్మించారు. కోల్‌కతా నగరంలో బౌబజార్ ప్రాంతంలో నిర్మించిన ఈ మంటపాన్ని అక్టోబర్ 16న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారు.

సంతోష్ మిత్రా స్క్వేర్ శరభోజోనిన్ దుర్గోత్సవ కమిటి దీనినిఏర్పాటు చేసింది. ఈ సంఘం కన్వీనర్ సరూప్ దే రే. అమ్మవారి ప్రతిమతో పాటు అయోధ్యలో ఉన్నామన్న అనుభూతి కలిగించడానికి రాముడు, హనుమ ప్రతిమలను కూడా ఏర్పాటు చేశారు. బాల రాముడికి రోజూ సాయంత్రం హారతి కార్యక్రమం కూడా ఏర్పాటయింది. అది కూడా సరయూ నది ఒడ్డున ఈ హారతులు ఇస్తున్నట్టు దృశ్యాన్ని రూపు కట్టించారు. ఈ మంటపం కోసం 150 మంది కళాకారులు కొద్దిరోజుల పాటు పనిచేశారు. రాముడు, హనుమ ప్రతిమలు త్రీడీ ఎఫెక్ట్‌తో ఉంటాయి. మొత్తం దీపాలంకరణ ముంబై, కోల్‌కతాలకు చెందిన రెండు సంస్థలకు అప్పగించారు. రామరావణ యుద్ధంలో రాముడికి దుర్గా అమ్మవారు స్ఫూర్తిగా నిలిచింది కాబట్టి ఈ పర్యాయం అయోధ్య మందిర అంశంతో కలిపి అమ్మవారిని నిలుపుతున్నామని సరూప్ చెప్పారు.





From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 53

